www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం 9- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 81 | పేజీలు : 12 + 12 | వెల : రూ. 7/-
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# ధరణిపై ప్రభుత్వం దూకుడు


## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గోస అనుభవించాం

**ధరణి నిర్వహణను ఎన్ఐసీకి మార్చాం**
**కొత్త చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదింపజేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం**

**హైదరాబాద్, (నినాదం):**

తిరస్కరించిన ప్రతి ఫిర్యాదు ఎందుకు చేశారో కారణం ఉంటుందని, ధరణిలో కొన్ని మార్పులు చేశామని మంత్రి చెప్పారు. ధరణి నిర్వహణను విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చామని అన్నారు. లోపాలు సరిచేసి ఆర్వోఆర్ చట్టం 2024 తెస్తున్నామని, కొత్త చట్టాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. పదేళ్లలో కేసీఆర్ కట్టిన ఇళ్లు గ్రామాల్లో కనపడటం లేదన్నారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గనికి 3500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు.

> ధరణిని ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గోస అనుభవించామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులు పెట్టిందని ధ్వజమెత్తారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచన స్వీకరిస్తామని తెలిపారు.



# వెల్గటూరుకు అంబులెన్స్

## నెరవేరిన 'నినాదం' లక్ష్యం

### మండలానికి మంజూరైన 108 వాహనం

### ఎమ్మెల్యే అడ్లూరి ప్రత్యేక చొరవ, ప్రజల హర్షం




**ధర్మారం, డిసెంబరు 8(నినాదం):**

జగిత్యాల జిల్లా వెల్గటూరు మండల ప్రజల ఏళ్ల నిరీక్షణకు కాంగ్రెస్ సర్కారు పరిష్కారం చూపింది. మండలానికి గల అంబులెన్స్ ఆవశ్యకతపై నినాదం దినపత్రిక గతంలో అనేక కథనాలు ప్రచురించింది. ఈ మేరకు స్పందించి దీనిపై ప్రత్యేక చొరవచూపిన ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎట్టకేలకు సమస్యను పరిష్కరించారు. సర్కారును సముదాయించి మండలానికి 108 అంబులెన్స్ వాహనాన్ని మంజూరు చేయించారు. ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషి పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేసారు.


ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్




అదేక్రమంలో నినాదంకు సైతం మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మంచు మనోజ్‌కు

# గాయాలు



2వ పేజిలో..

# వస్తే గౌరవం పెరుగుతోంది..

**కిషన్‌రెడ్డికి తెలంగాణకు సంబంధం లేదు..**
**మాజీ సీఎం కేసీఆర్‌ను స్వయంగా ఆహ్వానించిన ప్రభుత్వం**
**అందుకే డిసెంబర్ 9వ తేదీ..**

**సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ**



> తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హాజరయితే ఆయన గౌరవం పెరుగుతుందన్నారు.

**హైదరాబాద్, (నినాదం):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సాకరం చేసిన తల్లి సోనియా గాంధీ జన్మదినం రేపు అంటే.. డిసెంబర్ 9వ తేదీ అని.. ఈ నేపథ్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ అంటే దొరలు, దొరసానులు కాదన్నారు. రజాకార్లపై తిరుగుబాటు చేసిన సాధారణ మహిళలని ఆయన తెలిపారు. వారి చరిత్ర తెలంగాణలో ఉందని ఆయన వివరించారు. ఆ క్రమంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సాధారణ మహిళ రూపంలో తయారు చేశామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు.

**కిషన్‌రెడ్డికి తెలంగాణకు సంబంధం లేదు**

అయితే తెలంగాణ తల్లి ఆవిష్కరణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వస్తే.. ఆయన గౌరవం పెరుగుతోందని.. ఆయన ఈ కార్యక్రమానికి హాజరుకాకుంటే తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణతో సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీజేపీలో నాటి ఎమ్మెల్యే యండల లక్ష్మీనారాయణ తన పదవికీ రాజీనామా చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ కిషన్ రెడ్డి మాత్రం తన పదవికి రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు హాజరు కాని నేతలకు తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ రావాలని ఆహ్వానిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

**మాజీ సీఎం కేసీఆర్‌ను స్వయంగా ఆహ్వానించిన ప్రభుత్వం**

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి 2వ పేజిలో..

# ఆ వ్యాఖ్యలు బాధించాయి..

## మంత్రి సీతక్క భావోద్వేగం



> కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మాత్రమే నక్సల్స్ ఉద్యమంలో పాల్గొన్నానని.. వరంగల్‌లో లాయర్‌గా పనిచేశానని గుర్తుచేశారు.తాను 3 సార్లు ప్రజా ప్రతినిదిగా పనిచేశానని అన్నారు. బీజేపీ పార్టీలో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్‌ది ఏ భావజాలమో సంజయ్ తెలుసుకోవాలన్నారు.

మహబూబాబాద్: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నాయని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క ఆదివారం పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడుతూ... తమ ప్రభుత్వానికి సంవత్సర కాలంలో ప్రజలు ఆమోదం తెలిపారన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో అర్బన్ నక్సలెట్స్ ఉన్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్న వ్యాఖ్యలను ఖండిస్తున్నానని మంత్రి సీతక్క అన్నారు.తాను మాత్రమే నక్సల్స్ ఉద్యమంలో పాల్గొన్నానని.. వరంగల్‌లో లాయర్‌గా పనిచేశానని గుర్తుచేశారు. తాను మూడుసార్లు ప్రజా ప్రతినిదిగా పనిచేశానని అన్నారు. బీజేపీ పార్టీలో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్‌ది ఏ భావజాలమో బండి సంజయ్ తెలుసుకోవాలన్నారు. నేరుగా బండి సంజయ్ తనపై కామెంట్స్ చేయండి , కానీ క్యాబినెట్ అంతటిని అనడం సరికాదని అన్నారు. బీజేపీ మద్దతుతో టీడీపీ నుంచి గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని గుర్తుచేశారు. వరంగల్, కరీంనగర్ పోరాటాల గడ్డ అని.. ఈ విషయం బండి సంజయ్ తెలుసుకోవాలని మంత్రి సీతక్క

2వ పేజిలో..

# తెలంగాణ అస్థిత్వంపైనే ప్రభుత్వ దాడి : కేటీఆర్



**హైదరాబాద్, (నినాదం):**

కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖంగా..అనాలోచితంగా.. బాధ్యతా రాహిత్యం, చరిత్ర, ఉద్యమంపై అవగాహన లేకుండా ఇవాళ తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చేస్తానంటూ తెలంగాణ అస్థిత్వంపై దాడి చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు ఈ విషయంలో విపరీతమైన ఏవేదన ఉందని.. వారి ఆవేదన బీఆర్ఎస్ పార్టీ గొంతుకై నిలుస్తుందన్నారు.

2వ పేజిలో..

# టీడీపీకి ఓ చట్టం.. మాకో చట్టమా?

**కూటమిని ప్రశ్నించిన మాజీ మంత్రి అంబటి**



**అమరావతి :** ఏపీలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు వేర్వేరుగా చట్టాలు అమలు అవుతున్నాయని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టారన్న ఆరోపణలపై కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తల మీద తప్పుడు కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు.

2వ పేజిలో..

టాపిక్‌ను డైవర్ట్ చేయడానికే

# దూషణలు

## ఏపీ మంత్రి అనిత

**అమరావతి :** వైసీపీ హయాంలో చేసిన పాపాలు ఒక్కొక్కటి బయటపడుతుండడంతో ఆ పార్టీకి చెందిన ముఖ్యనాయకులు చంద్రబాబును తిడుతూ టాపిక్‌ను డైవర్ట్ చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. ఆదివారం విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడు విజయసాయి, వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు నేరాల్లో భాగస్వాములయ్యారని వార్తలు వస్తుండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. విజయసాయి రెడ్డి వైసీపీలో శకుని లాంటి పాత్రను పోషిస్తున్నారని విమర్శించారు.



కాకినాడ పోర్ట్ వ్యవహారంలో అన్ని విషయాలు బయటకు వస్తున్నాయని, బియ్యం అక్రమ రవాణా మీద సీబీ సీఐడీ దర్యాప్తు చేస్తుందని పేర్కొ న్నారు. విశాఖలో భూ ఆక్రమా ణల్లో వైసీపీ నాయకుల పాత్ర ఉందని తెలిపారు. బాధితులు ముందుకువచ్చి వారిపై ఫిర్యాదు చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు చంద్రబాబు 'ఈగల్' అనే వింగ్‌ను ప్రారంభించారని, గంజాయి సాగు, రవాణాను అరికట్టేందుకు డ్రోన్‌లను వాడుతున్నామని,విశాఖ రోడ్డు ప్రమాద బాధితుల సహాయానికి7995095793 అనే టోల్ ఫ్రీనెంబర్ ఏర్పాటు చేశామ న్నారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పరంగా శిక్షణ ఇస్తున్నామని మంత్రి అనిత పేర్కొన్నారు.

# విగ్రహం మార్పు మూర్ఖత్వం..

## కాంగ్రెస్‌పై మండిపడ్డ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

### ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా?



- ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం
- కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తిచూపాలి
- మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలి.
- సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం


పభుత్వ వైఫల్యాలపై నిలదీస్తాం: హరీష్‌రావు

**హైదరాబాద్ (నినాదం)**

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వమని.. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? అంటూ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన ఆదివారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు

2వ పేజిలో..

# సంధ్య థియేటర్ ఘటనలో కీలక నిందితుల అరెస్ట్

02

**హైదరాబాద్ :** పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప -2 సినిమా చూసేందుకు వచ్చి అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు సంచలన విషయాలు మీడియా ముందుకు తెచ్చారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. సంధ్య థియేటర్ యజమానితోపాటు మేనేజర్‌ను అరెస్టు చేశారు. సరైన భద్రతా చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్‌ను కూడా అరెస్టు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీసులు రిమాండ్‌కు పంపించారు.



# రైతులకు రుణమాఫీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికేనా..?

- కేంద్ర ప్రభుత్వానికి ఉండదా..?
- తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 8(నినాదం): రైతులకు రుణమాఫీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందా? కేంద్ర ప్రభుత్వానికి ఉండదా..? అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రమైన జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతున్న యూపీఏ హయాంలో రుణ మాఫీ బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం తన బాధ్యత నుంచి తప్పుకుంటుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రాచరిక వ్యవస్థకు అద్దంపట్టేలా రూపొందించారని ఆ స్థానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బిడ్డను పోలి ఉండేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది విజయవంతం చేసుకుందని తెలిపారు. భారత దేశంలో ఎక్కడ లేని విధంగా 200ల యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు రవాణ సౌకర్యం, 500లకే సిలిండర్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ పథకాల అమలుకు పది వేల కోట్లు రాష్ట్రం ప్రభుత్వం రాయితీ వెచ్చించిందని జీవన్ రెడ్డి వివరించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో భారాస విమర్శలు తగవన్నారు. తెలంగాణ తల్లి అనేది సామాన్యుల తల్లి అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూళ్లల్లో



సొంత భవనాలు కట్టించే కార్యక్రమం చేపట్టిందన్నారు. రైతులు పండించిన సన్న రకం వరికి మద్దతు ధరతో పాటు 500ల బోనస్ ఇస్తున్న రాష్ట్రం ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో ను ఇవ్వడం లేదన్నారు. మహిళా సంక్షేమం కోసం తెలంగాణా రాష్ట్రంలో ఎన్నో అమలు చేస్తున్నామని దేశంలో మీరెక్కడైన అమలు చేస్తున్నారా అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డ చెప్పాలని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. క్రిషి విజ్ఞాన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం పూర్తి నిర్వహణ చేస్తుందని చెబుతూ ఈ విజ్ఞాన కేంద్రాన్ని జగిత్యాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, గాజుల రాజేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, జిల్లా యూత్ కాంగ్రెసు అధ్యక్షులు బీరం రాజేష్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, జగిత్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు జున్ను రాజేందర్, గుండ మధు, జగిత్యాల పట్టణ యూత్ కాంగ్రెసు అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, నాయకులు ధర రమేష్ బాబు, ఎన్నం మధుకర్ రెడ్డి, నల్ల స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భందాల్చిన యువతి..

### కిడ్నాప్ చేసి చంపి పాతిపెట్టిన యువకులు





చండీగఢ్: ఒక యువతి గర్భందాల్ ... ఆమెను కిడ్నాప్ చేశారు. గర్భవతి అయిన ఆ యువతిని హత్య చేసి ఆమె మృతదేహాన్ని పాతిపెట్టారు. మిస్సింగ్‌పై దర్యాప్తు చేసిన పోలీసులు మృతురాలి ప్రియుడు, అతడి స్నేహితులను అరెస్ట్ చేశారు. హర్యానాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 21న నంగ్లోయ్ ప్రాంతంలో నివసించే ఏడు నెలల గర్భిణి అయిన 19 ఏళ్ల యువతి అదృశ్యమైంది. కాగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంటి నుంచి పారిపోయే నెపంతో ప్రియుడైన 19 ఏళ్ల సలీమ్ అలియాస్ సంజు, అతడి సహచరులైన 19 ఏళ్ల సోహిత్, పంకజ్ కలిసి గర్భవతి అయిన ఆ యువతిని కిడ్నాప్ చేసినట్లు తెలుసుకున్నారు. ఊపిరాడకుండా చేసి ఆమెను హత్య చేసి రోహ్‌తక్‌లోని మదీనా గ్రామంలో మృతదేహాన్ని పాతిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది.

మరోవైపు యువతి ప్రియుడు సలీమ్, పంకజ్‌ను పోలీసులు తొలుత అరెస్ట్ చేశారు. పారిపోయిన సోహిత్ అలియాస్ రితిక్ కోసం నెలన్నర రోజులుగా వెతుకుతున్నారు. అయితే రోహ్‌తక్‌లోని సింఘాసన్ బాంక్వెట్ సమీపంలో సోహిత్ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో శుక్రవారం ట్రాప్ చేసి అతడ్ని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

## పోలీసు కస్టడీకి బోరుగడ్డ అనిల్.. అనంతపురం తరలింపు



పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులతో పాటు జడ్జిలను కించపరిచే విధంగా మాట్లాడిన కేసులో అరెస్టయిన ఆయన్ను మూడు రోజుల కస్టడీలోకి తీసుకునేందుకు న్యాయస్థానం అనుమతించింది. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి అనంతపురం జిల్లాకు ప్రత్యేక ఎస్కార్ట్ వాహనంలో ఫోర్త్ టౌన్ పోలీసులు తీసుకెళ్లారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులతో పాటు జడ్జిలను కించపరిచేలా బోరుగడ్డ అనిల్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దీనిపై తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు బోరుగడ్డ అనిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ క్రమంలోనే ఆయన్ను విచారించేందుకు మూడు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి తెలిపింది.

## దేవుడ్ని ప్రార్థించి ఆపై చోరీ



భోపాల్: పెట్రోల్ బంకు ఆఫీస్‌లోకి ఒక దొంగ చొరబడ్డాడు. అక్కడి పూజా ప్రదేశాన్ని చూసిన అతడు దేవుడికి ప్రార్థించారు. ఆ తర్వాత లక్షల్లో నగదు దొంగిలించి పారిపోయాడు. ఆ ఆఫీస్‌లోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని మచల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి సుజల్‌పూర్ హైవేపై సోయత్ కలాన్ వద్ద ఉన్న పెట్రోల్ బంకు ఆఫీస్‌లోకి ఒక వ్యక్తి చొరపడ్డాడు. లోపలున్న పూజా స్థలాన్ని చూసిన అతడు దేవుళ్ల ముందు ఒంగి ప్రార్థనచేశాడు. ఆ తర్వాత సీసీటీవీ కెమెరాను గమనించి దానిని ఆఫ్ చేసేందుకు ప్రయత్నించాడు. అనంతరం అక్కడ వెతికి రూ.1.57 లక్షలు చోరీ చేశాడు.

# విగ్రహం మార్పు మూర్ఖత్వం..

మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని నిలదీశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలన్నారు.

రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని.. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తి చూపాలన్నారు. ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కార్ వైఖరిని ఎండగతామన్నారు. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ఉంటుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలన్నారు.

**ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తాం: హరీష్‌రావు**

మూడున్నర గంటల పాటు బీఆర్ఎస్ఎల్పీ సమావేశం సాగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. "కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేది రానిది మీరే చూస్తారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, వాటి అమల్లో వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం. రైతు బంధు, బోనస్ అంశాల్లో రైతులను ప్రభుత్వం మోసం చేసింది. లగచర్లలో భూ నిర్వాసితుల అంశం, అనంతరం జరిగిన పరిణామాలపై నిలదీస్తాం. దళితులు, గిరిజనులకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు నిలిపి వేశారు.. వాటి పైనా నిలదీస్తాం. శాసనసభ, మండలిలో ప్రజాసమస్యలపై గళం విప్పుతా. ఒకవేళ ప్రభుత్వం చర్చకు కలసి రావాలని అడిగితే మోషన్ ఇచ్చి పట్టుపడతాం. హైడ్రా, మూసి సుదరికరణ అంశాలపైనా ప్రశ్నిస్తాం" అని హరీష్‌రావు తెలిపారు..

**అమరవీరులకు నివాళులు**

గన్ పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్దకు రేపు(సోమవారం) ఉదయం 9:30గంటలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళి అర్పించనున్నారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం అసెంబ్లీ సమావేశాలకు వారు వెళ్లనున్నారు

# తెలంగాణ అస్థిత్వంపైనే కాంగ్రెస్ ప్రభుత్వ దాడి

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పనిని కూడా శాసనసభ, మండలిలో నిలదీస్తామన్నారు. తెలంగాణ ప్రజల తరఫున సూటిగా ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, రాష్ట్రాన్ని ఒక వైపు సంక్షోభంలో నెట్టిందని.. మరో వైపు గ్రామ పంచాయతీల్లో సంక్షోభ పరిస్థితులు తీసుకువచ్చిందని ఆరోపించారు. గ్రామాల్లో కనీసం పిచికారీ చేసేందుకు పైసలు ఇచ్చేవారు లేరని.. ఇవాళ సర్పంచులు కూడా లేరన్నారు. తాజామాజీ సర్పంచులకు బిల్లులు ఇచ్చే దిక్కులేదన్నారు. ఉన్న సెక్రెటరీలకు సైతం డబ్బులు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు. పల్లె ప్రగతి పేరుతో చక్కగా కార్యక్రమాలు నడిచి.. దేశంలోనే అత్యుత్తమ గ్రామాలు ఎక్కడున్నాయంటే.. తెలంగాణలోనే ఉన్నాయనే విధంగా పంచాయతీరాజ్ శాఖను బీఆర్ఎస్ నడిపించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆలోచన విధానాన్ని కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ విషయంలో ప్రజల తరఫున, తాజా మాజీ సర్పంచుల తరఫున వారి ఆవేదనను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. దళితబంధు కార్యక్రమం అమలు చేస్తే.. తాము రూ.12లక్షలు ఇస్తామని చెప్పారని.. అంబేద్కర్ అభయహస్తం పేరుతో ఇస్తామని చెప్పి సంవత్సరం దాటిందని.. ఇప్పటి వరకు రూపాయి విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, రైతుబంధులో రెండోవిడత డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ విషయంలో రాష్ట్రంలోని దళితుల తరఫున బీఆర్ఎస్ కాంగ్రెస్ సర్కారును నిలదీస్తుందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సమస్యలున్నాయని.. అడ్డగోలు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 420 హామీలు మేనిఫెస్టోలో





పెట్టి.. రకరకాల డిక్లరేషన్ల పేరిట.. బీసీ రిజర్వేషన్ల పేరుతో గద్దెనెక్కిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని, రూ.లక్ష కోట్ల బడ్జెట్ పెడతామని, సబ్ ప్లాన్ పెడతామని అరచేతిలో వైకుంఠం చూపించిందన్నారు. ప్రతి అంశం, డిక్లరేషన్, 420 హామీలు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై గొంతు విప్పుతామన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ గొంతుకై.. శాసనసభ, మండలిలో మీ ఆవేదన, మీ ఆర్తిని అక్కడ వినిపిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# సంధ్య థియేటర్ ఘటనలో కీలక నిందితుల అరెస్ట్

వెలుగులోకి సంచలన విషయాలు...

కాగా.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. మధ్య మండల డీసీపీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ.. నిన్న రాత్రి 9.40 గంటల సమయంలో పుష్ప 2 ప్రీమియర్ షో సంధ్య థియేటర్లో ఏర్పాటు చేశారని.. దీనికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారని తెలిపారు. ప్రేక్షకులతోపాటు సినిమాలో నటించిన కీలక నటులు హాజరవుతారన్న సమాచారం తమకు లేదని తెలిపారు. కనీసం థియేటర్ యాజమాన్యం కూడా తమకు ఆ సమాచారం చెప్పలేదని పేర్కొన్నారు. దీనికోసం థియేటర్ యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని తెలిపారు. పబ్లిక్‌ను కంట్రోల్ చేసేందుకు ఎలాంటి ప్రైవేటు భద్రతను ఏర్పాటు చేయలేదని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంట్రీ, ఎగ్జిట్‌లలో కూడా ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదని తెలిపారు.

ప్రేక్షకుల మధ్య తోపులాట..

నటీనటులకు కూడా ఎలాంటి ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. 9.30గంటలకు తన వ్యక్తిగత భద్రత సిబ్బందితో సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ చేరుకున్నారని.. అల్లు అర్జున్ థియేటర్ లోపలికి వెళ్లిన సమయంలో భద్రతా సిబ్బంది ప్రేక్షకులను నెట్టి వేయడం ప్రారంభించారని, అప్పటికే థియేటర్ లోపల బయట ప్రేక్షకులతో కిక్కిరిసిపోయి ఉందని పేర్కొన్నారు. ఇదే సమయంలో థియేటర్‌లోని కొంతమందితో అల్లు అర్జున్ కలిసి లోపలకు వెళ్లారని తెలిపారు. దీంతో ప్రేక్షకులకు మధ్య తోపులాట చోటుచేసుకుందని వివరించారు.

రేవతి మృతి..

ఇదే సమయంలో దిల్‌సుక్‌నగర్‌కు చెందిన రేవతి అతని కుమారుడుతో ఆ ప్రాంతంలో ఉందని..అధిక సంఖ్యలో ప్రేక్షకులు ఉండటంతో వారికి ఊపిరాడలేదని..అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది 13 ఏళ్ల శ్రీతేజ్‌కు సీపీఆర్ చేశారని, వెంటనే రేవతి కుమారుడు శ్రీ తేజను దుర్గాబాయి దేశముఖ ఆసుపత్రి తరలించారని తెలిపారు. అయితే, అప్పటికే రేవతి మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారన్నారు. శ్రీ తేజను మరో ఆసుపత్రికి తరలించాలని అక్కడ వైద్యులు సూచించారన్నారు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. పలు సెక్షన్ల కింద చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదు..

మరోవైపు 'పుష్ప-2' సినిమాపై న్యాయవాది రామారావు ఇమ్మినేని జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్ఆర్సీ) కు ఫిర్యాదు చేశారు. సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందని.. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రద్దీని ముందే అంచనా వేసే అవకాశం ఉన్నా పోలీసులు సరైన రీతిలో స్పందించకపోవడంపైనా ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారంటూ ఫిర్యాదులో తెలిపారు. చిక్కడపల్లి పోలీసులు అత్యుత్సాహంతో లాఠీ చార్జ్ చేయడం, ముందస్తు జాగ్రత్తలేమీ తీసుకోకపోవడంతోనే మహిళ మృతి చెందినట్టు పిటిషనర్ ఆరోపించారు. ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పిటిషన్ ను విచారణకు స్వీకరించిన ఎన్‌హెచ్ఆర్సీ దీనిపై దర్యాప్తు జరపనుంది

# చంద్రబాబుపై మరోసారి అక్కసు వెళ్లగక్కిన జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పబ్లిసిటీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ట్విట్టర్(ఎక్స్) వేదికగా జగన్ ట్వీట్ చేశారు. "సహజంగా ప్రతి స్కూల్లో జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశాల పేరు మార్చి, ఆ సమావేశాలు ఏదో ఇప్పుడే జరుగుతున్నట్లుగా, వాటిని ప్రచార వేదికలుగా మార్చుకుని సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది. వైఎస్సార్‌సీపీ హయాంలో ఎంతో కష్టపడి తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లను, విద్యారంగాన్ని ఒకవైపు నాశనం చేస్తూ, అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాసి, వారిని దగాచేసి, మళ్లీ ఇప్పుడు రొటీన్‌గా జరిగే పేరెంట్స్ సమావేశాలపై పబ్లిసిటీ చేయించుకోవడం, ఈ ప్రపంచంలో ఒక్క చంద్రబాబు మాత్రమే ఇలాంటి మోసాలు చేయగలరు. ఇంతటి నటనా కౌశల్యం చంద్రబాబుకే సొంతం" అని జగన్ విమర్శించారు.

వైసీపీ ప్రభుత్వంలో విద్యారంగానికి పూర్తి జవసత్వాలు

"టీచర్లు- విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు కొత్తేమీ కాదు. క్రమం తప్పకుండా గతంలోనుంచీ జరుగుతున్నవే. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ విద్యారంగానికి పూర్తి జవసత్వాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రతి విప్లవాత్మక మార్పులోనూ, అమలు చేసిన ప్రతి సంస్కరణలోనూ పిల్లల తల్లిదండ్రుల ఆలోచనలు, వారి భాగస్వామ్యాన్ని తీసుకున్నాం. 15,715 పాఠశాలల్లో మొదటి విడత, 22,344 పాఠశాలల్లో మలివిడత నాడు-నేడు పనులన్నీ తల్లిదండ్రుల కమిటీల భాగస్వామ్యంతోనే జరిగాయి. అప్పట్లో పిల్లలందరికీ ఇంగ్లిషు మీడియంలో బోధన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా పేరెంట్స్ కమిటీలు సంపూర్ణంగా ఆమోదించి తీర్మానాలు చేశాయి. ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్స్ మెయింటనెన్స్ ఫండ్, స్కూల్ మెయింటనెన్స్ ఫండ్ నిర్వహణలో తల్లిదండ్రులదే ముఖ్య భూమిక. ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో ఈవిధంగా తల్లిదండ్రులు తమ వంతు పాత్ర పోషించారు. ఇప్పుడు ఈ సమావేశాలకు కొత్త టైటిల్స్ పెట్టి, ఓవైపు విద్యారంగాన్ని నాశనంచేస్తూ, మరోవైపు తామేదో కొత్తగా చేస్తున్నామనే భ్రమ కల్పించడానికి చంద్రబాబు, కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారు. మరొక విశేషం ఏంటంటే.. పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతలనుంచి చందాలు, సామగ్రిని తీసుకోవాలని ఏకంగా సర్క్యులర్ పంపడం" అని జగన్ తెలిపారు.



సూపర్ సిక్స్ పేరిట డప్పు కొట్టారు

"మేం అమ్మఒడి కింద ప్రతి తల్లికీ ఏడాదికి రూ.15వేల చొప్పున, క్రమం తప్పకుండా 44.49 లక్షల మంది తల్లులకు రూ. 26,067 కోట్లు ఇచ్చాం. నీకు రూ.15వేలు, నీకు 15వేలు, నీకు రూ.15వేలు అంటూ చంద్రబాబు సహా కూటమి పార్టీల నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ రూ.15వేల చొప్పున ఇస్తామన్నారు. సూపర్ సిక్స్ అంటూ ఊరూరా, ప్రతి ఇంటికీ డప్పు కొట్టారు. ఇద్దరు పిల్లలుంటే రూ.30వేలు అన్నారు, ముగ్గురు ఉంటే రూ.45వేలు అన్నారు, నలుగురు ఉంటే రూ.60 వేలు ఇస్తామన్నారు. ఎంతమందిని అయినా కనాలని చంద్రబాబు పిలుపు కూడా ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయ్యింది. ఇప్పటివరకూ ఒక్కపైసా ఇవ్వలేదు కదా, గతంలో ఉన్న అమ్మఒడి పథకాన్నీ ఆపేశారు. బడ్జెట్లో రూ.12,450 కోట్లు పెట్టాల్సి ఉండగా పెట్టలేదు.

సీబీఎస్ఈను ఎందుకు రద్దుచేశారు. "అధికారంలోకి రాగానే స్కూళ్ల బాగుకోసం వైఎస్సార్‌సీపీ చేసిన మంచి పనులన్నింటినీ కూడా నిలిపేశారు. మలిదశలో మిగిలిపోయిన నాడు-నేడు పనులను ఉద్దేశపూర్వకంగా ఆపేశారు. అదనపు తరగతి గదుల నిర్మాణాలనూ పట్టించుకోలేదు. ఏ కారణంతో నిలిపేశారు.. ఎందుకు నిలిపేశారు.. ఎంతో కష్టపడి స్కూళ్లకు సీబీఎస్ఈ అఫిలియేషన్ తీసుకువచ్చాం. ఇప్పుడు సీబీఎస్ఈని ఎందుకు రద్దుచేశారు. ఇంగ్లిషు మీడియం బోధనను ఎందుకు నిరుత్సాహపరుస్తున్నారు.

విద్యారంగాన్ని దిగజార్చారు..

"అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే ఇలా ప్రభుత్వ విద్యారంగాన్ని దిగజార్చి, కావాలనే సమస్యలు సృష్టించి ఉద్దేశ పూర్వకంగా ప్రైవేటు బడులకు వెళ్లేలా చేసి, తల్లిదండ్రులు చదువు కొనుక్కునేలా వారిపై ఆర్థికభారం మోపి, ఇప్పుడు అదే పిల్లల, తల్లిదండ్రుల ముందుకు వెళ్లి ఏమార్చే మాటలు చెప్పడానికి, వారిని మభ్యపెట్టడానికి సిగ్గేయడం లేదా. విద్యాదీవెన, వసతి దీవెనల కింద గతంలో విద్యార్థులకు ఇచ్చే తోడ్పాటు ఇప్పుడు లభిస్తోందా. ఈ జనవరి వస్తే నాలుగు త్రైమాసికాలుగా ఎలాంటి చెల్లింపులు లేవు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఇచ్చే వసతి దీవెన, విద్యాదీవెన ఈ రెండింటికీ కలిపి ఏకంగా రూ.3,900 కోట్లు బకాయిలుగా పెట్టి, ఈరోజు పిల్లలను ఉద్ధరిస్తున్నట్లుగా మీరు చేస్తున్న డ్రామా మరో డీవియేషన్ రాజకీయం కాదా" అని జగన్ నిలదీశారు

## ఆ వ్యాఖ్యలు బాధించాయి..

చెప్పారు. బీజేపీ అగ్ర నాయకులు మోదీ, అమిత్ షాలు మావోయిస్టులను జన జీవన స్రవంతిలోకి రమ్మని అంటుంటే బండి సంజయ్ తమను అర్బన్ నక్సలైట్స్ అనడం శోచనీయమన్నారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి తనను చాలా విధాలుగా సోషల్ మీడియాలో ట్రోల్ చేసి మనసును నొప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. బండి సంజయ్ తన వాఖ్యలను వెనుక్కు తీసుకోవాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్ లేని తెలంగాణ, శాంతి భద్రతల తెలంగాణనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇళ్లు, భూములు పంపిణీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మార్కెట్ పదవులు పొందగానే సరిపోదు అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో రైతులకు రుణాలు రీ షెడ్యూల్ చేయకపోవడంతో రుణమాఫీ అర్హతను కోల్పోయారని మంత్రి సీతక్క తెలిపారు.

**వస్తే గౌరవం పెరుగుతోంది..**

హాజరుకావాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆహ్వానించింది. శనివారం అంటే.. డిసెంబర్ 7వ తేదీన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.

**అందుకే డిసెంబర్ 9వ తేదీ..**

మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని గతంలో నాటి టీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తయారు చేయించారు. తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ సైతం తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో ఇరు విగ్రహాలు మధ్య రూపు రేఖల్లో తీవ్ర మార్పు ఉంది. దీంతో అటు ప్రతిపక్ష బీఆర్ఎస్, ఇటు అధికార కాంగ్రెస్ పార్టీల నేత మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇంకోవైపు 2014లో నాటి యూపీఏ అధ్యక్షురాలు సోనియాగాంధీ 23 జిల్లాలతో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో.. ఆ రాష్ట్ర వాసుల కల సాకారమైనట్లు అయింది. దీంతో సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9వ తేదీ. దాంతో ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.

## టీడీపీకి ఓ చట్టం.. వైసీపీకి ఒక చట్టమా?

వైఎస్ జగన్ , ఆయన సతీమణి భారతీపై, మాజీ మంత్రులపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేసిన టీడీపీ నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. టీడీపీకి ఒక చట్టం, వైసీపీకి ఒక చట్టమా అంటూ నిలదీశారు. పోలీసులు తమ ఫిర్యాదులపై ఎందుకు స్పందించడం లేదని అన్నారు. గౌరవప్రదమైన పోస్టులో ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా వైసీపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు రాంగోపాల్ వర్మ, నటుడు పోసాన కృష్ణ మురళిపై అనామకులు ఫిర్యాదు చేయగానే వెంటనే కేసులు నమోదు చేశారని ఆరోపించారు. చట్టాలను ఉల్లంఘిస్తున్న పోలీసులపై చర్యలకు న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని అంబటి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ తీరును ప్రజలు గమనించాలని కోరారు.

## మంచు మనోజ్‌కు గాయాలు

హైదరాబాద్, (నినాదం): సినీ నటుడు, మంచు మోహన్ బాబు చిన్న కొడుకు మనోజ్ ఆస్పత్రిలో చేరారు. మోహన్ బాబుతో జరిగిన ఘర్షణలో గాయాలవడంతో అతను ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ఆస్తి విషయంలో మోహన్ బాబు, మనోజ్ మధ్య ఘర్షణ జరిగింది. మోహన్‌బాబు అనుచరులు వినయ్ తనపై దాడి చేసినట్లు మనోజ్ ఆరోపించారు. వినయ్‌తో పాటు.. మరికొందరు కూడా తనను కొట్టారని మనోజ్ ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. ఘర్షణలో మనోజ్ కాలికి బలమైన గాయాలయ్యాయట. దీంతో మనోజ్‌ను ఆయన కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. బంజారాహిల్స్‌లోని టీఎక్స్ హాస్పిటల్‌లో మనోజ్‌ను చేర్పించారు. ఆయన భార్య భూమా మౌనిక మరికొంత మందితో ఆస్పత్రికి వచ్చిన ఆయన.. అడ్మిట్ అయ్యారు. కాళ్లకు బలమైన గాయం కావడంతో.. వైద్యులు మనోజ్‌కు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ విజయసాయి రెడ్డిపై ఫిర్యాదు



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిపై టీడీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకుడు బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబును కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మీడియాతో మాట్లాడుతూ విజయసాయి రెడ్డి గ్యాంగ్ రేషన్ బియ్యాన్ని ఇతర దేశాలకు తరలించి వేలాది కోట్లను సంపాదించుకునేందుకు కాకినాడు పోర్టును బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. పోర్టు బాధితుడు ఫిర్యాదు చేస్తే కులాన్ని అంటగడతారా అంటూ ప్రశ్నించారు. 2019-24 వరకు వైసీపీ నాయకుల దారుణాలు కోకొల్లలని ఆరోపించారు. కాకినాడ పోర్టు వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. చంద్రబాబుపై ఇష్టమున్నట్లు వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఎంపీ విజయసాయి రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## అంబులెన్స్‌కు డబ్బులు చెల్లించలేక..

### వాహనంపై కట్టేసి యువకుడి మృతదేహం తరలింపు

డెహ్రాడూన్: అంబులెన్స్‌కు డబ్బులు చెల్లించలేక ఒక కుటుంబం ఇబ్బందిపడింది. దీంతో మరణించిన యువకుడి మృతదేహాన్ని వాహనం టాప్‌పై కట్టేసి గ్రామానికి తరలించారు. హృదయ విదారకమైన ఈ సంఘటనపై దర్యాప్తునకు సీఎం ఆదేశించారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హల్దుచౌడ్‌లోని ఫ్యాక్టరీలో పని చేస్తున్న 20 ఏళ్ల అభిషేక్ శనివారం విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైలు పట్టాల వద్ద అతడి మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్ట్‌మార్టం తర్వాత అభిషేక్ మృతదేహాన్ని సోదరికి అప్పగించారు.

# గుడిలో నిత్య పూజలు అందుకుంటున్న గుండి రాజర్షి"

**కర్మయోగి జయంతి సందర్భంగా స్మృత్యంజలి**

ఆయన కర్మయోగి. అష్టాదశ పురాణాలను ఔపోసన పట్టి, వేద వేదాంగ సకల శాస్త్రాలపై సాధికారికత కలిగి ఎలాంటి పౌరాణిక సందేహాన్ని అయినా నివృత్తిచేయగలిగిన అపర వేదవ్యాసుడు ఆయన. నిరంతర తపోనిష్టతో, నిత్య భాగవత పారాయణము మందే మునిగి తేలి, సిద్ధిపొందిన తాపసి ఆయన. దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు మొదలు గాగల అగ్ర నేతలు, కవిసామ్రాట్ విశ్వనాథ లాంటి సాంప్రదాయ కవులు, ప్రాచ్య పాశ్చాత్య విద్యావేత్తలు ఎందరి చేతనో పలుమార్లు దర్శింప బడి మహామహులచే పూజింప బడిన పరమ భాగవతోత్తముడు ఆయన. ఆయనే గుండి రాజర్షిగా పేరెన్నిక గన్న గుండి రాజన్న శాస్త్రి. ధర్మపురి క్షేత్ర గోదావరి తీరాన గుడి నిర్మించబడి, విగ్రహ ప్రతిష్ఠ జరిగి, నిత్య పూజలు అందుకుంటున్న




దైవ సమానులు గుండి రాజర్షి.

భారతీయ ప్రాచీన ఆర్ష విద్యలకు నెలవై, హైందవ సనాతన సాంప్రదాయాలకు పట్టు కొమ్మయై, వేద సంస్కృతి సభ్యతలకు ఆలవాలమై, వరదాయినిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా తెలుగునేలపై వాసికెక్కిన, గోదావరి తీరస్త పవిత్ర తీర్థ రాజం ధర్మపురి క్షేత్ర కీర్తి ప్రతిష్టలను, దశదిశలా వ్యాపింప జేశారు, ఆపర వేదవ్యాసులుగా కీర్తించబడే గుండి రాజర్షి... వ్యాస, వాల్మీక, కాళిదాస, కాణాద, పైల, జెమిని, పరాశర ఆపస్తంభ అది మునులు ఋషులు, యోగులు, కర్మిష్ఠులు, పరివ్రాజకుల, ఆధ్యాత్మికుల వార సత్వాన్ని కొనసాగిస్తూ, దేవతా పూజలతో, ఆధ్యాత్మిక ఆది భౌతిక కార్యక్రమాలను, అక్షయ నిధులైన పురాణ ప్రవచనాలను, క్షేత్ర రాజం పరిరక్షిస్తూనే ఉంది. ఆ సంప్రదాయ ఆచరణ క్రమంలో "అపర వేదవ్యాసులు" గా పేరెన్నికగన్న రాజన్న శాస్త్రి తన స్వగృహంలో ప్రవచనాలను నిర్వహించగా, దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ఆచార్య దివాకర్ల వెంకటావధాని, తెన్నేటి విశ్వనాథం, విశ్వనాథ సత్యనారాయణ లాంటి మహామహులు ఎందరో, ప్రత్యేకించి ఈ క్షేత్రానికి వచ్చి, రాజన్న శాస్త్రి, భాగవత ప్రవచనాలను విని, ఆధ్యాత్మిక లోకాలలో విహరించి, ఆయనకు ప్రణమిల్లిన సంఘటనలు, క్షేత్ర వాసులకు చర్విత చర్వణలే. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణచే "మ్రోయు తుమ్మెద" లో వర్ణించ బడినట్లుగా, గుండి రాజన్న శాస్త్రి అష్టాదశ పురాణాలను, నిరంతరం అధ్యయనం చేస్తుండగా పాశ్చాత్య పండితులెందరో, పౌరాణిక సందేహ నివృత్తికై శాస్త్రి వద్దకు వెళ్లిన సంఘటనలు, క్షేత్ర వాసులకు నిత్య జ్ఞాపకాలే. సాక్షాత్తు "వేదవ్యాస అవతారం"గా భావించబడే రాజన్న శాస్త్రి విగ్రహ ప్రతిష్ట చేసి, ఆలయం నిర్మించి, నిత్య పూజలు జరపడం విశేషం.

ధర్మపురి క్షేత్రంలో గుండి లక్ష్మీ నరసింహ ఘనాపాఠి లక్ష్మీ నరసమ్మ దంపతులకు 1893 డిసెంబర్ 9న జన్మించిన శాస్త్రి, గుండి పాపయ్య కుటుంబానికి దత్తపుత్రులైనారు. బాల్యం నుండే ప్రహ్లాదాదుల వలె పరమాత్మ చింతనాపరులై, దివ్య ప్రబంధాదుల గానం చేస్తూ, ప్రాథమిక విద్య ఉర్దూ భాషలో జరిగినా, అష్ట వర్షములకే ఉపనయన సంస్కారులై, గాయత్రీ మంత్రోపాసకులై, వేదాధ్యయనాలు తండ్రి వద్ద చేసి, లీలావతి గణిత సాధన, మంథని చెందిన గట్టు కృష్ణశాస్త్రి వద్ద అమర భాష శాస్త్రాలను నేర్చుకున్నారు. అనంతరం వేద వేదాంగ, శాస్త్ర ఆగమ, ప్రస్థాన త్రయ, సాయణ భాష్య, శాంతి పాఠాలను రామాయణ, భారత, భాగవతాది పురాణాలు, ప్రధానంగా భాగవత బ్రహ్మసూత్రాలను కంఠోపాఠంగా చెప్పగలిగిన, అసాధారణ ధారణ శక్తి సంపన్నులైనారు. స్థానిక లక్ష్మీనరసింహ ఆలయంలో, కొంతకాలం నిరంతర భాగవత సప్తాహ యజ్ఞాలను నిర్వహించారు. ఉష: కాల మందే లేచి, నిత్య గోదావరి స్నానం, సంధ్యావందనం, ధ్యాన, ధారణ, పూజ, ఉపాసన, పారాయణ ఆది సత్కార్యా చరణలు నిత్య కృత్యాలుగా కలిగి ఉండేవారు. సమకాలీన సలక్షణ వేద ఘనాపాటిల సన్నిధిలో, వేదార్థ, ఉపనిషత్, భాష్య ప్రవచనం గావించేవారు. భక్త బృందం సమేతంగా, రాత్రి సత్సంగ, భక్తి మయ జాగరణలు, సంగీత సభలు, సాహితీ గోష్టులు, భజనలతో గడిపేవారు. ప్రధానంగా ధర్మపురి దేవస్థానంలో, వైకుంఠ ఏకాదశి, నరసింహ నవరాత్రులు, శివరాత్రులు, ఉగాది, ఆదిగా పర్వదిన వేడుకలను ప్రారంభించి ఆచరింప చేశారు. పిత్ర స్వార్జితములను, దానధర్మాలకు సన్మానాలకు ధారపోసి, దాన గుణం సంపన్నులైనారు. బాలబాలికలచే, సంస్కృతం మాట్లాడింప చేస్తూ బాలురను శృతి, స్మృతి, పురాణ, కావ్య భక్తిరస ప్రధాన శ్లోకాలు, పద్యాలను కంఠస్తం చేయించేవారు. 1966 విజయదశమి నాడు క్షేత్ర రామలింగేశ్వరాలయంలో, సంస్కృతాంధ్ర డిగ్రీ ప్రాచ్య కళాశాల ప్రారంభించి, ప్రాణ ప్రతిష్ట గావించారు. నాటికీ, నేటికీ ఈ కళాశాల వేలాది మంది భాషా పండితుల తయారీ కేంద్రంగా భాసిల్లుతుండడానికి కారణ భూతు లైనారు . దేశ విదేశీయులు, శాస్త్రి దర్శనం చేసుకొని, పలు సందేహాలు నివృత్తి చేసుకునేవారు. శ్రీ శ్రీ శ్రీ శృంగేరి, కంచి కామకోటి, పుష్పగిరి, హంపి, పీఠాధిపతులు, శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ పెద్ద జీయర్ స్వామి, తదితర జగద్గురు వులు క్షేత్రానికి విచ్చేసిన అన్ని సందర్భాలలోనూ, వారి సన్నిధిన అష్టాదశ పురాణ సందర్భాలను ప్రవచించి, వారిచే సన్మానితులు అయినారు. పి.వి. నరసింహా రావు, బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య తెన్నేటి విశ్వనాథం, విశ్వనాథ సత్యనారాయణ, దివాకర్ల వెంకటావధాని, బిరుదు రామరాజు, మార్కండేయ శాస్త్రి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, మల్లాది చంద్రశేఖర శాస్త్రి తదితరులు, పలుమార్లు రాజర్షి వద్దకు ఏతెంచి పునీతుల మైనా మని భావించి, అపర వేదవ్యాసులుగా కీర్తించిన సందర్భాలు అనేకానేకాలు. 84 సంవత్సరాలు జీవించి, ధర్మపురి వాసులను సన్మార్గమున నడిపి, 1975 మే 30న జీవన్ముక్తులై శివైక్యం పొందారు. శాస్త్రి మనమడు గుండి విష్ణు ప్రసాద్ చొరవతో, ఆయన సతీమణి ప్రొఫెసర్ వారిజా రాణి సంపాదకత్వంలో, లబ్ధ ప్రతిష్టులైన వారి ప్రత్యేక వ్యాసాలతో అపూర్వ, అపురూప, అమూల్య పుస్తకం అచ్చు వేసి, రాజర్షి గురించి పలు అంశాలు పొందు పరచ గలిగారు.

"భగవత్ సాన్నిహిత్య సాధనకు సాధువులే కానక్కరలేదని, కౌటింబిక జీవన విధానంలోనూ, భగవానుని భక్తితో కొలిస్తే, ముక్తి లభించగలదని", కొత్త సంప్రదాయానికి పురుడు పోసి, నిత్య నిరంతర పురాణ ప్రవచనాలు నిత్యానందంగా భావించి, సిద్ది పొందిన తాపసి రాజ రుషికి గోదావరి తీరాన, రామమందిర సమీపాన, స్థిర విగ్రహ ప్రతిష్ట గావించి, గుడి కట్టి నిత్య పూజలు నిర్వహించడం, ధర్మపురి వాసులు చేసుకున్న పురాకృత సుకృతం.

**-రామ కిష్టయ్య సంగనభట్ల...**

**9440595494**

# తెలుగు కథా సాహిత్యంలో కొత్త ఒరవడులు అల్లం రచనలు

**సాధారణంగా కథల పాఠకులు కొత్తదనం కోరుకుంటారు. ఇది గ్రహించే కథా రచయితలు పాఠకులను తమ కథల పట్ల ఆసక్తిని పెంపొందించే కథా వస్తువులను ఎంచుకునే ప్రయత్నం చెయ్యడం కద్దు. దీనిని పూర్తిగా అర్థం చేసుకుని తెలుగు కథా రచనలో కొత్త ఒరవడిని సృష్టించా డు అల్లం శేషగిరిరావు. ఎన్నో కథలు వచ్చాయి కాని తెలుగులో వేట గురించి కథలు అల్లం శేషగిరిరావు రాసేవరకూ రానేలేదని చెప్పవచ్చు. అడవిలోని క్రూర మృగాల ప్రాకృతిక ధర్మాలను కథా వస్తువుగా తీసుకున్నా , మానవ మానసిక స్థితిని నిగూఢంగా సూచించడమే ఆయన రచనా లక్ష్యంగా ప్రస్ఫుటం అవుతుంది. మామూలుగా కాక, అయన కథలను విశ్లేషణా పరంగా ఆలోచనకు భూమిక చేశాడు.**

అల్లం శేషగిరిరావు (డిసెంబర్ 9, 1934 – జనవరి 3, 2000) ప్రముఖ తెలుగు కథా రచయిత. 1934, డిసెంబర్ 9 న ఒడిశా (నాటి ఒడిషా) లోని గంజాం జిల్లాలో జన్మించాడు. శేషగిరి రావు కథలు తమాషాకు రాసిన కథలు కావు. జీవితం గురించి రచయిత తీవ్ర ఆలోచన, లోతుగా పరిశీలన, జీవితంలో అన్యాయాల గురించి ఆందోళన, వేటకథల నేపథ్యంగా అర్థం చేసుకోవచ్చు.

వేటాడడం, అడవి మృగాల స్వభావం, సహజ లక్షణం. ప్రాకృతిక ధర్మం కూడా. సంస్కార వంతుడైన మనిషి మృగంలా మారి బలహీనుణ్ని పీక్కుతినే అరాచ కత్వం, బడుగుల మూలుగులను పీల్చేసే బలాధిక్యతల గురించి నిక్కచ్చిగా, నిజాయతీగా మాట్లాడే కథలు తెలుగులో తక్కువ కనిపిస్తాయి. అలాంటి అరుదైన కథలను పాఠకులకు అందించి, ఆలోచింప చేసిన రచయిత అల్లం శేషగిరిరావు. ఆయన తెలుగు హెమింగ్వే గా లబ్ధ ప్రతిష్టులు. తరాలు మారినా, కాలంలో మార్పు వచ్చినా, అలనాటి నుండి సామాజిక పరిస్థితులలో ఆశించిన మార్పు రానేలేదు. బలవంతుడు, బలహీనునిపై, నిస్సహాయతలపై ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. నాగరిక ముసుగులో దాగిన ఈ అమానవీయతను ఉన్నది ఉన్న ట్టుగా చూపెడతాయి శేషగిరిరావు కథలు. ఇవి మనిషిలోని జంతు ప్రవృత్తిని తేటతెల్లం చేస్తాయి. ఎవరూ చూడని కొత్తకోణాన్ని దర్శించేందుకు వీలు కల్పిస్తాయి. కొత్త ఎత్తుగడ, ఉత్కంఠ, ఆసక్తికర ముగింపూ, అటవీ సంబంధ విశేషాలూ, జంతువుల సహజ ప్రవర్తనాస్థితి.. ఇలాంటి అంశాలతో ఈ కథలు పాఠకులను ఆగకుండా చదివింప జేస్తాయి.

రైల్వేలో గుమాస్తాగా పని చేసిన అల్లం



శేషగిరిరావు సమాజాన్ని నిశితంగా పరిశీలించిన తీరు అమోఘం, అద్వితీయం, అస మానం. మనుషుల ధోరణి ల్లోని మానవీయ, అమానవీయ కోణాలను, అంతః సంఘర్షణలను అయన అర్థం చేసుకని కథా వస్తువులుగా మలచు కున్నాడు. తాను చేసుకున్న అవగాహనకు తనదైన భాష, శిల్పాలను జోడించి పాఠకుల హృదయాలను అంది పుచ్చుకునే అద్భుత కథలు రాశాడు. 1980లో 'మంచి ముత్యాలు' పేరిట పుస్తక రూపంలో వచ్చాయి. మరిన్ని కథలను కలుపుకుని 'అరణ్య ఘోష'గా వెలువడ్డాయి. ఇటీవల కథా ప్రవంతి (అరసం) వారు 'అల్లం శేషగిరిరావు కథలు' పేరిట ఎంపిక చేసిన వాటిని ప్రచురించారు. శేషగిరిరావు రాసినవి తక్కువే. వాటిలోనూ కొన్ని సుదీర్ఘంగా సాగుతాయి. అయితే.. విషయ ప్రాధాన్యం, వైవిధ్యం మూలంగా ఆ నిడివి పాఠకులను అంతగా బాధించదు. 'మృగ తృష్ణ, వఱడు, ది డెత్ ఆఫ్ ఎ మేనిటర్, జాతి కుక్క, పులి చెరువులో పిట్టల వేట, అశ్వమేధం, నరమేధం, చీకటి' తదితరాలు శేషగిరిరావు కథల్లో చెప్పుకో దగినవి. మనిషికి ప్రతిబింబాలు 'వఱడు' కథ 'దర్పణ్ సీరిస్'లో భాగంగా దూరదర్శన్‌లో సింగిల్ ఎపిసోడ్‌గా ప్రసారమైంది. వఱడు లాంటి మనుషులు మన సమా జంలో ఉన్నారని హెచ్చరించిన ఈ కథ, నాటకం గానూ విశేష ఆదరణ పొందింది. వఱడంటే 'ముసలి నక్క' అని నిఘంటు అర్థం. ముసలి నక్కలు వాటంతటవి వేటాడి తినలేవు కదా. దాంతో పగలంతా ఇతర జంతువుల ఉనికిని కనిపెట్టి, రాత్రిపూట పులిని వాటిమీదకి ఉసిగొల్పి చంపిస్తాయి. పులి తినగా మిగిలిన మాంసంతో కడుపు నింపు కుంటాయి. ఈ కథలో మనిషిలో దాగుండే జంతు స్వాభావిక క్రౌర్యాన్ని చూపించాడు. అందుకే ఈ కథకు 'ది డెత్ ఆఫ్ ఎ మేనిటర్'గా పేరు పెట్టాడు. 'మృగ తృష్ణ' కథలో కనిపించేది దుప్పి వేట కాదు. అది అక్షరాలా బలహీనుడి మీద బలవంతుడి వేట మాత్రమే. ఒకరిది విలాసం కొరకు వేట. మరొకరిది జీవిక కోసం పోరుబాట. పులులను దర్జాగా వేటాడి, వాటి చర్మాలను కోటగోడలకి వేలాడ దీసుకునే జమిందారీలను ఏ చట్టాలూ ఏమీ చేయలేవు. చర్యలు తీసుకోనూ లేవు. పిట్టలను కొట్టి బతికే బడుగు జీవులకే అన్ని శిక్షలూ అమలవు తుంటాయి. కన్నీటిగాథ 'చీకటి', ఆరిపోయిన చైతన్యాగ్ని కణాన్ని రాజేస్తుంది.

మనిషికి ప్రతిబింబాలు తుపాకీ చప్పుళ్ల తోనూ, కొండగొర్రె అరు పుల తోనూ, పులి గాండ్రిం పుల తోనూ, దగాపడ్డ దీనుడి మూలు గులతో ప్రతిధ్వనించే శేషగిరిరావు ఏ కథ ను తరిచి చూసినా, వేదనా భరిత 'అరణ్య ఘోష' వినపడుతూ ఉంటుంది. ఉదాత్తంగా, గంభీరంగా సాగిపోయే ఈ కథలు ప్రాకృతిక సౌందర్యాన్ని కొత్తకోణంలో చూపిస్తాయి. వైవిధ్య పక్షి జాతుల ప్రస్తావన అక్కడక్కడ మనసును ఉల్లాస పరుస్తుంది. ఉల్లంకి పిట్టలూ, తీతువ పిట్టలూ, పరదలూ, గూడ కొంగలూ, పాముల వార (పెద్ద కొంగలు).. ఇలా పక్షులూ, వాటి గమనాలనూ గమ్మత్తుగా వివరిస్తారు రచయిత. వేటను వర్ణించేటప్పుడు మాత్రం భయానక వాతావరణాన్ని సృష్టిస్తాడు. వేటాడేది మనిషి అయినా, మృగమైనా అడవి రక్తంలో స్నానించినట్టు ఓ భీతావహ చిత్రం కళ్లముందు కదలాడేటట్టు కథని నడిపిస్తాడు. జానెడుపొట్ట కోసం దేవులాడుకొనే దీనుల పోరాటాలు కనిపిస్తాయి. జంతువుల వేట నేపథ్యంలో మనిషిలో దాగుండే క్రూరత్వాన్ని, నాగరిక సమాజంలో మానవ స్వభావాన్ని మృగాలవైపునుంచి చెప్పుకొస్తాయి అల్లం శేషగిరిరావు కథలు. సాహిత్యంలో వీటిని 'వేట కథలు' అన్నారు. కానీ, చారిత్రకంగా వేట అసలు అర్థాన్ని నిర్వచించ గలిగితే ఇవి సమాజంలోని ఆధిపత్య శక్తుల చేతుల్లో నానా హింసలకు గురైన బడుగుల జీవితాలను కళ్లకుకట్టే యాథార్థ గాథలని అర్థమవుతుంది. ఇదే మారణ హోమం ఇప్పటికీ కొనసాగుతుందని ఈ కథలు చదివితే పాఠకులు కచ్చితంగా అంగీకరిస్తారు.

బతుకే బలిపీఠంగా మారుతున్న నేటి సమాజంలో ఆధిపత్యం మీద పోరాటం చేసే వారు ఎప్పుడూ ఓడిపోతూనే ఉంటారు. చీకటి కోణాలెన్నింటినో వెలుతురు బాట పట్టించిన అల్లం శేషగిరిరావు తర్వాత, మళ్లీ ఇలాంటి కథలు మళ్లీ రానే రాలేదు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

**9440595494**

# సరిహద్దు అడవుల్లో పేకాట..

**రహస్య స్థావరాల ఏర్పాటు**

- **రోజుకు లక్షల్లో ఆడుతున్న జూదం**
- **ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న జూదగాళ్లు**
- **రోడ్డున పడుతున్న పేకాటరాయుళ్ల కుటుంబాలు**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): ఒకప్పుడు మావోయిస్టులకు డెన్‌గా ఉండే సరిహద్దు అడవులు ప్రస్తుతం పేకాటకు డెన్‌గా మారింది. సామాన్యుడు అడుగుపెట్టాలంటే భయపడే అటవీ ప్రాంతాల్లో పేకాటరాయుళ్లు రహస్య స్థావరాలు ఏర్పాటు చేసుకుని పేకాట ఆడుతున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉండే ఈ ప్రాంతంలో సామాన్యులు సంచరించాలంటే జంకేవారు. తుపాకుల శబ్దాలు, బూట్ల చప్పుళ్లతో అలజడులు రేపే అడవులు పేకాటరాయుళ్లకు అడ్డాగా మారిందనే చెప్పచ్చు. నిత్యం రహస్య స్థావరాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన జూదగాళ్లు లక్షల్లో పేకాటలు ఆడుతున్నట్లు తెలుస్తోంది. అందర్ బహార్ ఆటలతో లక్షల్లో బెట్టింగులు నడుస్తున్నాయి. ఈజీ మనీకి అలవాటు పడిన కొంత మంది పేకాటను ఎంచుకుని రహస్య స్థావరాలను ఏర్పాటుచేసి ఈ ఆటలు ఆడుతున్నట్లు సమాచారం. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల సరిహద్దు అడవులే కేంద్రంగా పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ ప్రాంతాలకు చెందిన కొంతమంది ఈ జూదం ఆటలతో సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

రహస్య స్థావరాలను ఏర్పాటు చేసి..

ఎలాంటి కష్టం లేకుండా అలవాటు పడిన కొంత మంది జూదం ఆటను ఎంచుకుని పేకాటరాయుళ్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల సరిహద్దు ప్రాంతంలోని అడవుల్లో రహస్య స్థావరాలను ఏర్పాటు చేసుకుని ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కోరోజు ఒక చోట పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడకుండా జాగ్రత్తలు సైతం తీసుకుంటున్నారని సమాచారం. ముందుగానే డెన్ సమాచారం అందించి అక్కడకు అందరూ చేరుకున్నాక ఆటలు మొదలు పెడుతున్నారని తెలిసింది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు పక్కనే ఉన్న మహారాష్ట్ర నుంచి సైతం పేకాట రాయుళ్ల వచ్చి ఆడుతున్నట్లు సమాచారం.

ఖరీదైన కార్లలో వచ్చి..

పలు ప్రాంతాల నుంచి జూదం ఆడేందుకు రహస్య స్థావరాలకు వస్తున్న పేకాటరాయుళ్ళు ఖరీదైన కార్లలో వస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఆ స్థావరం గుర్తించకుండా కొంత దూరంలో కార్లను నిలిపి స్థావరాలకు చేరుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బడాబాబులు తగిన జాగ్రత్తలు తీసుకుని పేకాట ఆటకు తెరలేపుతున్నట్లు తెలిసింది.



రోజు లక్షల్లో బెట్టింగ్ ఆటలు..

సరిహద్దు అడవుల్లో ఏర్పాటు చేసుకున్న రహస్య పేకాట స్థావరాల్లో రోజుకు లక్షల్లో బెట్టింగ్‌లు కాస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పేకాటలో అందర్?..బాహర్ పేరుతో సుమారు లక్ష నుండి కోటి మేర వరకు వరకు పేకాట నడుస్తున్నట్లు సమాచారం. పేకాట ఆడేందుకు వచ్చే పేకాటరాయుళ్లు రెండు లక్షల నుండి 3 లక్షల వరకు వెంట తెచ్చుకుని ఆట ఆడుతున్నట్లు సమాచారం. ఈ ఆటలో ఒక్కో రోజులో కొంత మంది లక్షలు సంపాదించుకోగా మరికొందరు లక్షలు పోగొట్టుకుంటున్నారు.

బడాబాబులకు ప్రత్యేక కాపలా..

రాష్ట్ర సరిహద్దుల్లోని రహస్య స్థావరాల్లో నిర్వహించే పేకాట ఆడేందుకు వచ్చే బడా బాబులకు ప్రత్యేక కాపలాదారులను సైతం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది.ఒక్కో ఆటకు 10 నుంచి 30 మంది ఆడుతుండగా వారి ఆటకు సహకరించేందుకు ప్రత్యేకంగా ఓ బ్యాచ్?ను మెయింటేన్? చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర ప్రాంతాలకు చెందిన బడాబాబులు కార్లు వేసుకుని వస్తుండగా వారు వచ్చినప్పటి నుండి ఆట ముగిసిన తర్వాత సేఫ్?గా తీసుకువెళ్లే వరకు ఆ బ్యాచ్? పని చేస్తుందని వినికిడి.

పేకాట డెన్‌లలో కేటుగాళ్లు..

పేకాటలో కేటు తీయడమనేది ఆనవాయితిగా ఉంటుందట. ఈ నేపథ్యంలోనే సరిహద్దు అడవుల్లో నడుస్తున్నపేకాట డెన్‌ల?లో కేటుగాళ్లు చక్రం తిప్పుతున్నారు.పేకాట సజావుగా కొనసాగించడమే వీరి ప్రధాన కర్తవ్యం. పేకాటరాయుళ్లకు చుక్క, ముక్కను సప్లై చేయడమే కాకుండా అవసరమైతే దాడులకు దిగడానికి కూడా వీరు వెనుకాడరని ప్రచారం జరుగుతోంది?. అయితే కేటు కోసం వీరు రోజుకు రూ.25 వేలు ఛార్జ్?గా తీసుకుంటారని సమాచారం.దట్టమైన అడవుల్లో జరిగే పేకాటలో కేటుగాళ్లు వ్యవస్థను నడుపుతున్న తీరు విస్మయానికి గురిచేస్తుందని చెప్పచ్చు. వ్యవస్థలోని అధికారులను వీరి కనుసన్నల్లో ఉంచుకుని దర్జాగా పేకాట డెన్‌ల?ను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.


రోడ్డున పడుతున్నపేకాట రాయుళ్ల కుటుంబాలు..

లక్షలు పెట్టి పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకున్న అనేక మంది పేకాటరాయుళ్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కొంతమంది ఈ పేకాటకు బానిసలై లక్షలు అప్పు చేసి ఆట ఆడుతున్నట్లు తెలిసింది. పచ్చని కుటుంబాల్లో పేకాట చిచ్చుపెట్టి నాశనంచేస్తున్నా పేకాటరాయుళ్లలో మార్పు రావడం లేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సరిహద్దు మండలాలకు చెందిన కొంతమంది పేకాటరాయుళ్ల కుటుంబాలు మూడు ముక్కలాట, అందర్ బహార్ ఆటలు రోడ్డున పడేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఓ వ్యక్తి పేకాట ఆడి లక్షల్లో డబ్బులు పోగొట్టుకుని కారు, నగలు, నగదుతో పాటు ఇల్లు కూడా అమ్మడానికి సిద్ధమైనట్లు చర్చ జరుగుతోంది. సరిహద్దు మండలాలకు చెందిన అనేక మంది పేకాటకు బానిసై సర్వం పోగొట్టుకుని రోడ్డున పడ్డ సందర్భాలు ఉన్నాయి.

పోలీసుల నిఘాతోనే కట్టడి..

అనేక కుటుంబాలను రోడ్డున పడేస్తున్న పేకాట నిర్మూలన పోలీసులతోనే సాధ్యమని పలువురు పేర్కొంటున్నారు. దట్టమైన అటవీ ప్రాంతాల్లో రోజుకో చోట రహస్య స్థావరాలను ఏర్పాటు చేసుకుని లక్షల్లో పేకాట ఆడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు గట్టి నిఘా పెడితే ఈ వ్యవహారాన్ని కట్టడి చేస్తే అనేక కుటుంబాలకు మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లోని అటవీ గ్రామాలపై గట్టి నిఘా పెట్టడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ఆట ఆడేందుకు వచ్చే పేకాటరాయుళ్లపై కన్నేయాలని పలువురు కోరుతున్నారు.

# బహుజనుల ప్రతి రూపం "తెలంగాణ తల్లి" విగ్రహ ప్రతిష్టాపన



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దంగా తెలంగాణ కట్టు బొట్టు తెలంగాణ పోరాట యోధులు గుర్తుకు వచ్చే విధంగా తెలంగాణ బహుజనుల ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తామని సిఎం రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ సాక్షిగా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తామని చెప్పారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వము 17 అడుగుల విగ్రహాన్ని రూపొందించారు . తెలంగాణ తల్లి విగ్రహం శిల్పకారుడు రమణారెడ్డి ఆధ్వర్యంలో రూపొందించారు. ఆకుపచ్చని చీరకట్టు లో తెలంగాణ పచ్చదనాన్ని స్ఫూరించేలా తెలంగాణ తల్లి కాంస్య విగ్రహం ఆవిష్కరణకు సిద్ధమవుతుంది . తెలంగాణ ప్రజల పంటలను సస్యములను గుర్తుకు తెచ్చేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేసి నూతన సచివాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన రోజు సోనియా గాంధీ పుట్టిన రోజు పురస్కరించుకొని డిసెంబర్ 9న సందర్భంగా రాష్ట్ర సర్కార్ సరికొత్త మార్పులతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. ప్రజా పాలన విజయోత్సవాలు ముగించే రోజునే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరిస్తున్నరు. నెక్లెస్ రోడ్ ట్యాంక్ బండ్ సహా సంబరాల ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తెలంగాణ ఆడపడుచుల వేషధారణ ఉట్టిపడేలా నిండైన రూపం విగ్రహంలో ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఎడమ చేతిలో తెలంగాణ మాగాణంలో పండే పంటలను ధరించి, కుడి చేతి మూడు కోట్ల తెలంగాణ ప్రజలకు భరోసా చూపేలా విగ్రహం కానవస్తుంది. కాళ్లకు పట్టీలు, చేతులకు గాజులు, మెడలో రెండు రకాల ఆభరణాలు, ఎర్రటి బొట్టు నుదుటన తెలంగాణ ఆడపడుచు ఏ విధంగా ఉంటుందో అలానే తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దారు. సబండ వర్ణాల వర్గాల ఆకాంక్షను ప్రతిబింబించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విగ్రహ తయారీలో ప్రత్యేక శ్రద్ధ చూపెట్టారు.

-



**వై.చంద్రకాంత్ గౌడ్**

**9441762105**

# సుదీర్ఘ రాజకీయ అనుభవ శాలి వి.బి.రాజు

వల్లూరి బసవరాజు అంటే చాలా మందికి తెలియక పోవచ్చు కాని, వి.బి.రాజుగానే పాతతరం సీనియర్ నాయకునిగా, సుపరిచితుడే. నెహ్రూ, పటేల్, లాల్ బహదూర్ తదితర కాంగ్రెస్ అగ్రనేతలతో నేరుగా సంబంధాలు కలిగి ఉన్న నేత. అయన ప్రసిద్ధులైన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ప్రాంతంలో నైజాం పాలనకు వ్యతిరేకంగా, ఆంధ్రోద్యమ కారుడు, పత్రిక నిర్వాహకుడు, రచయిత, రాజకీయ నాయకుడు. హేతువాది. ఆయన పలువురు ముఖ్య మంత్రుల ప్రభుత్వాలలో పని చేశాడు. రెండు సార్లు రాజ్యసభ సభ్యులుగా, రాజ్యసభ ప్యానల్ ఛైర్మన్ గా ఉన్నాడు. ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమా వేశాల్లో భారత ప్రతినిధిగా పాల్గొ న్నాడు. గోల్కొండ పత్రికలో పలు రచనలు చేశాడు. డైలీ న్యూస్ పత్రికను స్వీయ సంపాదకత్వంలో వెలువరించాడు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ రూపకర్త. తెలంగాణ సమస్యపై ప్రధాని ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు సూచించ డానికై తెలంగాణ ప్రజాసమితి 1971 జనవరి 3న పధ్నాలుగు మంది సభ్యులతో మియమింప బడిన ఉప సంఘంలో, మర్రి చెన్నారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి, ఎస్.బి. గిరి, మదన్ మోహన్, జి. వెంకటస్వామి, జె. ఈశ్వరీ బాయి తదితరులతో బి.బి.రాజు క్రియా శీలక పాత్ర పోషించాడు. వాస్తవా నికి దశాబ్దాల క్రితం తెలుగువారి చరిత్రను ప్రభావితం చేసిన అగ్ర నేతలలో ఆయన ఒకరు, స్వయం కృషిలో ఒక గొప్ప నాయకుడుగా ఎదిగాడు. ఇంజనీరుగా వృత్తి కొనసాగిస్తూ, హైదరాబాద్ లో కార్మిక ఉద్యమానికి పునాదులు వేశాడు. హైదరాబాద్ విముక్తి పోరాటానికి, ఆంధ్రోద్య మానికి ఆకర్షితుడై, స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకట రంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి వంటి అగ్ర నాయకులతో కలిసి పనిచేశాడు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమయ్యాక పెల్లోడి నాయకత్వాన మొదటి మంత్రివర్గం ఏర్పడినప్పుడు రాజు అందులో స్థానం పొందాడు.



వల్లూరి బసవరాజు 1914లో బాపట్లలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించాడు. 1934లో మద్రాసు గిండిలోని ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొందాడు. చదువు పూర్తయిన తర్వాత 19 యేళ్ల వయసులో హైదరాబాద్ లో ఇంజనీరుగా స్థిరపడ్డాడు. హైదరా బాద్ లో స్థిరపడిన మొదటి ఏడాదే, 1934 లోనే ఖమ్మంలో జరిగిన మూడవ నైజాం రాష్ట్ర ఆంధ్ర మహా సభలలో ఒక సందర్శకునిగా పాల్గొన్నాడు. నిజాం పాలనలో రాజకీయాభిప్రా యాలను వ్యక్తం చేయటానికి గాని, కనీసం సంఘ సంస్కరణలను చర్చించడానికి గాని సంస్థాన ప్రభుత్వం అనుమతి ఇచ్చేవారు కారు. అక్కడ సురవరం ప్రతాప రెడ్డితో ఏర్పడిన సాన్నిహిత్యం వి.బి.రాజుకు తెలంగాణ ప్రజలకు సంబంధించిన కీలకమైన అనేక ముఖ్య విషయాలపై అభిప్రాయాలు ఏర్పరచు కొనటానికి అవకాశం కలిగించింది. 1967లో పెద్దఎత్తున లేచిన తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో వి.బి.రాజు తన మంత్రి పదవి త్యజించాడు. 1970నుండి రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి కార్యదర్శిగా కూడా పని చేశాడు. రాజు 1986 డిసెంబరు తొమ్మిదో తేదీన మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

**9440595494**

## కంచి కామకోటి పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ చైర్మన్



**తిరుమల :** కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామిజీని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ఆదివారం సాయంత్రం తిరుమలలోని కంచి మఠంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామిజీ చైర్మన్ ను ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా టీటీడీ నూతన ధర్మకర్తల మండలి ఇటీవల తీసుకున్న నిర్ణయాలను పీఠాధిపతి అభినందించారు. తిరుమల పవిత్రతను కాపాడే విధంగా, భక్తులకు మేలు చేకూరేలా నిర్ణయాలు తీసుకోవడం ప్రశంసనీయమని తెలిపారు. తిరుమలను మరింత సుందర దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని, వేదవిద్య వ్యాప్తికి కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు.

**లడ్డూ కౌంటర్ లో టీటీడీ అదనపు ఈవో ఆకస్మిక తనిఖీలు**


తిరుమలలోని లడ్డూ కౌంటర్‌లో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా టోకెన్ల స్కానింగ్, లడ్డూల జారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. లడ్డూల రుచి, నాణ్యత పెరగడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు..

### బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి వర్షాలు కురవనున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా బంగాళాఖాతంలో మారో అల్పపీడనం ఏర్పడింది. ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఈక్వటోరియల్ హిందూ మహా సముద్రం మీదుగా ఉన్న ఆవర్తనం ప్రభావంతో శనివారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ మేరకు అల్పపీడనం వాతావరణ శాఖ తెలిపింది. ఇది ఆదివారం (డిసెంబర్ 8) రోజు ముగిసేనాటికి మరింత బలపడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కొనసాగుతూ 11వ తేదీ నాటికి శ్రీలంక తమిళనాడు తీరంలోని నైరుతి బంగాళా ఖాతం సమీపానికి చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తరాంధ్ర, ఉమ్మడి ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణాజిల్లాల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే దీని ప్రభావంతో డిసెంబర్ 11, 12 తేదీల్లో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. డిసెంబర్ 12వ తేదీన ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా పరిణామం చెందే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక ఈ రోజు (ఆదివారం) అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో అల్పపీడనం ప్రభావంతో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

## భూతల స్వర్గాన్ని తలపిస్తున్న లోయలు..



**అమరావతి :** కాశ్మీర్ అందాలను ఎంత సేపు చూసినా తనివి తీరదు. ఆ మనోహరమైన ప్రాంతం అపారమైన కళ్లు వేసుకొని చూసేలా ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. మామూలుగానే అంత బాగుంటుంది అనుకుంటే.. అలాంటిది భారీ స్థాయిలో తెల్లని మంచు కురుస్తుంటే ఇంకెలా ఉంటుందో ఆలోచించండి. ప్రస్తుతం అక్కడ మంచు వర్షం కురుస్తుంది. ఈ సమయంలో ఆ ప్రాంతంలో మనం కూడా ఉంటే ఎంత బాగుండు అని అనుకోనివారు ఉండరేమో కదా. ఆ చల్లని మంచును, ఆ ప్రకృతి అందాలను ఆస్వాదించాలని ఎందుకు ఉండదు చెప్పండి..! ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలోని మచిల్ సెక్టార్‌లో తెల్లవారుజామున నుంచి మంచు వర్షంలా కురుస్తోంది. కాశ్మీర్‌లో ఈ రాత్రి నుంచి వాతావరణం తడిగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మైదాన ప్రాంతాల్లో వర్షాలు, కొండలపై తేలికపాటి నుంచి మోస్తరు మంచు కురుస్తోంది. జమ్మూకాశ్మీర్‌లో రాబోయే రెండు రోజులు తేలికపాటి వర్షాలతో పాటు మంచు ఇదే విధంగా కురుస్తుందని అంచనా వేశారు. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ మైనస్ 4.5 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడింది. ఇది అత్యంత శీతల ప్రదేశం. మరోవైపు జమ్మూకాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో ఉష్ణోగ్రత.. మునుపటి రాత్రి మైనస్ 4.1 డిగ్రీల సెల్సియస్‌తో పోలిస్తే ప్రస్తుతం మెరుగుపడింది. ఇది ఈ సీజన్‌లోనే ఇప్పటివరకు మూడవ అత్యల్పంగా ఉంది. ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారాలో కూడా ఇదే విధమైన రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది. కాశ్మీర్ ముఖ ద్వారమైన ఖాజిగుండ్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 2.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కాగా.. దక్షిణ కాశ్మీర్‌లోని కోకెర్‌నాగ్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 2.2 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది.

## గర్భందాల్చిన యువతి..

### కిడ్నాప్ చేసి చంపి పాతిపెట్టిన యువకులు




**చండీగఢ్:** ఒక యువతి గర్భందాల్చింది. ముగ్గురు యువకులు ఆమెను కిడ్నాప్ చేశారు. గర్భవతి అయిన ఆ యువతిని హత్య చేసి ఆమె మృతదేహాన్ని పాతిపెట్టారు. మిస్సింగ్‌పై దర్యాప్తు చేసిన పోలీసులు మృతురాలి ప్రియుడు, అతడి స్నేహితులను అరెస్ట్ చేశారు. హర్యానాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 21న నంగ్లోయ్ ప్రాంతంలో నివసించే ఏడు నెలల గర్భిణి అయిన 19 ఏళ్ల యువతి అదృశ్యమైంది. కాగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంటి నుంచి పారిపోయే నెపంతో ప్రియుడైన 19 ఏళ్ల సలీమ్ అలియాస్ సంజు, అతడి సహచరులైన 19 ఏళ్ల సోహిత్, పంకజ్ కలిసి గర్భవతి అయిన ఆ యువతిని కిడ్నాప్ చేసినట్లు తెలుసుకున్నారు. ఊపిరాడకుండా చేసి ఆమెను హత్య చేసి రోహ్‌తక్‌లోని మదీనా గ్రామంలో మృతదేహాన్ని పాతిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. మరోవైపు యువతి ప్రియుడు సలీమ్, పంకజ్‌ను పోలీసులు తొలుత అరెస్ట్ చేశారు. పారిపోయిన సోహిత్ అలియాస్ రితిక్ కోసం నెలన్నర రోజులుగా వెతుకుతున్నారు. అయితే రోహ్‌తక్‌లోని సింఘాసన్ బాంక్వెట్ సమీపంలో సోహిత్ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో శుక్రవారం ట్రాప్ చేసి అతడ్ని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# రోజుకో వేషం పూటకో మోసం

## కొంచెం ఏమరపాటుగా ఉన్నా.. కొంప మునిగినట్లే!

**అమరావతి:** సైబర్ క్రైమ్ నేరగాళ్లు రోజురోజుకు యథేచ్ఛగా మోసాలకు పాల్పడుతున్నారు. కొత్త రకం ఎత్తులు వేస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. సైబర్ నేరాలపై పోలీసులు ఎంత అవగాహన కల్పిస్తున్నా బాధితుల సంఖ్య రోజు పెరుగుతూనే ఉంది. బహుమతులు ఓవైపు, మరో వైపు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశలను రేకెత్తిస్తున్నారు. మరోవైపు ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాల డీపీలు ఉపయోగించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. కానీ ఇప్పుడు వారు రూట్ మార్చారు. ఇటీవల డిజిటల్ అరెస్ట్‌ల పేరుతో అమాయక ప్రజలను బెదిరిస్తూ సైబర్ కేటుగాళ్లు సరికొత్త పంథాలో ప్రజలను దోచుకుంటున్నారు. నకిలీ పోలీస్ స్టేషన్లు .. ఫేక్ కోర్టులతోనూ హడల్ ఎంతిస్తున్నారు. కస్టమ్స్‌లో మీ పార్శిళ్లు పట్టుబడిందని.. లేదా అయినవాళ్లు క్రైమ్‌లో ఇరుక్కున్నారని బెదిరిస్తున్నారు. అంతేకాదు మాదకద్రవ్యాలు, ఉగ్రవాద కేసుల్లో విచారిస్తున్నామో ఇలా రోజుకో వేషం, పూటకో మోసంతో నిలువునా ముంచేస్తున్నారు. బాధితులను ఉన్నచోట నుంచి కదలనివ్వరు, ఊపిరి ఆడనివ్వరు. భయపెట్టడం, బెదిరించడమే వారి పెట్టుబడి. పొరపాటున వారికి చిక్కితే ఖాతాలు ఖాళీ చేసి మాయమవుతారు. డిజిటల్ అరెస్ట్ అనే ప్రక్రియే అసలు లేదని ప్రభుత్వాలు చెబుతున్నా.. చాలా మంది మోసపోతున్నారు. కొందరు మాత్రం తెలివిగా ఆలోచించి బయటపడుతున్నారు. ఇప్పుడు తాజాగా విజయవాడకు చెందిన ముగ్గురు వేర్వేరు వ్యక్తులకు డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరింపు ఫోన్‌లు వచ్చాయి. కానీ వారు చాకచక్యంగా వ్యవహరించి బయటపడ్డారు. అది ఎలానో చుడండి.. సైబర్ క్రైమ్ కేటుగాడు విజయవాడకు చెందిన ఓ మహిళకు ఫోన్ చేశాడు. నేను సీబీఐ అధికారిని అంటూ పరిచయం చేసుకున్నాడు. ముంబయి మనీ లాండరింగ్ ముఠాతో మీ అమ్మాయికి సంబంధాలున్నాయని చెప్పాడు. ఆమె పేరు, ఆధార్ నంబర్‌తో సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా లెటర్ హెడ్‌పై కొన్ని సెక్షన్‌లు ఉటంకిస్తూ అరెస్ట్ వారెంట్ చూపించాడు. దీని ప్రకారం 3 నుంచి 7 సంవత్సరాల జైలుశిక్ష, లేక రూ.5 లక్షల జరిమానా లేదా రెండూ విధిస్తామంటూ భయపెట్టాడు.



దీంతో ఆ బాధితురాలికి ముచ్చెమటలు పట్టాయి. అలానే ఓ ఎలక్ట్రికల్ ఏఈకి ఫోన్ చేశారు కేటుగాళ్లు.. మీ అబ్బాయి సైబర్ క్రైమ్ కేసులో చిక్కుకున్నాడని బెదిరించాడు. ఆయన లొంగలేదు .. దీంతో కనీసం రూ.5000లు అయినా పంపండంటూ సైబర్ నేరగాళ్లు బతిమాలుకున్నారు. ఓ ప్రైవేట్ ఉద్యోగికి ఫోన్ చేసి మీ కుమారుడు డ్రగ్స్ కేసులో నిందితుడని భయాందోళనలకు గురిచేశారు. కానీ బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మోసానికి గురికాకుండా బయటపడ్డారు. డిజిటల్ అరెస్ట్ అంటూ వస్తున్న పుకార్లకు భయపడవద్దని పోలీసులు చెప్తున్నారు. పోలీసులమంటూ వీడియో కాల్, లేదా ఫోన్‌కాల్ చేస్తే ఎవరూ భయపడవద్దని పోలీసులు సూచిస్తున్నారు. కాల్ కట్ చేసి, వెంటనే ఫోన్ స్విచాఫ్ చేయాలని చెబుతున్నారు. ఆ తర్వాత సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సమాచారం అందించాలని పోలీసులు పేర్కొంటున్నారు

# వివాహితపై ప్రియుడు కత్తితో దాడి

### అనాథలైన ఇద్దరు చిన్నారులు..

**అమరావతి :** మహిళ ఒకసారి "నో" చెప్పిందంటే.. ముమ్మాటికీ వద్దనే అర్థం అది సంసారమైనా, వివాహేతర సంబంధమైనా, వ్యాపార లావాదేవీలైనా ఒకటే.. ఈ విషయాన్ని సినీ హీరో పవన్ కళ్యాణ్ తన "వకీల్‌సాబ్", అల్లు అర్జున్ "అల వైకుంఠపురంలో" సినిమా మాధ్యమాల ద్వారా బలంగా చెప్పారు. ఇదే విషయాన్ని పెద్దలు, సంఘ సంస్కర్తలు కూడా ఎన్నో మార్లు చెప్పారు.. అయినా.. ఎవరికీ చెవికి ఎక్కడం లేదు.. మహిళల మనోభావాలు, ఇష్టా అయిష్టాలతో సంబంధం లేకుండా శారీరక సుఖమే లక్ష్యంగా మృగంలా మారిన మగాళ్ళు ఆమెపై దాడికి తెగబడుతూనే ఉన్నారు. తమ అహంపై దెబ్బకొట్టారన్న కక్షతో వారి అంతు చూస్తున్నారు. ఫలితం మహిళు ప్రాణాలు పొగొట్టుకుంటుంటే.. మృగంలా ప్రవర్తిస్తున్న కామాంధులు కటకటాలపాలవుతున్నాడు ప్రాంతం ఏదైనా, పరిస్థితులు ఎలాంటివైనా మగువ మనుగడకు ముప్పు తప్పడం లేదు.. ప్రకాశంజిల్లా గిద్దలూరు పట్టణంలోని రజకవీధిలో ఇలాంటి పరిస్థితుల్లోనే దారుణం జరిగింది. కొన్నాళ్ళు సహజీవనం చేసి అది నచ్చక దూరంగా ఉంటున్న ఓ వివాహిత మహిళపై ఆమె ప్రియుడు కత్తితో దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో మహిళ తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రిలో వైద్యం అందిస్తుండగా చికిత్స పొందుతూ ఆ మహిళ మృతి చెందింది. మృతురాలి భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో తన ఇద్దరు బిడ్డలతో ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న ఆమె, ఓ యువకుడి మాటలు నమ్మి సహజీవనం చేసింది. అయితే ఆ యువకుడి పోకడలు నచ్చక ఆమె దూరంగా ఉండటంతో కక్ష కట్టి హత్య చేశాడో ఉన్మాది. మృతురాలికి 6 ఏళ్ళ పాప, 5 ఏళ్ళ బాబు ఉన్నారు. తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, తల్లి హత్యకు గురికావడంతో ఆ ఇద్దరు చిన్నారులు అనాధలుగా మిగిలారు. ఈ దారుణ ఘటన ప్రకాశం జిల్లాలో చోటు చేసుకుంది. ప్రకాశంజిల్లా గిద్దలూరులోని రజకవీధిలో వివాహిత మహిళ సుహాసిని (24) దారుణ హత్యకు గురైంది. వివాహేతర సంబంధం నేపథ్యంలో ప్రియుడే ఆమెను కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా రాచర్లకు చెందిన సుహాసిని (24) అనే వివాహిత మహిళ తన భర్త రెండేళ్ల క్రితం అనారోగ్యంతో



మృతి చెందడంతో ఇద్దరు బిడ్డలతో ఒంటరిగా జీవిస్తోంది. భర్త మరణానంతరం సుహాసిని గిద్దలూరు వచ్చి ఓ రెడీమేడ్ దుస్తుల దుకాణంలో పని చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె స్వగ్రామం రాచర్లకే చెందిన నానీ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. కొన్నాళ్ళు వీరిద్దరూ సహజీవనం చేశారు. అయితే నానీ పోకడలు నచ్చక ఇటీవల సుహాసిని అతడిని దూరం పెట్టింది. తనతో సహజీవనం చేయడం లేదన్న కక్షను పెంచుకున్న నాని, సుహాసినిని హతమార్చాలని కుట్ర పన్నాడు. రెండు రోజుల క్రితం గిద్దలూరులో ఉంటున్న సుహాసిని దగ్గరకు వచ్చాడు. సుహాసినితో మాట్లాడుతూనే తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడి చేశాడు. కత్తితో ఆమె ఛాతీలో పొడిచాడు. తీవ్రగాయంతో సుహాసిని కేకలు వేయడంతో నానీ అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే స్థానికులు ఆమెను గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుహాసిని మృతిచెందింది. ఈ ఘటనపై మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు నాని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రపంచాన్ని పట్టి పీడుస్తున్న

# అవినీతి చీడపీడలు

నేటి ప్రపంచ మానవాళి పలు సవాళ్లు, అసమానతలు, అన్యాయాలు, విషాదాలు, మారణహోమాలు, అపరిమిత అవినీతి చేష్టలు లాంటి సమస్యలతో సతమతం అవుతున్నది. ప్రపంచ యువత అనేక రంగుల కలలు, ఎదగాలనే ఆకాంక్షలతో ముందుకు సాగడానికి ప్రయత్నాలు చేస్తున్న వేళ అవినీతి, లంచగొండితనం లాంటి చెదలు వారిని ఎదుగుదలను/ఉద్యోగ ఉపాధులను/విద్యా అవకాశాలను/నైపుణ్య ప్రదర్శనలను/ వైద్య ఆరోగ్య సంరక్షణను అడ్డుకోవడం, యువతలో అశాంతికి ఆజ్యం పోయడం జరుగుతున్నది. దీనికి తోడుగా అవినీతి చెదలు విస్తరిస్తూ పర్యావరణ విధ్వంసం, ప్రతికూల వాతావరణ మార్పులకు కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్త 1.9 బిలియన్ల యువత అవినీతికి వ్యతిరేకంగా ప్రమాణం చేసి, బలీయ శక్తిగా ఎదిగి, నైతికతకు పట్టం కట్టి, అక్రమాల కట్టడికి నడుం బిగిస్తేనే ఉజ్వల భవిత దర్శనమిస్తుందని తెలుసు కోవాలి. ప్రపంచ యువత నైతిక ప్రవర్తన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తూ అవినీతి నిర్మూలనకు పూనుకోవాలని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రపంచమే ఒక యుద్ధ క్షేత్రంగా మారి మానవత్వం మసకబారుతుందని గుర్తుంచుకోవాలి.

**అవినీతి నిర్మూలన యజ్ఞంలో ప్రపంచ యువత ఏకం కావాలి:**

ఆధునిక పౌర సమాజంలో వేళ్లూనుకుపోయిన అవినీతి చెదలు, లంచాల పీడలను పెకిలించడానికి యువశక్తి మాత్రమే చొరవ చూపాలి. యువతలో అవినీతి నిర్మూలన పోరాటాగ్నిని రగల్చడానికి ఐరాస నేతృత్వంలో 2004 నుంచి ప్రతి ఏట 09 డిసెంబర్ రోజున ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం(ఇంటర్నేషనల్ ఆంటీ-కరప్షన్ డే)" పాటించుట జరుగుతోంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం-2024 థీమ్‌గా "అవినీతి నిర్మూలనకు యువతను ఏకం చేయడం: రేపటి సమాజ నైతిక ప్రవర్తనకు పునాదులు వేయడం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. అవినీతి నిర్మూలనకు యువ యోధుల్లో నైతిక ప్రవర్తన, నీతివంతమైన సమాజ స్థాపన, లంచగొండి గుణాలను పాతరేయడం, నీతి నిజాయితీల ప్రాధాన్యాన్ని పలు వేదికల్లో చర్చించడం, అక్రమార్కుల భరతం పట్టడం, లంచావతారులను అవినీతి నిరోధక శాఖ ద్వారా పట్టించడం, నీతిమంతులను సన్మానించడం, పారదర్శక పాలన ప్రయోజనాలను అవగాహన పర్చడం, అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది హాష్‌ట్యాగ్‌గా 'యునైటెడ్‌అగెనిస్ట్‌కరప్షన్' అనే నినాదాన్ని తీసుకున్నారు.

**భారత్‌లో పెచ్చరిల్లుతున్న అవినీతి చీడపీడలు:**

భారత్‌లో అవినీతి, లంచగొండితనం నిత్య నినాదంగా, సర్వవ్యాప్తం అయ్యింది. వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు, సర్పంచ్ నుంచి కేంద్ర మంత్రి వరకు ఎవ్వరి చరిత్ర చూసినా అవినీతి, అక్రమార్జనల కంపు కొడుతున్నది. లంచం ఇవ్వనిదే చిన్న చీమైనా కుట్టడం లేదు. అవినీతి చేయని అధికారి కనిపించడం అసాధ్యంగా తోస్తున్నది. నిత్యం అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో అవినీతి తిమింగలాలు పడుతూనే ఉన్నాయి. అనివీతి నిర్మూలనకు చేసిన చట్టాలకు లంచాల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. మన దేశంలో అవినీతి నిర్మూలన చట్టం-1988, భారతీయ న్యాయ సన్‌హిత-2023, లోక్‌పాల్, లోకాయుక్త, విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ ఆక్ట్-2014, సివిసీ, సిబిఐ, రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ లాంటివి భారత్‌లో అమలు అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలిచే సూచికలను 'ట్రాన్స్‌ఫరెన్సీ ఇంటర్నేషనల్' అధ్యయనం చేసి వివిధ దేశాల జాబితాను తయారు చేస్తున్నది. 2023లో విడుదలైన "గ్లోబల్ కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల జాబితాలో భారత్‌కు 93వ స్థానం దక్కింది. ప్రపంచవ్యాప్తంగా అవినీతిని అంతం చేయడానికి యువతను ఏకం చేస్తూ శక్తివంతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం ప్రకటించడం, చట్టాల అమలు, ప్రభుత్వ పని తీరును మెరుగు పరచడం లాంటి చర్యలు నిరంతరం ఉద్యమంగా కొనసాగాలి. ప్రతి ఒక్కరు "అవినీతికి నో" చెప్పాలి. అవినీతి, అక్రమార్జన, అధికార దుర్వినియోగం, మోసాలు, లంచాలు లాంటి దురాలోచనలు ప్కపంచాభివృద్ధికి ప్రతిబంధకాలని తెలుసు కోవాలి. అవినీతి శృంఖలాలను ఛేదిద్దాం, అక్రమార్జన పరుల భరతం పడదాం, నైతిక ప్రవర్తన ఆయుధాలను సిద్ధం చేద్దాం. మనందరం ఏకమైతే, లంచగొండితనం తోక ముడుస్తుంది. అవినీతి ఆలోచన మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు, దేశభక్తి గొడ్డలితో అవినీతి విష వృక్షాన్ని నిర్దయగా నరికేద్దాం. అవినీతి అంతమే యువత నినాదం కావాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

## మల్లన్న ఆలయానికి పెరిగిన భక్తుల రద్దీ..



**శ్రీశైలం:** నంద్యాల జిల్లా శ్రీశైలంలో ముక్కంటి మల్లన్న ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఈ రోజు ఆదివారం కావడంతో క్షేత్రంలో భక్తులు రద్దీ పెరిగింది. క్షేత్రమంత భక్తజనంతో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారాలలో అలంకార దర్శనానికి మాత్రమే అధికారులు అనుమతిస్తున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనార్థమై భక్తులు క్యూలైన్లు, దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతుంది. మరో పక్క భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో శ్రీనివాస రావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనార్థమై క్యూలైన్లు, కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం, పాలు, బిస్కెట్స్ మంచి నీరు అందిస్తున్నామని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

## వర్రా రవీంద్రారెడ్డి కేసు..

### వైఎస్ అవినాష్ రెడ్డి పీఏకు పోలీసుల నోటీసులు



**అమరావతి :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టుల విషయంలో వైసీపీకి చెందిన వర్రా రవీంద్రారెడ్డి అరెస్టైన సంగతి తెలిసింది. వర్రా రవీంద్రారెడ్డి కేసులో విచారణకు హాజరు కావాలంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం కడప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మరోవైపు బండి రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ ఏపీ హైకోర్టులో విచారణలో ఉంది. డిసెంబర్ 12వ తేదీన విచారణకు రానుంది. అయితే అప్పటి వరకూ బండి రాఘవరెడ్డిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఏపీ హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న బండి రాఘవరెడ్డి.. ఆదివారం పులివెందులలో ప్రత్యక్షమయ్యారు. దీంతో పులివెందుల పోలీసులు బండి రాఘవరెడ్డి ఇంటికి వెళ్లారు. విచారణకు రావాలని కోరారు. అయితే నోటీసులు ఉంటే తప్ప విచారణకు రానని బండి రాఘవరెడ్డి చెప్పినట్లు తెలిసింది. మౌఖికంగా పిలిస్తే రానని.. నోటీసులు ఉంటేనే వస్తానంటూ స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో పులివెందుల పోలీసులు బండి రాఘవరెడ్డికి నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం కడపలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు రావాలని ఆదేశించారు. మరోవైపు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, వంగలపూడి అనిత, వైఎస్ షర్మిల వంటి విపక్ష నేతలపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారంటూ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డిపై కేసు నమోదైంది. పులివెందుల నియోజకవర్గానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం అతను కడప జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇదే కేసులో వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డి కూడా నిందితుడిగా ఉన్నారు. దీంతో విచారణ కోసం పోలీసులు బండి రాఘవరెడ్డికి నోటీసులు ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది : వైఎస్ జగన్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌పై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రతి స్కూల్లో జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశాల పేరు మార్చి, ఆ సమావేశాలు ఏదో ఇప్పుడే జరుగుతున్నట్టుగా.. హంగామా చేస్తున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. పేరెంట్స్ మీటింగ్‌ను చంద్రబాబు ప్రచార వేదికలుగా మార్చుకున్నారన్న వైఎస్ జగన్.. కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యావ్యవస్థకు ఏం చేశామనే దానిపై వివరాలు వెల్లడిస్తూనే.. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను దెబ్బతీస్తోందంటూ వైఎస్ జగన్ ఆరోపించారు. వైసీపీ హయాంలో తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలను నాశనం చేస్తూ.. అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాసి, వారిని దగా చేశారని వైఎస్ జగన్ మండిపడ్డారు. పాఠశాలల్లో సహజంగా జరిగే పేరెంట్స్ సమావేశాలపై పబ్లిసిటీ చేయించుకుంటున్నారని.. వైసీపీ హయాంలో 15,715 పాఠశాల్లో మొదటి విడత, 22,344 పాఠశాలల్లో మలివిడత నాడు-నేడు పనులన్నీ తల్లిదండ్రుల కమిటీల భాగస్వామ్యంతోనే జరిగాయని వైఎస్ జగన్ గుర్తు చేశారు. పిల్లలందరికీ ఇంగ్లిష్ మీడియంలో బోధన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా పేరెంట్స్ కమిటీలు ఆమోదించి తీర్మానాలు చేశాయన్నారు. ఆ పేరెంట్స్ కమిటీ సమావేశాలకు కూటమి సర్కారు కొత్త టైటిల్స్ పెట్టి, తామేదో కొత్తగా చేస్తున్నామనే భ్రమ కల్పించడానికి ప్రయత్నిస్తోందని వైఎస్ జగన్ విమర్శించారు. చివరకు పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతలనుంచి చందాలు, సామగ్రిని తీసుకో వాలని ఉత్తర్వులు కూడా జారీ చేయడం దారుణమని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇంట్లోని ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామంటూ ఊరూరా డప్పుకొట్టారని.. అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇప్పటివరకూ ఒక్కపైసా ఇవ్వలేదని జగన్ విమర్శించారు. వైసీపీ హయాంలో అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని కూడా ఆపేశారని.. బడ్జెట్లో నిధులు కూడా కేటాయించలేదని జగన్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. తల్లికి వందనం డబ్బులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్‌కళ్యాణ్, విద్యాశాఖమంత్రిగా లోకేష్ అసలు దీని గురించి ఎందుకు మాట్లాడలేదంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ఒక్కమాట కూడా మాట్లాడటం లేదంటే తల్లిదండ్రులకు సున్నం పెడుతున్నట్టే కదా అంటూ సెటైర్లు వేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంపైనా వైఎస్ జగన్ విమర్శలు చేశారు. డొక్కా సీతమ్మ అనే మహా తల్లి పేరుపెట్టి స్కూళ్లలో, హాస్టళ్లలో విద్యార్థుల డొక్కమాడుస్తున్నారంటూ మండిపడ్డారు. ఆయాలకు జీతాలు కూడా ఇవ్వడం లేదని.. విద్యార్థులు అపరిశుభ్రమైన ఆహారం తిని ఆరోగ్యంపాడై ఆస్పత్రుల్లో చేరుతున్నారని ఆరోపించారు. విద్యాదీవెన, వసతి దీవెనలకు ఈ జనవరి వస్తే నాలుగు త్రైమాసికాలుగా ఎలాంటి చెల్లింపులు లేవని.. వీటికి ఏకంగా రూ.3,900 కోట్లు బకాయిలుగా పెట్టారని మండిపడ్డారు. ఇన్ని చేసి ఈ రోజు పిల్లలను ఉద్ధరిస్తున్నట్టుగా డ్రామాలు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ సుదీర్ఘ ట్వీట్ చేశారు,

# అయ్యప్ప భక్తులకు అన్నదానం



**ఆళ్లపల్లి డిసెంబర్ 8 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని రామాలయంలో స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త అబ్బు నాగేశ్వరరావు,జానకమ్మ దంపతులు కుమార్తె అనూష ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ పెద్దలు నరేడ్ల వెంకన్న, శ్రీనివాస్, ముత్యమాచారి, నరేడ్ల ప్రవీణ్, కృష్ణ, బూరుగడ్డ రాములు, సిరినోముల శ్రీనివాస్, సతీష్,రామకృష్ణ,గురు స్వాములు పానిగంటి వెంకటేశ్వర్లు, సదానందచారి, యుగేందర్, వెంకన్న, బాలరాజు. స్వాములు నవీన్, లింగయ్య, రంజిత్, ప్రశాంత్, సాయిరాజ్, వినోద్, సురేష్, వై సాయి, మల్లేష్,హరీష్, కార్తీక్, చందు, సతీష్, శ్రీను, దుర్గేష్, ఉప్పలయ్య, సాగర్, విక్రమ్, వెంకటేశ్వర్లు, మనికంట, సంపత్,శ్రీను, కాంతు, సురేష్, మహేష్, సాంబయ్య, నరేష్, బన్నీ, రాము, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్యను కలిసిన ప్రధానోపాధ్యాయుడు పాషా



**ఆళ్లపల్లి డిసెంబర్ 8 నినాదం న్యూస్ :** పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్యను ఆదివారం తన స్వగ్రామంలో తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కోఆర్డినేటర్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహమ్మద్ పాషా ఆళ్లపల్లి మండలం జాకారం పాఠశాలలో దేవత వృక్షాలను నాటేందుకు రావాలని వారిని ఆహ్వానించారు. అనంతరం రామయ్య దంపతులను శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికులు ప్రకాష్, సందీప్, శ్రీనివాస్, సైదులు, కిరణ్, రూహిద్, తదితరులు పాల్గొన్నారు.

# అరుంధ పార్థివ దేహానికి నివాళులర్పించిన జ్యోతి భీమ్ భరత్



**చేవెళ్ళ, డిసెంబర్8 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పెట్ మండలం గేట్ వనంపల్లి గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుంధ ఆదివారం ఉదయం మరణించగా,విషయం తెలుకున్న రంగారెడ్డీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పామేన భీమ్ భరత్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ పుష్పమ్మ మండల అధ్యక్షులు వెంకటయ్య , నవాబ్ పేట్ మహిళా మండలి అధ్యక్షురాలు ప్రభావతి శంకర్పల్లి మహిళా మండల అధ్యక్షురాలు నాగమణి సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్ , గేట్వనం పల్లి నాయకులు ప్రసాద్, పరిసర గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలం
- మధిర డివిజన్ మహాసభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని




**మధిర రూరల్, డిసెంబర్ 8 (నినాదం న్యూస్):** రైతులందరికీ ఉత్తుత్తి రుణమాఫీ కాకుండా.. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా మధిర మండలం మల్లారం గ్రామంలో సీపీఎం మధిర డివిజన్ మహాసభ జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికలకు ముందు అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా మాయమాటలతో కాలం గడుపుతున్నదని ఆరోపించారు. ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని, పేద, మధ్యతరగతి, కర్షకుల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సీపీఎం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మధిర డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ కార్యదర్శిగా ఎర్రుపాలెంకు చెంది మడుపల్లి గోపాలరావు ఎన్నికయ్యారు. సమావేశంలో పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు



**మోర్తాడ్, డిసెంబర్ 8 (నినాదం న్యూస్):** కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్, ఇనాయత్‌నగర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. ఇనాయత్ నగర్‌లో ఇద్దరికి మాజీసర్పంచ్ గంగాధర్ అందజేశారు. హాసాకొత్తూర్‌లో అదే గ్రామానికి చెందిన లక్ష్మికి రూ.11వేలు, సుప్రియకు రూ.16,500, ధర్మయ్యకు రూ.10,500, గణేశ్‌కు రూ.19వేలు, కమలకు రూ.18వేలు, నందితకు రూ.6వేలు, ప్రీతికి రూ.6500, రాజుకు రూ.8500, రాజన్నకు రూ.11500, ముత్తెమ్మకు రూ.14500, వనితకు రూ.9500, శోభకు రూ.10వేలు, ప్రభాకర్‌కు రూ.30వేలు, గంగారాంకు రూ.13500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తెడ్డు కిరీటి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, నోముల నరేందర్, గడ్డం శ్రీధర్, కోటగిరి వెంకటేశ్, కట్ట చిరంజీవి, గడ్డం భూమన్న, బంగ్లా ప్రవీణ్, జంగం మహేశ్ పాల్గొన్నారు.

## బియ్యం లేవు.. ఖాళీగా దర్శనమిస్తున్న

# సివిల్ సప్లయ్ గోదాములు

- భద్రాద్రి జిల్లాకు కావాల్సింది ప్రతి నెలా 43,638 టన్నులు
- రేషన్ డీలర్లకు ఈ నెల ఇప్పటివరకు 3 వేల టన్నులే సరఫరా
- నెలనెలా పరిస్థితి దిగజారుతున్న వైనం
- మిల్లర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న అధికారులు
- సకాలంలో బియ్యం అందక నిరుపేదల అవస్థలు

**రేషన్ లబ్ధిదారులకు త్వరలో సన్నబియ్యం ఇస్తామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ ప్రస్తుతం దొడ్డు బియ్యం ఇచ్చేందుకే ముక్కుతున్నది. ప్రతి నెలా 1వ తేదీ నాటికే డీలర్లకు బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా.. డిసెంబర్ నెల ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా 10 శాతం కూడా చేయలేకపోయింది. బియ్యం స్టాక్ లేక ఎస్ఎఫ్‌సీ, ఎంఎల్ఎస్ గోదాములు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా 43,638 మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉండగా.. ఇప్పటివరకు కేవలం 3 వేల టన్నుల లోపు మాత్రమే డీలర్లకు చేరాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు మిల్లుల చుట్టూ తిరుగుతూ బియ్యం కోసం బతిమిలాడుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. ఏదేమైనా ప్రతినెలా సకాలంలో రేషన్ బియ్యం అందక నిరుపేదలు మాత్రం తీవ్ర అవస్థలు పడుతున్నారు...**

**అశ్వారావుపేట, డిసెంబర్ 8 నినాదం న్యూస్ :** నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యానికి కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రేషన్ దుకాణాలకు సరఫరా చేయాల్సిన గడువు ముగిసినా పూర్తిస్థాయిలో బియ్యం డీలర్లకు చేరడం లేదు. సర్కార్ గోదాములు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రతి నెలా 20వ తేదీ నుంచి నెలాఖరు వరకు డీలర్లకు నిర్దేశిత బియ్యం సరఫరా పూర్తి చేయాల్సి ఉంటుంది. కానీ.. ప్రతి నెలా బియ్యం సరఫరాలో లక్ష్యం చేరుకోలేక అధికారులు మిల్లర్ల చుట్టూ ప్రదక్షిణలు చేసుకుంటూ బతిమిలాడుకుంటున్నారు. గత నెల కంటే ఈ డిసెంబర్ నెల బియ్యం సరఫరాలో మరింత దుర్భర పరిస్థితులు నెలకొన్నాయంటూ పౌర సరఫరాల శాఖపై డీలర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గడిచిన పదేళ్లలో ఇటువంటి క్లిష్ట పరిస్థితులను ఎప్పుడూ చూడలేదంటూ అసహనం వెలిబుచ్చుతున్నారు.

ప్రతి నెలా 1వ తేదీ నుంచి ప్రారంభించి 15వ తేదీ నాటికి లబ్ధిదారులకు పంపిణీ పూర్తి చేయాల్సి ఉంది. అయితే సరిపడా బియ్యం అందక పంపిణీని నిర్ణీత గడువులోగా ఎలా పూర్తిచేయాలో అర్థంకాక డీలర్లు సతమతమవుతున్నారు. గత మూడు నెలలుగా బియ్యం లేక గోదాములు నిండుకుంటున్నాయని వాపోతున్నారు. సాధారణంగా ప్రతి నెలా పౌర సరఫరాల శాఖాధికారులు 23వ తేదీ నుంచి నెలాఖరు వరకు గోదాముల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు, అక్కడ ఉండి రేషన్ డీలర్లకు సరఫరా చేస్తారు. ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వరకు రేషన్ డీలర్లు లబ్ధిదారులు బియ్యం పంపిణీ చేస్తారు. డీలర్ల వద్ద ఉండే ఈ-పాస్ మిషన్లు కూడా 15వ తేదీ సాయంత్రం ఆన్‌లైన్ ఆఫ్ అయిపోతుంది. అయితే గత నెలలో కూడా 15వ తేదీ వరకు బియ్యం సరఫరా చేయడంతో డీలర్లు నెలాఖరు వరకు బియ్యం పంపిణీ చేశారు. ఇందుకు ఈ-పాస్ మిషన్లను



అధికారులు అందుబాటులో ఉంచారు.

**43,638 మెట్రిక్ టన్నులు అవసరం..**

జిల్లాలో నిరుపేదలకు పంపిణీ చేయడానికి డిసెంబర్ నెలకు మొత్తం 43,638.27 మెట్రిక్ టన్నుల బియ్యం డీలర్లకు సరఫరా కావాల్సి ఉంది. జిల్లాలో మొత్తం 443 రేషన్ దుకాణాల పరిధిలో 2,93,268 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో అంత్యోదయ 21,149, అన్నపూర్ణ 3, ఫుడ్ సెక్యూరిటీ 2,72,116 కార్డులు ఉన్నాయి. వీటికి అవసరమైన 43,638.27 మెట్రిక్ టన్నుల బియ్యం డీలర్లకు అందలేదు. ఇప్పటివరకు ఈ నెల కేవలం 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే అందాయి. వీటితోనే లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు. మిగతా బియ్యం కోసం ఎదురుచూస్తున్నారు. అధికారులు మాత్రం ఇతర జిల్లాల నుంచి బియ్యం దిగుమతి చేసుకోవడానికి దృష్టి సారిస్తూనే మరోవైపు మిల్లర్ల చుట్టూ తిరుగుతూ బతిమిలాడుకుంటున్నారు. గత కేసీఆర్ సర్కార్ హయాంలో ఇటువంటి పరిస్థితులను ఎప్పుడూ చూడలేదంటూ అధికారులు, డీలర్లు చెబుతున్నారు.

**ముందుచూపు లేకనే..**

రేవంత్‌రెడ్డి సర్కార్ అసమర్థత, ముందుచూపు లేమి కారణంగానే గోదాములు ఖాళీ అయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత పదేళ్లలో కేసీఆర్ సర్కార్ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించి వాటిని సీఎంఆర్ కోసం మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించి నిర్దేశిత సమయంలో బియ్యం తీసుకుని గోదాముల్లో నిల్వ చేసింది. ప్రతి నెలా డీలర్లకు నిర్ణీత గడువులోగా బియ్యం సరఫరా చేసి లబ్ధిదారులకు అందించడంలో ఎటువంటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం రేషన్ బియ్యం సేకరణ కష్టంగా మారింది. పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు మిల్లుల చుట్టూ తిరుగుతున్నారు. బియ్యం కోసం మిల్లర్ల పట్ల కొంత కఠినంగా కూడా వ్యవహరిస్తున్నారనే వాదనలు ఉన్నాయి. ఈ పరిస్థితులు ఇంకెన్ని నెలలు ఉంటుందోనని డీలర్లు ఆందోళన చెందుతున్నారు.

**బియ్యం రాలేదు..**


దమ్మపేట జీసీసీ పరిధిలో మొత్తం 50 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఎంఎల్ఎస్ పాయింట్‌లో బియ్యం నిల్వలు లేవు. రోజూవారీగా ఇతర జిల్లాల నుంచి వస్తున్న బియ్యంను డీలర్లకు సరఫరా చేస్తున్నాం. ఇప్పటివరకు 500 మెట్రిక్ టన్నుల బియ్యంకు గాను 200 టన్నులకు పైగా డీలర్లకు అందించాం. మిగతా బియ్యం వచ్చిన వెంటనే సరఫరా చేస్తాం.

**హమాలీల సమస్య ఉంది..**

ఇతర జిల్లాల్లో హమాలీల సమస్య కారణంగా బియ్యం సకాలంలో అందలేదు. జిల్లాలో ఇప్పటికే 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 443 మంది రేషన్ డీలర్లకు సరఫరా చేశాం. స్థానికంగా బియ్యం అందుబాటులో లేక ఇతర జిల్లాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. లబ్ధిదారులకు ఎటువంటి సమస్య లేకుండా బియ్యం పంపిణీ చేస్తాం.

# ఫేక్ డాక్యుమెంట్‌తో 5 ఎకరాల భూమి మాయం

- అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం
- అధికార పార్టీ నాయకుని హస్తముందన్న భూ బాధితుడు
- ఫిర్యాదు చేసినా పట్టించుకో చేవెళ్ల పోలీసులు
- న్యాయం చేయాలంటూ మీడియా ముందు వేడుకోలు



**చేవెళ్ల డిసెంబర్08 (నినాదం న్యూస్) :** నకిలీ పత్రాలను సృష్టించి 5 ఎకరాల భూమిని మాయం చేసిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రభుత్వాలు ఎన్నో రెవెన్యూ చట్టాలను తీసుకొచ్చిన ఏదో ఒకచోట తప్పుడు పత్రాలు సృష్టించి ఫేక్ రిజిస్ట్రేషన్ జరుగుతూనే ఉన్నాయి.

వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల అంతరం గ్రామ రెవెన్యూ పరిధిలోని 172 సర్వే నెంబర్ లో గల 5 ఎకరాల భూమిని హైదరాబాద్ కు చెందిన ది వి పున్నయ్య శర్మ %o/శ్రీ% రమణ రావు 2006 సంవత్సరంలో డాక్యుమెంట్ నెంబర్ (183/ 06 ) 5 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. అప్పటినుంచి పట్టాదారుడు డివి పున్నయ్య శర్మ కొంత కాలం విదేశాలకు వెళ్ళాడు.

**కొద్ది రోజుల క్రితం వచ్చి చూస్తే, భూమి కబ్జా..**

కొద్ది రోజుల క్రితం స్వదేశానికి తిరిగి వచ్చి తన భూమిని చూద్దా మని బంధుమిత్రులతో కలిసి అంతారం గ్రామంలో ఉన్న తన భూమి వద్దకు వచ్చారు.తన పొలంలో కొంత భాగం పొలం వేరే వాళ్ళు కబ్జా చేసుకుని ఉండగా, మారకొంత భాగం మైరాన్ ఫిష్ ఫుడ్ కంపెనీ సంబంధించిన ఫ్యాక్టరీ చూసిఆశ్చర్యపోయారు.

**అసలు ఇలా ఎందుకు జరిగింది..**


అసలు ఏం జరిగిందని ధరణిలో ఈసీలు పానీలు చూడగా డివి పున్నయ్య శర్మకు బదులుగా.. అందులో అలంపల్లి మహేందర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి పేరు మీదకు తన భూమి బదిలీ అవ్వడాన్ని చూసి అవాక్ అయ్యారు.. 2019 సంవత్సరంలో రామగళ్ళ రాజు అనే వ్యక్తి, అసలు పట్టదారుని పేరు డివి పున్నయ్య శర్మ కు బదులుగా, అలియాస్ రామగల రాజు అని తప్పుడు పత్రాలను సృష్టించి అప్పటి సబ్ రిజిస్టార్ సహాయంతో ఆలంపల్లి మహేందర్ రెడ్డి అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ అయిందని గుర్తించాడు. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి సహకారంతో తన వద్ద డ్రైవర్గా పనిచెసే రామగల రాజు, తండ్రి జంగయ్య, పేరు మీద నకిలీ పత్రాలను సృష్టించి, తన అన్న కొడుకు అలంపల్లి మహేందర్ రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు సహకరించినట్లు తెలుసుకున్నారు. ఈనెల 2వ తేదీన చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫేకు డాక్యుమెంట్లను సృష్టించిన రామగల రాజు,అలంపల్లి మహేందర్ రెడ్డి, సాక్షులు రాధాకృష్ణ రావు అనంతరాములు తన భూమిని కాల్ చేసినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో శనివారం మీడియా సమావేశం నిర్వహించి తనకు న్యాయం చేయాలంటూ తమ గోడును మీడియాకు వివరించాడు. పోలీసులను వివరణ కోరగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల వలలో విశ్రాంత ఉద్యోగి

**- రూ.15 లక్షల సొమ్ము సమర్పణ**



**వైరా టౌన్, డిసెంబర్ 8 నినాదం న్యూస్ :** ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని ఓ విశ్రాంత ఉద్యోగి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నారు. రూ.15 లక్షల సొమ్మును తన చేజేతులా తన బ్యాంకు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ చేశారు. ఆ తర్వాత బంధువులకు తెలియడంతో వెంటనే బాధితుడితో కలిసి వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. వైరా మున్సిపాలిటీలోని 13వ వార్డు పరిధిలో నివాసముంటున్న విశ్రాంత ఉద్యోగి ఊటుకూరి నర్సింహారావు ఉమ్మడి వరంగల్ జిల్లా కమలాపురంలోని ఓ పేపర్‌బోర్డ్‌లో ఉద్యోగిగా పనిచేసి రిటైర్డ్ అయ్యి వైరాలో ఉంటున్నారు. ఆయనకు మధ్యాహ్నం వాట్సప్ ఫోన్ కాల్ వచ్చింది. తాము ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీరు ఐదు విమాన టికెట్లు బుక్ చేసుకున్నారని, ఎక్కడికి వెళ్తున్నారని ప్రశ్నించారు. తాను ఎలాంటి విమాన టికెట్లు బుక్ చేసుకోలేదని నర్సింహారావు సమాధానమివ్వడంతో ఈ విషయం ఏదో తేడాగా ఉందని సీబీఐకి ఫిర్యాదు అందిందని వాట్సప్ కాల్ చేసిన సదరు వ్యక్తి బెదిరించాడు. ఆ వెంటనే వీడియో కాల్‌లోకి వచ్చిన మరో ముగ్గురు కలిసి నర్సింహారావుతో మాట్లాడి బెదిరింపులకు పాల్పడ్డారు. వీడియో కాల్‌లో ఉన్న అగంతకులు నర్సింహారావుకు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నర్సింహారావు మాత్రం అగంతకులకు కనిపించారు. మీ దగ్గర హవాలా డబ్బు ఉందని, మీరు మోసంతోనే హవాలా వ్యాపారం చేస్తున్నారని, సుప్రీంకోర్టు నుంచి ఆ మేరకు సమన్లు వచ్చాయని, మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి ఉంటుందని బెదిరించారు. మిమ్మల్ని అరెస్ట్ చేయకుండా విచారించాలంటే సుప్రీంకోర్టు సమన్ల మేరకు రూ.15 లక్షలను సుప్రీంకోర్టు ఆడిట్ విభాగానికి జమ చేయాలని ఆదేశించారు. ఈ విషయాన్ని మీ బంధువులు, స్నేహితులు, పోలీసులు, ఇతరులకు ఎవరికైనా చెబితే వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించడంతో నర్సింహారావు భయకంపితులయ్యారు. శుక్రవారం మాదిరిగానే శనివారం కూడా సైబర్ నేరగాళ్ళు నర్సింహారావుకు ఇదే విధంగా వీడియోకాల్ చేసి బెదిరించారు. కోల్‌కతాలోని బంధన్ బ్యాంకులోని రామా ఎంటర్‌ప్రైజస్ ఖాతాలో రూ.15 లక్షలు జమ చేయాలని, లేనట్లయితే వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. దీంతో బయపడిన నర్సింహారావు శనివారం మధ్యాహ్నం వైరాలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో ఉన్న తన ఖాతా నుంచి సైబర్ కేటుగాళ్లు ఆదేశించిన ఖాతా నెంబర్‌కు రూ.15 లక్షలు బదిలీ చేశారు. మళ్లీ మరో రూ.5 లక్షలు బదిలీ చేయాలని సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు దిగారు. ఆ తర్వాత కొంతసేపటికి తమ ఇంటికి వచ్చిన బంధువులకు నర్సింహారావు భయంతో వణికిపోతూ ఈ విషయాన్ని తెలిపారు. వెంటనే బంధువులు నర్సింహారావుకు ధైర్యం చెప్పి వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. వైరా పోలీసులు కేసు నమోదు చేసి రాష్ట్ర సైబర్ క్రైం విభాగానికి బదిలీ చేశారు.



## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- శంకర్‌పల్లి లో నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించిన అసెంబ్లీ ఇన్‌చార్జి భీమ్ భరత్



**చేవెళ్ళ డిసెంబర్ 08 (నినాదం న్యూస్) :** వియోగదారులకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లీ పట్టణం లో మల్లా రెడ్డి నూతన మణికంఠ రెడ్ బకెట్ రెస్టారెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ స్థానిక నాయకులతో కలిసి నూతన రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతూ నూతన రెస్టారెంట్ ను వారి ప్రారంభించిన వారి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి , కృష్ణ రెడ్డి , ఎం డీ ఏజస్ , పట్టణ అధ్యక్షులు ప్రశాంత్ ,చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి , సమీ , ముదిరాజ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ , జన్వాడ మైసయ్య, సుధాకర్ , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలు.. బీఆర్ఎస్ పోరాట ఫలమే: నామా



**ఖమ్మం, డిసెంబర్ 8 నినాదం న్యూస్ :** తెలంగాణకు కేంద్రం ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు చేయడం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. తెలంగాణకు 21 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని తాము కోరితే కేంద్రం ఏడు నవోదయ విద్యాలయాలను మాత్రమే మంజూరు చేసిందని అన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక పాలనా సౌలభ్యం కోసం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నూతనంగా ఏర్పడిన జిల్లాలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటుచేయాలన్న అంశాన్ని 17వ లోక్‌సభలో తాను అనేకమార్లు ప్రస్తావించినట్లు చెప్పారు. కేంద్రమంత్రులకు లేఖలు రాశానని, పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చించానని, ప్రశ్నలు లేవనెత్తానని, పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఎంపీలం నిరసనకు దిగామని గుర్తుచేశారు. తమ పోరాట ఫలంగానే తెలంగాణకు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏడు నవోదయవిద్యాలయాలను మంజూరు చేసిందని పేర్కొన్నారు.

## నర్సంపేట చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండెక్స్ టాగ్ గుర్తింపు

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది వెల్లడి



**నర్సంపేట, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):** వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండెక్స్ టాగ్ గుర్తింపు లభించడం గర్వించదగ్గ విషయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పెద్ది మాట్లాడుతూ జియో టాగ్ గుర్తింపు కోసం 2019 లో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం లో నర్సంపేట రూరల్, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాట మిర్చిని రైతులు పండిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రం నుంచి జిఐ టాగ్ సాధించిన 18 వ ఉత్పత్తిగా నర్సంపేట మిర్చి నిలిచిందన్నారు.నియోజకవర్గం లో 32 వేల మంది రైతులను 89 ఎఫ్ పి ఓ ల ద్వారా ఏకం చేశామన్నారు.చపాట మిరపకు జిఐ ట్యాగింగ్ కోసం దుగ్గొండి మండలం తిమ్మంపేట 2019 లో ఏర్పాటు చేసిన మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా( ఐపీఓ) ఇండియన్ పేటెంట్ ఆఫీస్ వారు తాజాగా ఆమోదించడం సంతోషకరమన్నారు. నర్సంపేట ప్రాంత చపాట రైతుకి, గుర్తింపు రావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని పెద్ది డిమాండ్ చేశారు.

## హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ) :** నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి లో హర్టికల్చర్ రిసెర్చ్ సెంటర్" (ఉద్యానవన పంటల పరిశోధనా కేంద్రం) మంజూరు చేసి సంవత్సరం పూర్తయి అభివృద్ధికి ఒక్క అడుగుకు ముందుకు పడలేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం హార్టీ కల్చర్ సెంటర్ స్థలాన్ని పెద్ది పరిశీలించారు. ఈ సందర్బంగా పెద్ది మాట్లాడుతూ జీవో.నెం.31 విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలోని 58 సర్వేలో సెంటర్ ఏర్పాటును సిద్ధంచేసిన...ఎందుకు నిర్లక్షం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేకు అభివృద్ధి పైన విజన్ లేదు అవగాహన లేదని విమర్శించారు.ఐదేండ్ల కృషి ఫలితమే నేడు నర్సంపేటలో "ఉద్యానవన పంటల పరిశోదనా కేంద్రం ఇచ్చిందని పేర్కొన్నారు. మిర్చీతో పాటు, పసుపు, కాయగూరలు, మామిడి, జామ, నిమ్మ, అరటి, అంగూర, ద్రాక్ష వంటి పండ్లతోటలు, ఆయిల్ ఫామ్ లాంటి పంటలు పరిశోదన, సీడ్ తయారుకు ఈ సెంటర్ ద్వారా అవకాశం దొరికుతుంద న్నారు.సంవత్సరం నుండి ఈ కార్యక్రమం ముందుకు సాగడం లేదు మన ప్రాంతానికి ఇది రావడం అధికార పార్టీ వాళ్లకు ఇష్టం లేకనా, ఏమైనా తప్పులు ఉన్నాయని ప్రజలందరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.మూడు చెక్కల పల్లి,నల్లబెల్లి క్రాస్ నుండి పంతులపల్లి మీదుగా నాగరాజు పల్లి డాంబర్ రోడ్డు ఇచ్చినం దాన్ని రద్దు చేశారని పెద్ది ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ లు, మాజీ ఎంపీటీసీ లు, సర్పంచ్ లు క్లస్టర్ బాధ్యులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం చేయండి



**నూతనకల్ డిసెంబర్ 8(నినాదం న్యూస్):** వివిధ హోదాల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చెయ్యాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. ఆదివారం నాడు ఉద్యోగులు మూడోరోజు ఎమ్మార్సీలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైతే సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తామని వాగ్దానం ఇచ్చిందో పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈనాటి కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు తాడూరి వీరస్వామి, జానకి రాములు, లింగస్వామి, మహిళా ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

చెప్పాలంటే సంకోచం... చెప్పకుంటే ప్రమాదం...

## ప్రధాన కూడలి వద్ద ప్రమాదకరంగా ఫ్లెక్సీల ఏర్పాటు

### -కార్యక్రమాలు ముగిసిన ఫ్లెక్సీలు తొలగించని వైనం

### -ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు



**కోదాడ ( అనంతగిరి), డిసెంబర్ 8 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రం లోని ప్రధాన కూడలి వద్ద ఇష్టానుసారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం తో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తు న్నారు. స్పందించాల్సిన అధికా రులు పట్టనట్టు వ్యవహరిం చడంతో తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయి. ప్రధాన కూడలి నాలుగు ప్రధాన రహదారులను కలుపుతుంది. త్రిపురవరం,అమీనాబాద్ నుండి వచ్చే వాహనాలు, చనుపల్లి ,పాలవరం అనంతగిరి గ్రామం వెలుపల వైపు నుండి వచ్చే వాహనాలు, శాంతినగర్ నుండి వచ్చే వాహనాలు, కోదాడ పట్టణం నుండి అనంతగిరి మండల కేంద్రానికి వచ్చే వాహనాలతో ఈ ప్రధాన కూడలి ఎప్పుడు రద్దీగా ఉంటుంది. ఈ కూడలి వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు కానీ కార్యక్రమం ముగిసిన వాటిని తొలగించడం లేదు. దీంతో ఎదురు వాహనాలు కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కార్యక్రమాల ఏర్పాటుకు ఫ్లెక్సీలు చేసుకొని కార్యక్రమం ముగిసిన వెంటనే వాటిని తొలగిస్తే బాగుంటుందని మండల ప్రజలు కోరుతున్నారు.

## యువత వ్యాపారంలో ముందుకు సాగాలి

### -సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్




**కోదాడ, డిసెంబర్ 8 (నినాదం న్యూస్):** యువత వ్యాపార రంగంలో రాణించాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, డాక్టర్ జాస్తి సుబ్బారావు లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో ప్రొప్రైటర్ చలిగంటి రంగా రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ కార్ వాషింగ్ హోమ్ కన్సల్టెన్సీ సర్వీస్ సెంటర్ ను వారు ప్రారంభించారు.అనంతరం యువతను ఉద్దేశిస్తూ అంజన గౌడ్ మాట్లాడుతూ..ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువుకై వేచి చూస్తూ సమయం వృధా చేసుకోకుండా యువత తమకున్న నైపుణ్యాన్ని బట్టి స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. వ్యాపార రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వాటన్నింటినీ సద్వినియోగం చేసుకొని జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమృత్ పథకం నిధుల క్రింద 25.58 కోట్లు అభివృద్ధి పనుల శంకుస్థాపన

- మహిళా సాధికారిక ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం
- అబ్బాయిపాలెం లో అంగన్వాడీ మోడల్ కేంద్రం ప్రారంభం,యూనిఫాంల పంపిణీ
- 25 ఎకరాలలో సుమారు 125 కోట్లతో వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయంకు శంకుస్థాపన
- పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**-రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 08 (నినాదం న్యూస్ ):** ఆదివారం రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లతో కలిసి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో అమృత్ పథకం నిధుల క్రింద,అంచనా రూ. 25.58 కోట్లు,మహిళ సాధికారిక ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం,మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ అంచనా ఐదు లక్షలు, అబ్బాయపాలెం లో అంగన్వాడి మోడల్ కేంద్రం ప్రారంభం యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం, కురవి మండలం కందికొండ లో సుమారు 125 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ,పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తూ సన్న రకాలకు 500 బోనస్ తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి 24 గంటల లోపే రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు.పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి 5 లక్షల రుణం సదుపాయం కల్పిస్తూ ప్రతి ఒకరికి సొంతింటి కలను సాకారం సహకారం చేస్తుందని అందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఐటీడీఏ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.పేద కుటుంబంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థినీ విద్యార్థుల కు కార్పోరేట్ స్థాయిలో విద్యా బోధనలు అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని అందులో భాగంగానే ఈరోజు కందికొండ గ్రామంలో సుమారు 125 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో పాఠశాలల సముదాయం నిర్మించడం జరుగుతుందన్నారు.సర్వ మతాలు,కులాలకు అతీతంగా అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు అందించడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించదన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం,అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పనులు చేయడం జరుగుతుంది అన్నారు.రైతు సంక్షేమం,మహిళా సాధికారిక,ఉచిత విద్యుత్,500 లకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత బస్సు సర్వీసు,పేద విద్యార్థులకు భారం కాకుండా మెస్ చార్జీలు పెంచడం,క్షేత్రస్థాయిలో గ్రామీణ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక పథకాల అమలు చేస్తుదన్నారు.జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి,జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి, తాజుద్దీన్,అన్ని విభాగాల జిల్లా అధికారులు,సంబంధిత సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు ఇంకా పాల్గొన్నారు.

## వాసవీ యూత్ క్లబ్ సామాజిక సేవలు అభినందనీయం

### -టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



**కోదాడ, డిసెంబర్ 8 (నినాదం న్యూస్):** కోదాడ వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు అభినందనీయమని,టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయుర్వేద వైద్యంలో నిపుణులైన నిపుణులైన వైద్యులు హైదరాబాద్ నుండి కోదాడకు వచ్చి పట్టణ ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. పట్టణ ప్రజలు వాసవి క్లబ్ సామాజిక సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని సైడ్ బెనిఫిట్స్ ఉంటాయన్నారు ఆయుర్వేద వైద్యం రోగాలను శాశ్వతంగా నివారిస్తుంది అన్నారు ఈ సందర్భంగా హైదరాబాదు నుండి వచ్చిన వైద్యులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుమారు 500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, జిల్లా పెట్రోలియం డీలర్స్ సంఘ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, నాయకులు పైడిమర్రి సత్యబాబు గరినే శ్రీధర్ ఓరుగంటి పాండు, ఖదీర్, రాయపూడి వెంకటనారాయణ ,కొమరగిరి రంగారావు, పందిరి సత్యనారాయణ, వాసవి క్లబ్ బాధ్యులు పబ్బ గీత చల్లా లక్ష్మీనరసయ్య, గుడుగుంట్ల అఖిల్, బెలిదే భరత్, ఓరుగంటి నిఖిల్, వైద్యులు శ్రీజా రెడ్డి లక్ష్మీ ప్రసన్న అమృత, హరీష్ ,సుప్రీమ్, ప్రవల్లిక, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.....

## సూక్ష్మ కళలో దిట్ట డాక్టర్ ముంజంపల్లి విద్యాధర్




**చింతపల్లి, డిసెంబర్ 8 ( నినాదం న్యూస్)** అత్యంత సూక్ష్మ కళాఖండాలను రూపొందించి సూక్ష్మ కళాకారుడిగా పేరు ప్రఖ్యాతలు పొందిన డాక్టర్ ముంజంపల్లి విద్యాధర్ ను కామదేనువు జాతీయ పురస్కారంతో సత్కరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన ముంజంపల్లి విద్యాధర్ సూక్ష్మ కళాఖండాలను పరిశీలించిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సీఈఓ సత్యవోలు రాంబాబు కామదేను జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాదులోని ప్లాజా హోటల్లో జరిగిన ఒక కార్యక్రమంలో హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద చేతులమీదుగా ఈ అవార్డును విద్యాధర్ కు అందజేశారు. 2024 కామదేనువు జాతీయ అవార్డు అందుకోవడం తనకు ఎంతో గర్వంగా ఉందని విద్యా ధర్ అన్నారు.మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన విద్యాధర్ సూక్ష్మ కళ మహా అద్భుత సృష్టి, సూక్ష్మ దర్శినితో చూస్తే తప్ప కనిపించని సూక్ష్మ కళాఖండాలను సృష్టించడంలో అతడు దిట్ట. ప్రతి వస్తువును తన కాన్వాస్ గా మార్చుకుని సూక్ష్మ కళాఖండాలను అద్భుతంగా సృష్టించడంలో అతనికి అతనే సాటి అని చెప్పవచ్చు. ఆవగింజ పై ఆదిదేవుడు వినాయకుడి చిత్రాన్ని చిత్రించి" జై గణపతి కి జై" అంటూ తెలుగు అక్షరాలలో వ్రాశాడు.భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పేరును తల వెంట్రుకపై "ఏపీజే అబ్దుల్ కలాం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా" అని ఆంగ్ల అక్షరాలలో రాసి అబ్దుల్ కలాం కు అందజేసి ఆయన అభినందనలు అందుకున్న ఘనుడు విద్యాధర్.ఒకే ఒక బియ్యపు గింజపై 133 తెలుగు అక్షరాలు గల జాతీయ గీతాన్ని వ్రాసి అందరిని అబ్బురపరిచాడు, ప్రపంచంలోనే అతి చిన్న తాళం, తాళం చెవి తయారుచేసి2004 సంవత్సరంలో లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తన పేరును నమోదు చేసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూది రంధ్రంలో ఆరు స్వర్ణ శివలింగాలను అమర్చాడు. గురివింద గింజలో ఇమిడే చదరంగాన్ని రూపొందించారు. ఫారెస్ట్ బీట్ పరీక్ష ప్రశ్నాపత్రంలో డాక్టర్ ముంజంపల్లి విద్యాధర్ చారి కి సంబంధించిన ఒక ప్రశ్నను చేర్చడం అతడి సూక్ష్మ కళా ప్రతిభకు నిదర్శనగా నిలిచిందని చెప్పవచ్చు.భవిష్యత్తులో తన చేతిలో రూపుదిద్దుకున్న సూక్ష్మ కళాఖండాలతో హైదరాబాదు నగరంలో మ్యూజియంను ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు విద్యాధర తెలిపారు.ఆయన ఆశయం నెరవేరాలని ఆశిద్దాం.

## శిలాఫలకాలకే పరిమితం

### -కోదాడలో ఉత్తమ్ దంపతుల అభివృద్ధి శూన్యం

### -కోదాడ పట్టణాన్ని మురికి కోపంగా మార్చారు అధికార దాహంతో అందినకాడికి దోచుకుంటున్నారు

### -హెలికాప్టర్లపై విహారయాత్రాల పేరుతో అధికార దుర్వినియోగం



**కోదాడ ,డిసెంబర్ 8 (నినాదం న్యూస్):** గత ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం శిలాఫలకాలకే పరిమితమైన తప్ప ఎక్కడ తట్టెడు మట్టి పోసి పనులు చేసింది లేదని కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ఎద్దేవా చేశారు.ఆదివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు..... కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్ రై... రై... మంటూ మంత్రులతో తిరగడం తప్ప అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని విమర్శించారు. కోదాడ నియోజకవర్గానికి 10 ఏళ్లు ఉత్తం, ఐదేళ్లపాటు ఆయన సతీమణి పద్మావతి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. వాళ్ళ హయాంలో కోదాడ మురికి కోపంగా మారిందన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, రోడ్డు వైడింగ్ పనులు తన హయాంలోనే జరిగాయన్నారు. రైతులు వరి పంట వేసేటప్పుడు సన్నాళ్లకే బోనస్ అని వ్యవసాయ శాఖ అధికారులతో ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. వరి ధాన్యానికి బోనస్ పేరు మీద ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఆయకట్టు కింద పండిన ధాన్యాన్ని ఈ ప్రాంతంలో మిల్లర్లు ఉండబట్టి కొనుగోలు చేశారే తప్ప ప్రభుత్వం ఘనత ఏదీ లేదన్నారు. ఫోటోల కోసం ఫోజుల కోసం పేపర్లలో వార్తల కోసం ఐకెపి కేంద్రాలు తొలుత ప్రారంభించారని తాము తిరిగిన తర్వాతే ప్రభుత్వం దిగివచ్చి కొనుగోలు చేసిందన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం మోసం చేసిందని దుయబెట్టారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ తెచ్చింది ఎవరని తాము మొదలుపెడితే దాన్ని ప్రారంభించుకుంటూ ముఖ్యమంత్రి మంత్రులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు .రాష్ట్రాన్ని పరిపాలించే సమర్థత లేక మంది కన్నా పిల్లలు మా పిల్లలు అనే చెప్పే దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. గ్రామాల్లో అపరిశుభ్రత పెరిగిపోయింది అన్నారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని సర్పంచులు అడిగితే అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు. విహారయాత్రల పేరుతో హెలికాప్టర్లలో తిరుగుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. అధికార దాహంతో అందిన కాడికి దోచుకుంటూ ప్రజలను అద్భుత కల్పనాలతో మోసాలు చేస్తున్నారని,ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టౌన్ పార్టీ అధ్యక్షులు నయీం, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు భట్టు శివాజీ నాయక్, అనంతుల ఆంజనేయులు, శెట్టి సురేష్ నాయుడు, నాగిరెడ్డి, పిట్టల భాగ్యమా, సుందర్ బాబు, రాంబాబు గౌడ్, రాజేష్, అప్పారావు, పూర్ణచంద్రరావు, ముత్తవరపు రమేష్, ఏడుకొండలు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, బిఆర్ఎస్నాయకులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతం




**కోదాడ ,డిసెంబర్ 8 (నినాదం న్యూస్):** కోదాడలో బ్రహ్మ కుమారిస్ వారి ఆధ్వర్యంలో బెంగుళూరు పట్టణానికి చెందిన రాజయోగి బి కే మంజునాథ్ సమక్షంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు 108 పుణ్య దంపతులతోకనీ వినీ ఎరుగని రీతిలో నిర్వహించారు. ఆధ్యాత్మిక రహస్యాలతో శ్రీ సత్యనారాయణ స్వామి అసలు వృత్తాంతం దాని అంతరార్థం, ప్రతి మానవుడు ఆ కథలోని నీతిని తెలుసుకొని శ్రీ సత్యనారాయణ స్వామి రీతిగా ఉన్నప్పుడే ఈవిశ్వం స్వర్గమయమౌతుందని చక్కగా వివరణతో అర్థమయ్యేటట్లుగారాజయోగి బీకే మంజునాథ్ వివరించారు. ఏ భక్తులైతే ఈ వ్రతాన్ని ఆచరించారో వారు ధన్యులైనారు. ఆద్యంతం చాలా క్రమశిక్షణ, ప్రశాంతంగా ప్రతి ఒక్కరూ ఆ భగవంతుని అనుభూతి చెందుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆత్మజ్ఞానం ఆ శివ పరమాత్మ ద్వారా తెలుసుకొని ఎవరికి వారే వారి జీవితాలని సుఖశాంతులమయంగా చేసుకోవచ్చని చక్కగా వివరణతో వ్రతాన్ని చేయించారు . బ్రహ్మకుమారీల యోగశక్తితో పూజా కార్యక్రమం దిగ్విజవంతం అయినది. ప్రతీ ఒక్కరూ రోజు తమ కోసం ఒక గంట సమయం కేటాయించి రాజ యోగ మెడిటేషన్ చేసుకుని సుఖ శాంతులతో జీవించాలని వారు కోరారు.

## సమస్యల వలయంలో ఆరో వార్డు



**కోదాడ (అనంతగిరి) డిసెంబర్ 8(నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో ఆరో వార్డు లో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సమస్యలను పరిష్కరించే అధికారి కానీ నాయకుడు కానీ లేకపోవడం బాధాకరమని వార్డులో నివసిస్తున్న దాములూరు లక్ష్మయ్య ఆదివారం ఆరోపించారు. వార్డులో భాగమైన మా వీధిలో పారిశుధ్యం కూడా కొరవడిందని ఆరోపిస్తున్నారు రెండు వీధులను కలిపే మధ్యలో మురికి కాలం ఉండడం దానిపై ఇప్పటివరకు కూడా సిమెంటు రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మించకపోవడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు రోడ్డు అవతల వైపు దాటాలి అంటే మురుగు కాలువలో పడే పరిస్థితి ఏర్పడిందని వృద్ధులకు చిన్న పిల్లలకు చాలా ఇబ్బందికరంగా పరిణమించింది అని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య కు పరిష్కారం చూపలేదని వార్డులో నివసిస్తున్న మహిళలు ఆరోపిస్తున్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చౌటుప్పల్ డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):** మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన కీ. శే. చేగూరి అంజయ్య అనారోగ్యంతో మృతిచేందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బీమిడి ప్రదీప్ జీ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకెప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, కార్యవర్గం, దేవాలయ కమిటీ అధ్యక్షులు కార్యవర్గం, మాజీ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

- నిజాంపేట్ మున్సిపల్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నిర్మించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద గౌడ్ కు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను మూడుసార్లు అసెంబ్లీకి పంపినటువంటి నిజాంపేట్ ప్రజలకు ఎల్లకాలం రుణపడి ఉంటానని,నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎవరు అధైర్యపడవద్దని,బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ ల భవన నిర్మాణాలకు నేను సహకరిస్తానని భరోసా ఇచ్చారు. అధికారులతో సంప్రదింపులు చేసి భవనం నిర్మించి పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కూడా చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలగం చంద్రయ్య, బురికి రాములు,,అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో ప్రజాపాలన విజయోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 126 జగద్గిరిగుట్ట డివిజన్ శివ నగర్ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు సిసి రోడ్ల అభివృద్ధిపై అక్కడి రోడ్లను పరిశీలించారు. త్వరలోనే సిసి రోడ్ల నిర్మాణం చేపట్టుటకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ అధ్యక్షులు గణేష్, సాంబశివరావు, సంతోష్, రామకృష్ణ, జావిద్, రవీందర్, శ్రీనివాస్ చారి, నాగరాజు, మాధవరావు, రాఘవేంద్ర, కుర్మయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, నరేందర్ రెడ్డి బుచ్చిరెడ్డి, రత్నేశ్వరరావు, రత్నకుమారి, అనిత, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్పీఎస్ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్-చార్జ్‌గా చల్లా నూతన్ విజయ్ కృష్ణారావు



**మహేశ్వరం, డిసెంబర్8 (నినాదం న్యూస్) :** వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా చల్లా నూతన్ కృష్ణరావును నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంజి సంతోష్ కుమాన్, తమ్మిశెట్టి శివకృష్ణలు నియామక పత్రాన్ని అందజేశారు. ఆదివారం బేగంపేట్ వైట్ హౌస్ బిల్డింగ్లో వీఆర్పీఎస్ భవిష్యత్ కార్యచరణపైన నిర్వహించిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేసినట్టు వీఆర్పీఎస్ నూతన రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి చల్లా నూతన్ విజయ్ కృష్ణారావు తెలిపారు. ఈ సమావేశంలో వీఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల ఉపేంద్ర, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## గౌతమ్ నగర్‌లో ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి



**అల్వాల్, డిసెంబర్9 (నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన పలు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. శనివారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, దయానందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లికార్జున గారు వెల్ఫేర్ అసోసియేషన్, సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, వాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేలు కలిసి గౌతమ్ నగర్ గేటు వద్ద నిత్యం గేటు పడడంతో రాకపోకలు సాగించే వాహన దారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు దశాబ్ద కాలంగా గేటు పడడంతో అత్యవసరమైన 108 మరియు, ఫైర్ వాహనాలు రావడానికి ఆలస్యం అవుతుందని అలాగే కళాశాల మరియు పాఠశాల తోపాటు ఉద్యోగస్తులకు నిత్యం అవస్థలు తప్పడం లేదని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి గౌతమ్ నగర్ లో ఆర్యుబి కానీ లేదా ఆర్ఓబి కానీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ కిరణ్ పట్నాయక్ కందిబండ నరసింహారావు అచ్యుతరావు నర్సింగ్ రావు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయినగర్ అండర్ గ్రౌండ్ పాసేజ్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

- అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్రహీనులు అవుతారు
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**ఆల్వాల్, డిసెంబర్ 9 (నినాదం న్యూస్) :** శ్రీ వీరాంజనేయ దేవాలయము, కేశవ నగర్ కాలని సంక్షేమ సంఘం సభ్యులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి త్వరగా వాజపేయి నగర్ అండర్ గ్రౌండ్ పాసేజ్ నిర్మించాలని, గతంలో చాలా మంది ఎమ్మెల్యేలు కేవలం మాటలకే పరిమితమయ్యారని అని తెలిపారు.మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికైన మొదటి రోజు నుండే రైల్వే అండర్ బ్రిడ్జీల నిర్మాణం కోసం నిరంతరం ఆరాటపడుతూ రైల్వే అధికారులను ఒప్పించారని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్‌బి, బల్దియా రెవెన్యూ శాఖల నుండి కావలసిన అన్ని అనుమతులను పొందారని, ఇక నేరేడ్‌మెట్ రైల్వే స్టేషన్ ( వాజపేయి నగర్) వద్ద ఆర్.యు.బి. ప్రారంభం త్వరలోనే జరుగుతుందని , నిర్మాణ పనులకు తమ సహకారం ఉంటుందని కేశవ నగర్ కాలనీ సభ్యులు అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజల ఆశీర్వాదంతో ఆర్.యు.బి.పనులు త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమవంతు భాద్యతగా సహకరించాలని, కొంతమంది ఆర్.యు. బి. నిర్మాణం అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని, ఎలాంటి ప్రభుద్దులకు ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు, రైల్వే అధికారులు బల్దియా అధికారులు రెవెన్యూ విభాగాల అధికారుల సహకరించారని. ప్రజాక్షేత్రంలో మంచి పనులు చేసినోడే నాయకుడని, అభివృద్ధి పనులను చెడగొడితే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, గంగాధర్ గౌడ్, సర్వేశ్ యాదవ్, ఈశ్వర్ గౌడ్,అంజయ్య ముదిరాజ్, తుపాకుల జనార్దన్,బ్రహ్మ చారి రాజు యాదవ్,సుధాకర్ గౌడ్, జహంగీర్ గౌడ్ తదితరులున్నారు.

## జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకను విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నినాదం న్యూస్) :** డిసెంబర్ 9న మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకలు విజయవంతం చేయడానికి కావలసిన ఏర్పాట్లు పరిశీలించి పార్టీ ముఖ్య నేతలతో కలిసి సమన్వయ సమావేశమును ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు నిర్వహించారు.అందులో భాగంగా ఆదివారం గండి మైసమ్మలోని తెలంగాణ భవన్ లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన జిహెచ్ఎంసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి - దుండిగల్ మున్సిపాలిటీ లకు చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమన్వయ సమావేశం నిర్వహించి సోమవారం జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు పార్టీ శ్రేణులను సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ రేపు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా మేడ్చల్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేపట్టనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొనే విధంగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా వాలంటీర్లు తగిన చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం ప్రారంభోత్సవ ఏర్పాట్లను, సభాస్థలి, పార్కింగ్ స్థలాలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు పరిశీలించారు.

## సోనియా గాంధీ ఛాలెంజ్ ట్రోఫీ రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలు ప్రారంభం

**మహేశ్వరం, డిసెంబర్ 8 ( నినాదం న్యూస్) :** ఎల్బీ స్టేడియంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు సోనియాగాంధీ ఛాలెంజ్ ట్రోఫీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ తెలంగాణ ఒలంపిక్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి మరియు కోశాధికారి ఎం రవి కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గోపాల్ ముదిరాజ్ ఎమ్మ భాష పల్లెల శ్రీనివాస్ రెడ్డి మరియు కోచ్ లు చంద్రమోహన్ గౌడ్ లింగం గౌడ్ ప్రారంభించారు. ఆదివారం ఎల్బీ స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్



గౌడ్ ని స్వాగతం పలుకుతున్న కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక అభినందించారు ఈ కార్యక్రమంలో యువకులు అభిమానులు పెద్దలు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు

## జాటోత్ పవన్ కళ్యాణ్ పాత్ర చిరస్మరణీయం



**మహేశ్వరం, డిసెంబర్ 8 (నినాదం న్యూస్) :** మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన నాయకుడు జాటోత్ పవన్ కళ్యాణ్ నాయక్ పాత్ర చిరస్మరణీయమని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ కొనియాడారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల మైసిగండి ఆవరణలో జాటోత్ పవన్ కళ్యాణ్ నాయక్ ప్రథమ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్, పి. రూప్సింగ్ నాయక్, కే. రూప్సింగ్ నాయక్, తులసి రామ్ నాయక్, జాటోత్ అమర్ సింగ్, హర్యా నాయక్, రవింద, బన్సీలాల్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జటావత్ జటావత్ జవహర్ లాల్ నాయక్, జటావత్ దీప మురళి నాయక్, జటావత్ దీక్షిత మోహన్ నాయక్, జటావత్ దొల్లి సర్య నాయక్‌ల ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... జటావత్ పవన్ కళ్యాణ్ నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామావత్ అమ్రు నాయక్, దశరథ్ నాయక్, లా. రాజు నాయక్, రంగారెడ్డి జిల్లా జనసేన అధ్యక్షులు రవి నాయక్, రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ బంధువులు స్నేహితులు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో కొలను హన్మంత్ రెడ్డి






**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ శివ నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంబాబు నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండేలా చూడాలని అయ్యప్ప స్వామిని కోరినట్లు హనుమంత రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, రషీద్ బేగ్, యువజన అధ్యక్షులు వెనుగౌడ్, అరుణ్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు సునీత, మీనా, అనితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనము 26వేల రూపాయలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు డిమాండ్

**మహేశ్వరం, డిసెంబర్ 8 (నినాదం న్యూస్) :** అచ్చంపేట సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘాలు మధ్యాహ్న భోజన కార్మికులు ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ ముఖ్య కార్యకర్తల సమావేశము తెలంగాణ భవనంలో సిఐటియు జిల్లా నాయకులు బి రాములు గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధపర్వతాలు పాల్గొని మాట్లాడారు... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం 29 కార్మిక చట్టాలను కాలరాశి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చిందని అన్నారు జెమిలి ఎన్నికలు దేశవ్యాప్తంగా నిర్వహించడానికి మరంగా ప్రయత్నం చేస్తుందని అన్నారు వీటిని ప్రజాస్వామ్య దేశంలో ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము తప్ప మిగతా ఐదు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు మహిళకిచ్చే 2500 రూపాయలు ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే సంవత్సరానికి 12,000 రైతు భరోసా రైతు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు ఇండ్ల స్థలం ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇంటి



నిర్మాణం కోసం ఇస్తామని వాగ్దానం చేసినారు ప్రతి నియోజకవర్గంలో 25వేల మందికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈనెల 14 15 తేదీలలో అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలంటూ కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం శివకుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ పదరా అమ్రాబాద్ అచ్చంపేట మండలాల ఏరియా కార్యదర్శి ఎస్ మల్లేష్ కార్మికులు ఎస్ పార్వతమ్మ ఎం సైదమ్మ ఐద్వా మహిళా సంగం జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల రజిత శివ లీల మిడ్ డే మిల్స్ కార్మికులు రాములమ్మ గోరెమ్మ మంగమ్మ గ్రామపంచాయతీ కార్మికులు జి వేమయ్య నిరంజన్ ఇసాక్ శ్రీను అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఎస్ పార్వతమ్మ రేవతి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు అభినందనలతో సిఐటియు అచ్చంపేట తాలూకా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సీఐఈఎఫ్ఎల్ కాలనీ సంఘం ఎన్నిక

**అల్వాల్, డిసెంబర్ 9 (నినాదం న్యూస్) :** సీఐఈఎఫ్ ఎల్ కాలనీ నూతన సంఘం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ పి కృష్ణ, జనరల్ సెక్రెటరీ ఓం రాజ్, వైస్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, జెంట్ సెక్రెటరీ సెక్రెటరీ గా చంద్రకళ, ట్రెజరర్ శేషగిరిరావు, అడ్వైజర్ గా సోమయ్య, చంద్రకళ పైడిరాజు తదితరులు ఎన్నుకున్నారు



## అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్9 (నినాదం న్యూస్) :** అతి పురాతన దేవాలయం దక్షిణ తిరుపతిగా పిలవబడే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు దేవుని అల్వాల్ లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం ప్రత్యేక హోమాలు నిర్వహించి, శ్రీవారిని సూర్యప్రభ వాహనంపై పురవీధులలో ఊరేగిన శ్రీవారు పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి, స్వామి, శ్రీకాంత్, యాగ్నికుడు విజయ సారథి, ఆలయ అర్చకులు రఘువంతులు, వంశీ పంతులు ,శ్రీనివాస్ పంతులు రమణ పంతులు, రాజు, సామాజిక సేవా కార్యకర్తలు శివరామకృష్ణ, వెంకటరామిరెడ్డి, సురేందర్ రెడ్డి రామచందర్ రావు ,వంశీ ,భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదు

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశుపాల్



**చేవెళ్ల, డిసెంబర్ 08 (నినాదం న్యూస్) :** తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడమంటే ఉద్యమాన్ని అవమానించడమేనని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశుపాల్ ఆదివారం ఓ ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తితోనే ప్రజానీకం అంతా ఉద్యమంలోకి కదిలిందని గుర్తుచేశారు. ఎక్కడ మీటింగులు పెట్టినా, నిరసనలు తెలిసినా తెలంగాణ తల్లికి దండం పెట్టే మొదలు పెట్టేవాళ్లమని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అలాంటి తల్లిని మార్చడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహాలు, చిహ్నాలు మార్చుకుంటూ పోవడం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. ఇలాగే వదిలేస్తే రాష్ట్రం పేరు కూడా తెలంగాణ ప్రదేశ్గా మారుస్తారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మార్చే పనులు మాని ప్రజల సమస్యల పరిష్కారం దృష్టి పెట్టాలని సూచించారు. లేదంటే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## తల్లి కొడుకు ఆత్మహత్య

- కుమారుడుని బావిలో పడేసి, తను బావిలోకి దూకిన వైనం





**చేవెళ్ల డిసెంబర్ 08 (నినాదం న్యూస్) :** కొడుకును బావిలోకి తోసి తల్లి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం నవపేట్ మండలంలోని గెట్ వనంపల్లి గ్రామానికి చెందిన గుల్ల అరుంధ (32) గుల్ల రుత్విక్ (7) వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు నవాబ్ పేట్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం శనివారం సాయంత్రం మృతురాలు గుల్ల అరుంధ(32) తను ఆత్మహత్య చేసుకుందాంఅని నిర్ణయించుకొని మృతురాలు కురుతురుని కొడుకును తీసుకొని బావిలో దుక్కి ఆత్మహత్య చేసుకుందమని వెళ్ళింది. దీనితో కూతురు గట్టిగ వద్దు మమ్మి అని అరువడంతో ఎవరు అయినా వచ్చి ఆపుతారు అని కూతురుని నీవు ఇంటికి వెళ్లి అని కూతురితో చెప్పిన తల్లి, కూతురు కొద్దీ దూరం వెళ్ళగానే కొడుకుని ముందుగా బావిలోకి తోసి తను దుక్కి ఆత్మహత్య చేసుకుంది. దీనికి అంతటికి కుటుంబ కలహాలు కారణం అయ్యిండొచ్చు అని పోలీసులు భవిస్తున్నారు.దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు

## ఇండియన్ ఆర్మీ సైకిల్ ర్యాలీ విజయవంతం చేయండి

**కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):**



ఇండియన్ ఆర్మీ నేతృత్వంలో సికింద్రాబాదు నుంచి కరీంనగర్ వరకు సైకిల్ ర్యాలీ విజయవంతం సికింద్రాబాద్ నుంచి కరీంనగర్ వరకు సికింద్రాబాద్ ఆర్మీ నేతృత్వంలో పాల్ మెంట్ రైడింగ్ క్లబ్ వారు బంగ్లాదేశ్ విముక్తి కోసం చేసిన ఇండో పాక్ యుద్ధానికి సంబంధించిన విజయ్ దివాస్, పర్యావరణ పరిరక్షణ అనబడే థీమ్‌తో సికింద్రాబాద్ నుంచి కరీంనగర్ వరకు 150 కిలోమీటర్ల సైకిల్ యాత్ర నిర్వహించారు. దీనిలో 25 మంది పాల్గొన్నారు. దీనికి కరీంనగర్ రన్నర్స్ సైక్లింగ్ అసోసియేషన్ టీం సభ్యులు స్వాగతం పలికారు. రేణుకుంట టోల్ ప్లాజా నుండి కరీంనగర్ వరకు వారిని తోడుగా చేసుకొని తీసుకురావడం జరిగింది. దీనికి 9 వ బెటాలియన్ ఎన్సిసి కల్నల్ డేనియల్ ఆధ్వర్యంలో ఎన్ సి సి కాడేట్స్ కూడా స్వాగతం పలికారు. సికింద్రాబాద్ నుంచి స్థానిక ఐ వి హై పాఠశాల వద్ద ఎండ్ పాయింట్ నిర్వహించడం జరిగింది. ఇక్కడ వారికి ఎండ్ పాయింట్‌లో సాదరంగా ఆహ్వానించి, ఘన సన్మానం చేసి అతిథి మర్యాదలు చేయడం జరిగింది. ఈ పాల్ మెంట్ రైడింగ్ క్లబ్‌కు సంబంధించిన మాజీ సైనికులు ముఖ్యంగా రక్షణ శాఖ సైనికులు వారు నిర్వహించిన 112వ సైక్లింగ్ యాక్టివిటీగా కరీంనగర్ చేరామని మేజర్ జనరల్ పటేల్ తెలిపారు. కరీంనగర్ రన్నర్స్ సైకిల్స్ అసోసియేషన్ తరపున వారికి మద్దతు తెలియజేసి వారితో పాటుగా రైడ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్ మెంట్ రైడింగ్ క్లబ్ మెంబర్స్ తో పాటు కరీంనగర్ 9 వ బెటాలియన్ కల్నల్ డేనియల్, తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, తెలంగాణ రన్నర్స్ సైక్లింగ్ అసోసియేషన్ తరపున మహేష్ , కె ర్ సిఎ సభ్యులు అందరు రవీందర్, అఖిల్, పరశురామ్, శ్రీనివాస్, నూతన్ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సికింద్రాబాదు నుంచి కరీంనగర్ చేరిన ఇద్దరు మహిళా సైక్లిస్టులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సికింద్రాబాదు క్లబ్ సభ్యులను కరీంనగర్ సైక్లిస్టుల పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ ర్యాలీకి సహకరించిన కల్నల్ డేనియల్, కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, మహేష్‌లను మేజర్ జనరల్ పటేల్ జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి బటాలియన్ సిబ్బంది, ఎన్‌సిసి కెడెట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నగునూర్ పాఠశాలలో స్మార్ట్ ఇండియా ప్రాజెక్ట్ అవగాహన కార్యక్రమం

**కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):**



ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రాజెక్ట్ లో భాగంగా కరీంనగర్ రూరల్ మండల్ జడ్పిహెచ్ఎస్ నగునూర్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రవీందర్ ఎంఈఓ, ఎడ్ మాస్టర్ విచ్చేసి ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి పిల్లలకు పలు సూచనలు ఆరోగ్యకరమైన ఆహారం అయోడిన్ గురించి పిల్లలకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సమతుల్య ఆహారం అయోడిన్ తీసుకోవడం వల్ల ఏ విధమైన ఇబ్బందులు ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడం గురించి ఐఎన్జీ ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ నిర్వహణలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా డిస్టిక్ కోఆర్డినేటర్ మెట్టపల్లి లిటిల్ గారు పిల్లలక వివరించడం జరిగింది పిల్లలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుపతిరావు ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ గారు సంస్థ జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్ అవుట్ రిచ్ వర్కర్స్ ఎల్లా దాస్, నవీన్ కుమార్, అర్చన, స్వాతి ,మౌనిక, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఒకటి నవోదయ స్కూల్ ను కేటాయించాలి

### -గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ రమేష్

**కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్):**



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ స్కూళ్లను కేటాయిం చాలని గురుకుల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ మొగు రం రమేష్ అన్నారు.గతంలో ఉమ్మడి జిల్లాకు ఒకటి అంటే పది మాత్రమే నవోదయ స్కూళ్ళు ఉన్నాయి.అయితే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం కొత్తగా 33 జిల్లాలను ఏర్పాటు చేసిన విషయం మన అందరికి తెలిసిందే అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 7 నవోదయ స్కూళ్ళ ను మాత్రమే కేటాయించినట్లు పత్రికల్లో చూశాం. ఏడు కాకుండా మొత్తంగా జిల్లాకొకటి నవోదయ స్కూలు ఏర్పాటు చేస్తే విద్యార్థులు చదువుకోవడానికి ఎంతగానో నవోదయ విద్యాలయలు ఉపయోగ పడతాయని మొగురం రమేష్ అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణలో నూతనంగా ఏర్పాటు ప్రతి జిల్లాకు ఒకటి నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కరీంనగర్ జిల్లా శాఖ ఎన్నికలకు భారీగా నామినేషన్లు

### -వివిధ పదవులకు 99 మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

**కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):**

ఈ నెల 11వ తేదీన జరగనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కరీంనగర్ జిల్లా శాఖ ఎన్నికల్లో వివిధ పదవులకు పోటీ చేసేందుకు పెద్ద ఎత్తున 99 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఆదివారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో నామినేషన్ల పర్వం ప్రారంభం అయ్యింది. అధ్యక్ష స్థానానికి ఏడుగురు, కార్యదర్శి స్థానానికి ఏడుగురు, 3 ఉపాధ్యక్ష స్థానాలకు 17 మంది, సహాయ కార్యదర్శి 3 స్థానాలకు 18 మంది, కోశాధికారి స్థానానికి ఐదుగురు అభ్యర్థులు, జిల్లా కార్యవర్గ సభ్యులు 16 స్థానాలకు 45 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారి బుర్ర సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, 8వ తేదీ సాయంత్రం నామినేషన్ల పర్వం ముగిసిందని తెలిపారు. 9వ తేదీన ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుందని, మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామిషర్ల ఉపసంహరణకు గడువు విధించామని తెలిపారు. ఈ ఎన్నికకు సంబంధించి మొత్తం పోస్టులకు ఏకగ్రీవం కానట్లయితే 11వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఫంక్షన్ హాల్ ఎల్ఎండి కాలనీలో పోలింగ్ జరగనున్నదని తెలిపారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడిస్తామని తెలిపారు. ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ నగునూరి శేఖర్ నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ ఎన్నికలకు సహాయ అధికారులుగా ఎలగందుల రవీందర్, దూలూరి జగన్మోహన్ వ్యవహరించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


**జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం న్యూస్):**



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు...2003-04 సంవత్సరం లో పదవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించి జ్ఞాపకలను అందజేశారు. 20 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తుంచుకొని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందని ఉపాధ్యాయులు అన్నారు. అనంతరం ఉపాధ్యాయుల చేత పూర్వ విద్యార్థులు మెమొంటో అందుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడానికి కృషిచేసిన నహీం పాషా, సురేష్,లను విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు.అప్పటి ఉపాధ్యాయులు మధునయ్య,లక్ష్మయ్య, జగన్మోహన్ రెడ్డి, , తిరుపతి, సర్వోత్తమ్ రెడ్డి, వేణు, శ్రీను ,పూర్వ విద్యార్థులు నహీం పాషా, సురేష్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పట్టభద్రుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి

- అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి
- పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతా
- గ్రంథాలయాల బలోపేతం చేస్తాను
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):**

కరీంనగర్ లోని స్థానిక సెయింట్ ఫాల్ స్కూల్ పట్టభద్రుల ఓటు అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మద్దతు కోరారు.కరీంనగర్ లోని లోకల్ పట్టభద్రులు 100 మందితో సమావేశం అయి మద్దతుకోరడం జరిగింది.పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు.22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని, ట్రస్మా సంఘాన్ని స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమలు చేశానని, ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి చేసానని నన్నారు. పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు.గ్రంథాలయాల బలోపేతం చేస్తాను అన్నారు ఈరోజుల్లో గ్రంథాలయాలను సరైన వసతులు లేక పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.జమ్మికుంటలో ఇటీవల మరణించిన విద్యోదయ కరస్పాండెంట్ రామస్వామి వరి కుటుంబ సభ్యులను కలిసి పర్మర్శించారు .మొట్లపల్లి లో న్యూ జయభారతి రాఘపతి రెడ్డి మాతృవియోగము కావడంతో వారి ఇంటికి వెళ్ళి పర్మర్శించారు.ఈ కార్యక్రమం లో ప్రయివేట్ స్కూల్స్ యజమానులు పుల్లూరి సంపత్ రావు, ప్రతాప్ రెడ్డి, సుధాకర్ రావు,కృష్ణారెడ్డి,ఇంద్ర సేనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితంతో ముడిపడి ఉన్నా నాజీవితం

- పెన్షన్ తీసుకోవడం ఉద్యోగుల హక్కు
- కాలపరిమితి లోపల ఉద్యోగ నియామకాలు చేపట్టాలి
- జీవో 317, 46 ద్వారా నష్టపోయిన ఉద్యోగులు, నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- పట్టభద్రుల ఉమ్మడి జిల్లాల ఎంఎల్సి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):**

గత 16 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితం ద్వారా ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా,అదేవిధంగా గత 18 సంవత్సరాలుగా పోటీ పరీక్షల నిపుణునిగా నిరుద్యోగుల జీవితంతో ముడిపడి ఉన్న నాజీవితం రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తగిన విధంగా పట్టభద్రులకు న్యాయం చేస్తూ, వారి గొంతుకగా శాసనమండలిలో ప్రతిధ్వనించడానికి సిద్ధంగా ఉన్నానని పట్టభద్రుల ఎంఎల్సి గా పోటీ చేస్తున్నా ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,సీపీస్ పెన్షన్ విధానం చాలా అన్యాయమైనదని,కుటుంబానికి అండగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగి అకారణంగా చనిపోతే ఆ ఉద్యోగి కుటుంబానికి పెన్షన్ రూపంలో కనీస ఆర్థిక భద్రతను ఇవ్వలేని సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని,పెన్షన్ తీసుకోవడం ఉద్యోగుల హక్కు అన్నారు. వారి న్యాయమైన డిమాండ్ పట్ల నేను పోరాడుతానని హామీ ఇస్తున్నాను. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఉద్యోగులకు చెల్లించే కరువు భత్యం,కరువు భృతులను కూడా ఏళ్లకేండ్లు చెల్లించకపోవడం హేయమైన చర్య. ఇటువంటి విషయాల పట్ల శాసన మండలిలో బలంగా గొంతు వినిపిస్తానని తెలియజేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ ఇస్తూ, కాలపరిమితి లోపల ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని, ఎటువంటి అనుమానాలు లేకుండా మనశ్శాంతిగా చదువుకునే పరిస్థితి ఉండాలి. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టువంటి ఉపాధ్యాయులు ,అధ్యాపకుల యొక్క కుటుంబాలు చెల్లా చెదురయ్యాయని అటువంటి పరిస్థితి తలెత్తకుండా ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని అన్నారు.చివరగా శాసనమండలి అనేది విద్యావంతులు,మేధావులు, వివిధ రంగాలలోని నిపుణులను ఎన్నుకోవడం ద్వారా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలలో వారికి భాగస్వామ్యం కల్పించాలని సదుద్దేశంతో ఏర్పాటు చేయబడింది. దానిని రాజకీయ నిరుద్యోగులకు పునరావాసంగా మార్చకూడదని,మేధావులను పంపాలని కోరారు.

## పూర్ణాహుతితో ముగిసిన అల్ఫోర్స్ శ్రీ శత చండీ మహాయాగం

**కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):**



అమ్మవారిని పూజించడం పూర్వజన్మ సుకృతమని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి అన్ని రకాలుగా శుభఫలాలు సిద్ధిస్తాయని తద్వారా వారు అష్టైశ్వర్యాలు పొందుతారని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వం జి మహారాజ్ గారు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని స్థానిక ఇ టెక్నో స్కూల్ ప్రాంగణంలో గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నటువంటి చండీయాగం సమష్త మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేసి భక్తుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భక్తులకు అన్ని రకాలుగా వరాలు ఇచ్చేటువంటి తల్లి చండీమాత సమాజంలో శాంతియుత వాతావరణం కల్పించేది చండీమాత అని గుర్తు చేస్తూ,ప్రతి ఒక్కరూ భక్తపార్వస్యాన్ని పెంపొందించుకోవాలని సామరస్యాన్ని పాటిస్తూ ప్రేమ ఆప్యాయతను పెంపొందించుకొని అమ్మవారిని కొలవాలని వారు ఉపదేశించారు. నేటి సమాజంలో సమయ భావం వలన చాలామంది ఆధ్యాత్మిక చింతనను కోల్పోతున్నారని ఇది చాలా విచారకరమని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించుకొని వారి జీవితంలో అపూర్వఘట్టాలను పయనించాలంటే అమ్మవారిని కొలవాల్సిందేనని వారు ఘంటాపదంగా చెప్పారు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యావేత్త నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యారంగంలో రాణిస్తున్నటువంటి వారికి ఆ చండీమాత యొక్క కృపా కటాక్షములు వారికి, పరివారానికి , వారి సంస్థల్లో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి ఎల్లప్పుడు కూడా అధికంగా సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని చెప్పారు. కరీంనగర్ జిల్లా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రమని ఆధ్యాత్మిక చింతన పెంపొందించినటువంటి ఒక దిక్సూచి అని వారు కొనియాడారు ఇటువంటి కేంద్రంలో చాలా వైభవోపేతంగా మూడు రోజులుగా రుత్వికుల వేద గోశ మధ్య కార్యక్రమాన్ని సాంప్రదాయంగా ఆచారాన్ని పాటిస్తూ నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారిని అభినందిస్తూ ప్రతి ఒక్కరు కూడా చండీమాతను ఆరాధించడం ఒక గొప్ప సాంప్రదాయంగా మలచుకొని అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని వారు కోరారు.ఈ కార్యక్రమానికి సంధానకర్తగా నిలిచినటువంటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అమ్మవారి ఫలితమే అని అమ్మవారి ఇచ్చినటువంటి వరంగా భావిస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమాల నిర్వహణకు మమ్మల్ని వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తున్నటువంటి బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మకి ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు మరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రత్యేక కోడ్ 304 కరీంనగర్ కు కేటాయించాలి

**కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్ ):**



వాకర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో జరిగింది కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 36 వాకర్ సంఘాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నూతనంగా ఏర్పడిన వాకర్ సంఘాలకి డిస్టిక్ 303 గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాకర్ సంఘాలకి చార్టర్ నంబర్లు ఇవ్వడం జరిగింది వరంగల్ కేంద్రంగా డిస్ట్రిక్ట్ 303 నుండి కరీంనగర్ జిల్లాను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లా వాకర్ సంఘాలు సమావేశంలో కోరడం జరిగింది ఈనెల 28 29 ఏలూరులో జరిగే వాకర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ కి కరీంనగర్ జిల్లా నుండి వాకర్ ప్రతినిధులు హాజరుకావాలని గవర్నర్ కోరారు నడవండి నడిపించండి ఆరోగ్యమే మహాభాగ్యం అనేది వాకర్ ఇంటర్నేషనల్ ప్రధాన సూక్తి ఈ సమావేశానికి ఏరియా కోఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావు, అధ్యక్షత వహించగా ఎలెక్ట్ గవర్నర్ భారతి కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి రాజు డిప్యూటీ గవర్నర్లు గుడిపాటి రమణారెడ్డి, జగదీశ్వర్ గౌడ్, రవీందర్, అధ్యక్ష కార్యదర్శులు కన్నం శ్రీనివాస్, కేంసారం తిరుపతి,జోనల్ చైర్ పర్సన్ చాడ రవీందర్ రెడ్డి,పెంచాల కిషన్ రావు,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వేల్పుల వెంకటేష్, దాసరి అశోక్, బండవరం సుమన్,యోగ అసోసియేషన్ కుమార్ మహర్షి పెద్దపల్లి కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, రచ్చబండ అధ్యక్షులు నాగేంద్ర చారి, మహిళా అధ్యక్షురాలు బండి రాధా,నీలం లక్ష్మణ్,సత్తన్న, సంపత్ ప్రతాపరెడ్డి,రమేష్, ఉమ్మడి జిల్లా వాకర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

**జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం న్యూస్):**



సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,బండి మీద వెళ్తున్నప్పుడు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని జమ్మికుంట ఎస్సై ఆరోగ్యం తెలిపారు.జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామములో సాయంత్రం సైబర్ క్రైమ్ మోసాలా పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.నేను సైతం కార్యక్రమంలో సోలార్ సీసీ కెమెరాల పట్ల ప్రజల మరింత బాధ్యతగా ముందుకు వెళ్లాలని,దాతలు సహకరించాలని,మంచి కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పోలీసు అధికారులు జలీల్,సోని,బ్లూ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మహిళ నేత శ్రీదేవి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 8(నినాదం న్యూస్):**

హుజురాబాద్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొయ్యడ శ్రీదేవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆమె నివాసంలో ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీదేవి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, కేసిరెడ్డి లావణ్య, కల్లేపల్లి రమాదేవి, మోలుగు సృజన, కొంద్ర జీవిత, ప్రతాప మంజుల, మరెపల్లి సుశీలా నాయకులు పోరెడ్డి శాంతన్ రెడ్డి, గందె శ్రీనివాస్, పూర్ణచందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ఏభూషి రామస్వామి మృతి బాధాకరం


### -ఘన నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**జమ్మికుంట, డిసెంబరు 8 (నినాదం న్యూస్):**

జమ్మికుంట మండల మాజీ ఎంపీపీ,విద్యోదయ స్కూల్స్ కరస్పాండెంట్ ఏభూషి రామస్వామి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రామస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట పరిసర ప్రాంత నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పేద విద్యార్థులకు ఫీజులలో రాయితీలను కల్పిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన ఏభూషి రామస్వామి మృతి ఈ ప్రాంత విద్యా అభిమానులకు విద్యార్థులకు తీరని లోటని వారు ఏ లోకాన ఉన్న వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజాం వెంకటస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర ఆదిత్య మాదిగ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు దొడ్డి అనిల్ కుమార్ మాదిగ,గుండ్ల గణపతి మాదిగ పాల్గొన్నారు...

## జమ్మికుంట మడిపల్లి రైల్వే గేట్ తాత్కాలిక మూసివేత



**జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం న్యూస్) :**

జమ్మికుంట నుండి మడిపల్లి గ్రామాల మధ్య ఉన్న లెవెల్ క్రాసింగ్ గేట్ నెంబర్ 20ఈ ని అత్యవసర మరమ్మత్తుల కారణంగా డిసెంబర్ 13 వరకు మూసివేయ బడుతుందని రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని వారు సూచించారు. ఈ నెల 13వ తేదీ వరకు వాహనదారులు ప్రజలు రైల్వే ఫ్లైఓవర్ మీదుగా తమ రాకపోకలను కొనసాగించుకోవాలని తెలిపారు.

## పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి

**చింతపల్లి, డిసెంబర్ 8 (నినాదం న్యూస్):**



పేద ప్రజల పాలిట ముఖ్య మంత్రి సహాయనిధి ఒక పెన్నిధి లాగా తోడ్పడుతుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణం లోని క్యాంపు కార్యాల యంలో మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన లబ్ధిదారులకు ఆదివారం ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన డబ్బును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేన్య తండా గ్రామ అధ్యక్షుడు రామావత్ శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, ముచ్చర్ల యాదగిరి, రామావత్ హనుమ నాయక్, రమావత్ మోత్య నాయక్, రామావత్ హరినాయక్, నల్లవెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మునగాకుతో మూడింతల అందం అస్సలు మిస్ కావొద్దు..!



మునగాకు వల్ల పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మనందరికీ తెలిసిందే. అయితే, మునగాకుతో మీ అందాన్ని రెట్టింపు చేసుకోవచ్చని తెలిస్తే ఎగిరి గంతేస్తారు. మన చర్మాన్ని, జుట్టును సంరక్షించే గుణాలు మునగాకులో పుష్కలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మునగాకు పొడి, మునగాకు నూనె.. మన సౌందర్య సంరక్షణలో ఎలా సహాయపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగ ఆకుల్లో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయి. మునగ ఆకుల్లో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, విటమిన్–ఎ, సి, బి కాంప్లెక్స్, బీటా–కెరోటిన్, అమైనో యాసిడ్స్, ఫినోలిక్‌లతో పాటు, 40 కంటే ఎక్కువ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. మునగ ఆకుల్లో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయి. మునగ ఆకుల్లో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, విటమిన్–ఎ, సి, బి కాంప్లెక్స్, బీటా–కెరోటిన్, అమైనో యాసిడ్స్, ఫినోలిక్‌లతో పాటు, 40 కంటే ఎక్కువ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. మునగాకు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలే కాదు.. మన చర్మాన్ని, జుట్టును సంరక్షించే గుణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మునగాకు పొడి, మునగాకు నూనె.. మన సౌందర్య సంరక్షణలో అనేక విధాలుగా మేలు చేస్తుంది. మునగాకు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలే కాదు.. మన చర్మాన్ని, జుట్టును సంరక్షించే గుణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మునగాకు పొడి, మునగాకు నూనె.. మన సౌందర్య సంరక్షణలో అనేక విధాలుగా మేలు చేస్తుంది. మునగాకు మొటిమల్నీ, మచ్చల్నీ, ముడతల్నీ తగ్గిస్తుంది. ఇందులో నారింజతో పోలిస్తే విటమిన్– సి ఏడురెట్లు ఎక్కువ. అమ్మాయిల్లో అత్యంత సాధారణంగా ఎదురయ్యే మంగు మచ్చల్నీ నియంత్రిస్తుంది. చెంచా మునగాకు పొడికి రెండు చెంచాల పెరుగులో కలిపి ముఖానికి పట్టించాలి. ఆరాక చల్లటినీటితో శుభ్రం చేస్తే సరి. వారానికి రెండుసార్లు చేస్తే సమస్య తగ్గుతుంది. మునగాకు మొటిమల్నీ, మచ్చల్నీ, ముడతల్నీ తగ్గిస్తుంది. ఇందులో నారింజతో పోలిస్తే విటమిన్– సి ఏడురెట్లు ఎక్కువ. అమ్మాయిల్లో అత్యంత సాధారణంగా ఎదురయ్యే మంగు మచ్చల్నీ నియంత్రిస్తుంది. చెంచా మునగాకు పొడికి రెండు చెంచాల పెరుగులో కలిపి ముఖానికి పట్టించాలి. ఆరాక చల్లటినీటితో శుభ్రం చేస్తే సరి. వారానికి రెండుసార్లు చేస్తే సమస్య తగ్గుతుంది. మునగాకు మాత్రమే కాదు.. మునగ కాయ గింజల్లో విటమిన్– ఎ, సి, ఇ లు మెండుగా ఉంటాయి. ఇవి చర్మానికి కావల్సిన తేమను అందించి మృదువుగా చేస్తాయి. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీరాడికల్స్‌తో పోరాడేలా చేసి వృద్ధాప్యఛాయలను తగ్గిస్తాయి. మునగాకు మాత్రమే కాదు.. మునగ కాయ గింజల్లో విటమిన్– ఎ, సి, ఇ లు మెండుగా ఉంటాయి. ఇవి చర్మానికి కావల్సిన తేమను అందించి మృదువుగా చేస్తాయి. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీరాడికల్స్‌తో పోరాడేలా చేసి వృద్ధాప్యఛాయలను తగ్గిస్తాయి. జుట్టును తేమగా ఉంచే అమైనో ఆమ్లాలు, ఒలియాక్ ఆమ్లాలు మునగాకులో సమృద్ధిగా ఉన్నాయి. ఇవి నిస్తేజమైన కురులను పునర్జీవింప చేయడంలో సాయపడతాయి. తేమను కోల్పోకుండా చేస్తాయి. జుట్టును తేమగా ఉంచే అమైనో ఆమ్లాలు, ఒలియాక్ ఆమ్లాలు మునగాకులో సమృద్ధిగా ఉన్నాయి. ఇవి నిస్తేజమైన కురులను పునర్జీవింప చేయడంలో సాయపడతాయి. తేమను కోల్పోకుండా చేస్తాయి.

# ఊపిరితిత్తులు పదిలంగా ఉండాలా రోజూ ఉదయాన్నే ఈ ఒక్కటి తీసుకోండి

అవని



చలికాలంలో వాతావరణం చల్లగా ఉండటం వల్ల చాలా మందికి శ్వాస సంబంధిత సమస్యలు వస్తుంటాయి. దీని నుంచి ఉపశమనం పొందాలంటే రోజుకొక్క చిన్న బెల్లం ముక్క తింటే సరిపోతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది తీసుకుంటే చలి నుంచి రక్షణ కలిపించడమేకాకుండా.. ఏదైనా డెజర్ట్ చేసినా పంచదారకు బదులు బెల్లం వేస్తే ఆ వంటకు రుచి మరింత ఎక్కువ అవుతుంది. అందుకే భారతీయ వంటకాల్లో విస్తృతంగా బెల్లం ఉపయోగిస్తుంటారు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్ వంటి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందుకే దీనిని ఆయుర్వేదంలో ఔషధంగా పరిగణించబడుతుంది. బెల్లం నిత్యం తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఊపిరితిత్తులతో సహా శ్వాస సమస్యలకు బెల్లం ఎలా ఉపయోగపడుతుందో, దాని ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.. మీరే కనుక్కోండి. బెల్లం ప్రొఫైల్‌లో మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది సహజమైన డిటాక్సిఫైయర్. ఇది ఊపిరితిత్తుల నుంచి హానికరమైన టాక్సిన్స్, కాలుష్య కారకాలను బయటకు పంపడం ద్వారా శ్వాసకోశ వ్యవస్థను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఊపిరితిత్తుల అల్వియోలీలో చిక్కుకున్న కార్బన్ కణాలను తొలగించగల సామర్థ్యం బెల్లంకు ఉంటుంది. ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కాలుష్యాన్ని తొలగించడంలో ఇది ఉపయోగపడుతుంది. వాయు కాలుష్యానికి గురికావడం ద్వారా ఉత్పత్తి అయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఇది తటస్థీకరిస్తుంది. ఇది ఊపిరితిత్తుల కణజాలాన్ని దెబ్బతీస్తుంది. వాపును కలిగిస్తుంది. కాబట్టి ఈ బెల్లంలో సెలీనియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఈ సమస్యలన్నింటినీ నయం చేస్తుంది. బెల్లంలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తికి అవసరం. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఇది చాలా అవసరం. అలాగే బెల్లం సమర్థవంతమైన ఆక్సిజన్ రవాణాదారుగా పనిచేస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బెల్లం ఎంతో సహాయపడుతుంది. కలుషితమైన గాలి కణాలు, రసాయన కణాలు గొంతులో చేరి చికాకు కలిగిస్తుంటే.. బెల్లంను గోరువెచ్చని నీటితో కలిపి సేవిస్తే, అది గొంతుపై రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఇది గొంతులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ఈ కణాల వల్ల కలిగే దగ్గును తగ్గిస్తుంది. బ్రోన్కైటిస్, వీజింగ్, ఆస్తమా వంటి ఇతర శ్వాసకోశ రుగ్మతలను సైతం నివారిస్తుంది.

### తొక్కే కదాని తీసి పారేస్తే ఎంత నష్టపోతారో తెలుసా

# ఇలా వాడేస్తే డబ్బు ఆదా చేయొచ్చు



పండ్లు, కూరగాయలపై ఉండే తొక్కలు తీసి పారేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. వీటివల్ల కూడా బోలెడు లాభాలు ఉన్నాయి. అవేంటో తెలిస్తే ఇక ఎప్పుడూ తొక్కలు పారేయరు.. వంట వండేటప్పుడు సాధారణంగా కూరగాయలను తొక్క తీసి వాడతాం. అలాగే కొన్ని పండ్లను తినే సమయంలో తొక్కలు తీసి తింటాం. అయితే, కూరగాయలు, పండ్ల తొక్కలు తీసిన తర్వాత వాటిని వృధాగా పడేయడం కంటే ఈ కింది పద్ధతుల్లో తొక్కలను కూడా ప్రయోజనకంగా వాడుకోవచ్చు. నిజానికి ఈ తొక్కలు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. వీటిని వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. వంట వండేటప్పుడు సాధారణంగా కూరగాయలను తొక్క తీసి వాడతాం. అలాగే కొన్ని పండ్లను తినే సమయంలో తొక్కలు తీసి తింటాం. అయితే, కూరగాయలు, పండ్ల తొక్కలు తీసిన తర్వాత వాటిని వృధాగా పడేయడం కంటే ఈ కింది పద్ధతుల్లో తొక్కలను కూడా ప్రయోజనకంగా వాడుకోవచ్చు. నిజానికి ఈ తొక్కలు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. వీటిని వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. బంగాళదుంపలను వివిధ వంటల తయారీలో ఉపయోగిస్తాం. కానీ మనం **బంగాళాదుంప తొక్కను పనికిరానిదిగా విసిరివేస్తాం.**



ఇందులో విటమిన్లు, ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బంగాళాదుంప తొక్కను 10 నిమిషాలు రిఫ్రిజిరేటర్‌లో ఉంచి, చల్లబడిన తర్వాత కళ్ల చుట్టూ అప్లై చేసి, పదిహేను నిమిషాల తర్వాత చల్లని నీటితో కళ్లను కడగాలి. ఇలా చేయడం వల్ల కళ్ల చుట్టూ నల్లటి వలయాలు తొలగిపోతాయి బంగాళదుంపలను వివిధ వంటల తయారీలో ఉపయోగిస్తాం. కానీ మనం బంగాళాదుంప తొక్కను పనికిరానిదిగా విసిరివేస్తాం. ఇందులో విటమిన్లు, ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

బంగాళాదుంప తొక్కను 10 నిమిషాలు రిఫ్రిజిరేటర్‌లో ఉంచి, చల్లబడిన తర్వాత కళ్ల చుట్టూ అప్లై చేసి, పదిహేను నిమిషాల తర్వాత చల్లని నీటితో కళ్లను కడగాలి. ఇలా చేయడం వల్ల కళ్ల చుట్టూ నల్లటి వలయాలు తొలగిపోతాయి

**ఆరెంజ్ తొక్కలో కూడా వివిధ రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి.**

తొక్క లోపలి భాగంతో దంతాలను స్క్రబ్ చేయడం వల్ల పసుపుపచ్చ దంతాలు తెల్లగా మారుతాయి. ఇది పంటి ఎనామిల్‌కు మంచిది. అంతే కాకుండా నారింజ తొక్క కూడా సహజసిద్ధమైన క్రిమి సంహారిణి కావడంతో దాని వాసనకు క్రిములు కూడా రావు. ఆరెంజ్ తొక్కలో కూడా వివిధ రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తొక్క లోపలి భాగంతో దంతాలను స్క్రబ్ చేయడం వల్ల పసుపుపచ్చ దంతాలు తెల్లగా మారుతాయి. ఇది పంటి ఎనామిల్‌కు మంచిది. అంతే కాకుండా నారింజ తొక్క కూడా సహజసిద్ధమైన క్రిమి సంహారిణి కావడంతో దాని వాసనకు క్రిములు కూడా రావు. యాపిల్ తొక్కలో విటమిన్ ఇ అధికంగా ఉండటం వల్ల చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతుంది. ఇందులో ఉండే కొల్లాజెన్ చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. యాపిల్ తొక్కను ముఖానికి అప్లై చేయడం వల్ల మొటిమల వంటి సమస్యలు కూడా నయమవుతాయి.

యాపిల్ తొక్కలో విటమిన్ ఇ అధికంగా ఉండటం వల్ల చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతుంది. ఇందులో ఉండే కొల్లాజెన్ చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. యాపిల్ తొక్కను ముఖానికి అప్లై చేయడం వల్ల మొటిమల వంటి సమస్యలు కూడా నయమవుతాయి. దోసకాయ తొక్కను ముఖానికి రాసుకోవడం వల్ల కూడా గ్లో






పెరుగుతుంది. ఇది చర్మంపై విష రసాయనాలను తొలగించడానికి దోసకాయ గుజ్జును ఉపయోగించవచ్చు. అలాగే అరటిపండు తిని తొక్కను విసిరేసే బదులు, షూలను పాలిష్ చేయడానికి ఉపయోగించవచ్చు. అరటిపండు తొక్క లోపలి భాగాన్ని బూట్లపై రుద్దడం వల్ల బూట్లపై ఉన్న మురికి, దుమ్ము శుభ్రపడి మెరుస్తుంది. దోసకాయ తొక్కను ముఖానికి రాసుకోవడం వల్ల కూడా గ్లో పెరుగుతుంది. ఇది చర్మంపై విష రసాయనాలను తొలగించడానికి దోసకాయ గుజ్జును ఉపయోగించవచ్చు. అలాగే అరటిపండు తిని తొక్కను విసిరేసే బదులు, షూలను పాలిష్ చేయడానికి ఉపయోగించవచ్చు. అరటిపండు తొక్క లోపలి భాగాన్ని బూట్లపై రుద్దడం వల్ల బూట్లపై ఉన్న మురికి, దుమ్ము శుభ్రపడి మెరుస్తుంది.




NINADAM
MARKET



# ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న యూపీఐ సేవలు!




యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా భారతదేశం ప్రజల క్రెడిట్ యాక్సెస్‌ను సులభతరం చేసింది. 2016లో ప్రారంభించినప్పటి నుండి యూపీఐ మిలియన్ల మందికి డిజిటల్ లావాదేవీలను సులభతరం చేసింది. యుపీఐతో భారతదేశం సాధించిన విజయం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రఖ్యాత నిపుణులు పేర్కొంటున్నారు. ఈ స్వదేశీ ఫిన్‌టెక్ సొల్యూషన్ పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆర్థికంగా తగ్గించడానికి బ్యాంకింగ్ విధానాలతో ఎలా మార్చిందని, మినహాయింపు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, సమానమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం వంటి గురించి వివరిస్తున్నారు. 'ఓపెన్ బ్యాంకింగ్ అండ్ డిజిటల్ పేమెంట్స్: ఇంప్లికేషన్స్ ఫర్ క్రెడిట్ యాక్సెస్' పేరుతో 67 పేజీల పేపర్‌ను శాశ్వత్ అలోక్, పులక్ ఘోష్, నిరుపమా కులకర్ణి, మంజు పూరి రాశారు. పేపర్ ముఖ్య ముఖ్యాంశాలలో ఒకటి %ఖూ×% మొదటిసారిగా అధికారిక క్రెడిట్‌ని యాక్సెస్ చేయడానికి సబ్‌ప్రైమ్, కొత్త–క్రెడిట్ రుణగ్రహీతలతో సహా వెనుకబడిన సమూహాలను ప్రారంభించింది. యూపీఐ వినియోగం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త రుణాలు తీసుకునే వారికి 4 శాతం రుణాలు పెరిగాయని, సబ్‌ప్రైమ్ రుణగ్రహీతలకు రుణాలు 8 శాతం పెరిగాయని పేపర్ పేర్కొంది. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫారమ్. భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరిగాయి. వినియోగదారులు ఇంటర్నెట్‌లో లావాదేవీలు చేయడానికి అభివృద్ధి చెందుతున్న మార్గాలను ఎక్కువగా అవలంబిస్తున్నారు. ఇతర విషయాలతోపాటు యూపీఐ ప్రయోజనాలు భారతదేశానికి మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవడం భారత ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం. ఇతర దేశాలు కూడా దీని వల్ల ప్రయోజనం పొందాలి.

**2016లో యూపీఐ ప్రారంభం:**

2016లో ప్రారంభించినప్పటి నుండి యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (%ఖూ×%) భారతదేశంలో ఆర్థిక ప్రాముఖ్యతను మార్చింది. 300 మిలియన్ల వ్యక్తులు, 50 మిలియన్ల వ్యాపారులు ఎలాంటి అడ్డంకులు లేని డిజిటల్ లావాదేవీలు చేయడానికి వీలు కల్పించింది. అక్టోబర్ 2023 నాటికి భారతదేశంలో మొత్తం రిటైల్ డిజిటల్ చెల్లింపుల్లో 75 శాతం యూపీఐ ద్వారానే జరుగుతాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో యూపీఐని విస్తృతంగా స్వీకరించడంలో డిజిటల్ సాంకేతికత ముఖ్యమైన పాత్ర పోషించింది. ప్రముఖులు పేపర్‌లో రాసిన వివరాల ప్రకారం.. యూపీఐ లావాదేవీలలో 10 శాతం పెరుగుదల రుణ లభ్యతలో 7 శాతం పెరుగుదలకు దారితీసింది. రుణగ్రహీతలను మెరుగ్గా అంచనా వేయడానికి డిజిటల్ ఫైనాన్షియల్ హిస్టరీలు రుణదాతలను ఎలా ఎనేబుల్ చేశాయో చూపిస్తుంది. 2015–2019 మధ్య సబ్‌ప్రైమ్ రుణగ్రహీతలకు ఫిన్‌టెక్ రుణాలు బ్యాంకులతో సమానంగా ఉన్నాయి. అలాగే యూపీఐ వినియోగం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫిన్‌టెక్‌లు అభివృద్ధి చెందుతున్నాయి. రుణ వృద్ధి ఉన్నప్పటికీ, డిఫాల్ట్ రేట్లు పెరగలేదు. యూపీఐప్రారంభించిన డిజిటల్ లావాదేవీల డేటా రుణదాతలు బాధ్యతాయుతంగా విస్తరించడంలో సహాయపడిందని తెలుస్తోంది.

# ఈ ఏడాది ముగిసే లోపు పనులు పూర్తి చేసుకోండి.. లేకుంటే పెనాల్టీ తప్పదు



2025 దగ్గరలోనే ఉంది. ఈ డిసెంబర్ నెలతో 2024 ముగియనుంది. ఈ పరిస్థితిలో సంవత్సరాంతానికి ముందే చాలా ముఖ్యమైన పనులు చేయవలసి ఉంటుంది. నిర్దేశిత గడువులోపు అలా చేయకపోతే జరిమానా చెల్లించుకోవాల్సి ఉంటుంది. మీరు కొన్ని పనులు చేయకపోతే మీ సమస్య పెరుగుతుందని తెలుసుకోండి.

**ఆదాయపు పన్ను అంశాలు:**

2023–24 ఆర్థిక సంవత్సరానికి మీరు ఐటీఆర్‌ను ఫైల్ చేయడంలో మిస్ అయితే, మీకు డిసెంబర్ 31 వరకు గడువు ఉంది. అంతేకాకుండా, అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లించడానికి గడువు తేదీ డిసెంబర్ 15. మార్చి 15లోగా 100 శాతం అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. 45 శాతం అడ్వాన్స్ ట్యాక్స్‌ను సెప్టెంబర్ 15లోగా, 75 శాతం డిసెంబర్ 15లోగా, 100 శాతం మార్చి 15లోగా డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.

**ఆధార్ కార్డ్ అప్‌డేట్:** మీరు మీ ఆధార్ కార్డ్‌లో పేరు, చిరునామా, పుట్టిన తేదీ లేదా ఫోటోను మార్చాలనుకుంటే (ఆధార్ కార్డ్ అప్‌డేట్), మీరు డిసెంబర్ 14 వరకు %ఎవాఘిఒస్త్రఘ్ఖుతీ% పోర్టల్‌ని సందర్శించడం ద్వారా ఉచితంగా అప్‌డేట్ చేయవచ్చు. ఆ తర్వాత, అప్‌డేట్‌ను పూర్తి చేయడానికి మీరు ఆధార్ కార్డ్ కేంద్రానికి వెళ్లాలి. అప్‌డేట్ కోసం మీరు ఎక్కడ రుసుము చెల్లించాలి.

**ప్రత్యేక ఎఫ్‌డీలు అసాధారణమైన రాబడి:** బ్యాంక్ తన ఉత్సవ్ ఎఫ్‌డీల కింద 300, 375, 444, 700 రోజుల మెచ్యూర్డ్ ఎఫ్‌డీలపై మంచి రాబడిని అందిస్తోంది. అలాగే పంజాబ్, సింధ్ బ్యాంక్ కూడా వివిధ పదవీకాలాల్లో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలపై మంచి రాబడిని ఇస్తున్నాయి. ఈ పథకాల్లో పెట్టుబడులకు చివరి తేదీ కూడా డిసెంబర్ 31.

**యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లపై వడ్డీ రేటు పెంపు:** యాక్సిస్ బ్యాంక్ తన క్రెడిట్ కార్డ్ నిబంధనలు, షరతులను డిసెంబర్ 20 నుండి మార్చబోతోంది. ఇది కాకుండా, ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ కూడా తన క్రెడిట్ కార్డ్ వడ్డీ రేటును నెలకు 3.6 శాతం నుండి 3.75 శాతానికి పెంచబోతోంది. అటువంటి పరిస్థితులలో ఈ తేదీలను క్యాలెండర్‌లో వీలైనంత త్వరగా గుర్తించండి. తద్వారా మీరు మీ ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయవచ్చు.

# విద్యార్థులకు ఎల్ఐసీ నుంచి స్కాలర్‌షిప్.. ఎవరు అర్హులు..!




గ్రాడ్యుయేషన్ (ఏదైనా విభాగంలో), ఇంటిగ్రేటెడ్ కోర్సు, డిప్లొమా, ఒకేషనల్ కోర్సు (ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాల/ఇన్‌స్టిట్యూట్ లేదా ఇండస్ట్రియల్.. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రారంభించింది. దీని కింద విద్యార్థులకు చదువుల కోసం రూ. 15,000 నుండి రూ. 40,000 వరకు సహాయం అందిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చదువులో సహాయం చేయడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం కోసం దరఖాస్తు ప్రక్రియ డిసెంబర్ 8 నుండి ప్రారంభమవుతుంది. దరఖాస్తుకు చివరి తేదీ డిసెంబర్ 22. మీరు కూడా ఈ పథకం ప్రయోజనాన్ని పొందాలనుకుంటే వివరాలు తెలుసుకోండి.

**ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు అర్హత ఏమిటి?**

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థుల కోసం ఈ స్కాలర్‌షిప్ పథకం. 2021–22, 2022–23 విద్యా సంవత్సరంలో కనీసం 60 మార్కులు లేదా 10వ/12వ/డిప్లొమాలో లేదా 2023–24, 2024–లో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు ఈ పథకం భారతదేశం అంతటా అందుబాటులో ఉందని ఎల్ఐసీ తెలిపింది. రెండు వేర్వేరు కేటగిరీలలో అందుబాటులో ఉండనుంది.

**సాధారణ స్కాలర్‌షిప్:**

మెడిసిన్ విభాగంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు సంవత్సరానికి రూ. 40,000 అందిస్తుంది. ఇది కోర్సు వ్యవధిలో ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున రెండు విడతలుగా అందిస్తుంది. ఇంజినీరింగ్ (బీఈ, బీటెక్, బార్చ్)లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఏడాదికి రూ.30 వేలు. ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రెండు విడతలుగా అందజేస్తారు. గ్రాడ్యుయేషన్ (ఏదైనా విభాగంలో), ఇంటిగ్రేటెడ్ కోర్సు, డిప్లొమా, ఒకేషనల్ కోర్సు (ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాల/ఇన్‌స్టిట్యూట్ లేదా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్–ఐటీఐ)లో చదువుతున్న విద్యార్థులకు సంవత్సరానికి రూ. 20,000 అందజేస్తారు. దీనిని రెండు వాయిదాలుగా అందిస్తుంది. ఒక్కొక్కరికి 10,000 అందిస్తారు.

**ప్రత్యేక స్కాలర్‌షిప్ (అమ్మాయి)**

10వ తరగతి తర్వాత ఇంటర్మీడియట్/10ం2 ప్యాటర్న్ లేదా వొకేషనల్/డిప్లొమా కోర్సు (ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాల/ఇనిస్టిట్యూట్ లేదా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్–ఐటీఐ)లో రెండేళ్లపాటు చదువుతున్న బాలికలకు సంవత్సరానికి రూ.15,000 ఇస్తారు. రెండు రూ.7,500 విడతల వారీగా అందుతుంది.

### పీఎం కిసాన్ స్కీమ్‌లో రూ.6000 నుంచి

# రూ.12000కి పెంచనున్నారా?

రైతు ప్రతినిధులతో రెండు గంటలపాటు జరిగిన సమావేశంలో వ్యవసాయ రంగంలో అనేక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చించారు. ఆర్థిక ఉపశమనం.. దేశంలోని ప్రతి రైతుకు పీఎం కిసాన్ సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ పథకం కింద రైతులు ప్రతి ఏడాది రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. మూడు విడతల్లో రూ.2000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతోంది. రైతు ప్రతినిధులు బడ్జెట్ (బడ్జెట్ 2025) ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో అనేక ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రితో జరిగిన సంభాషణలో రైతు ప్రతినిధులు చౌకగా దీర్ఘకాలిక రుణాలు అందించాలని, తక్కువ పన్ను విధించాలని, అలాగే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి మొత్తాన్ని రెట్టింపు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు ప్రతినిధులతో రెండు గంటలపాటు జరిగిన సమావేశంలో వ్యవసాయ రంగంలో అనేక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చించారు. ఆర్థిక ఉపశమనం, మార్కెట్ సంస్కరణలు, వ్యూహాత్మక పెట్టుబడులపై దృష్టి పెట్టాలనేది ఇందులో ప్రధాన డిమాండ్లు. వ్యవసాయ ఉత్పాదకత, రైతు సంక్షేమాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని భారత్ కృషక్ సమాజ్ చైర్మన్ అజయ్ వీర్ జాఖర్ వివరించారు.

**వడ్డీ రేటును 1 శాతానికి తగ్గించాలని**



**డిమాండ్..**

ఈ సమయంలో ఆర్థిక మంత్రికి చేసిన ప్రధాన డిమాండ్లలో వ్యవసాయ రుణంపై వడ్డీ రేటును 1 శాతానికి తగ్గించడం, పీఎం–కిసాన్ సమ్మాన్ నిధిని సంవత్సరానికి రూ. 6,000 నుండి రూ. 12,000కి పెంచడం వంటివి ఉన్నాయి. కానీ దీనిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు ప్రభుత్వం. అలాగే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద చిన్న రైతులకు జీరో ప్రీమియం పంట బీమాను కూడా రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. పన్నుల సంస్కరణ కింద వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, విత్తనాలు, మందులపై జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాలని వాటాదారులు డిమాండ్ చేశారు.

**జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని డిమాండ్:**

పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ పురుగుమందులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేసింది. ఎనిమిదేళ్లపాటు ఏటా రూ.1,000 కోట్ల పెట్టుబడి వ్యూహాన్ని జాఖర్ ప్రతిపాదించారు. ఇది జాతీయ వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి సోయాబీన్, ఆవాలు వంటి నిర్దిష్ట పంటలపై దృష్టి పెడుతుంది. భారతీయ కిసాన్ యూనియన్ అధ్యక్షుడు ధర్మేంద్ర మాలిక్ కనీస మద్దతు ధర యంత్రాంగాన్ని సమీక్షించాలని డిమాండ్ చేశారు. భూమి అద్దె, వ్యవసాయ వేతనాలు, పంట కోత తర్వాత ఖర్చులను చేర్చాలని డిమాండ్ చేశారు.

## జాతీయ బిసిఎస్‌లో సిమ్స్ వైద్య విద్యార్థుల ప్రతిభ




**గోదావరిఖని,డిసెంబరు 08(నినాదం న్యూస్):** పంజాబ్ రాజస్థాన్ రాష్ట్రాల రాజధాని చండీగర్ లో ఈనెల 4 నుండి ఏడవ తేదీ వరకు జరిగిన 50వ జాతీయ బయో కెమిస్ట్రీ సదస్సులో రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. కళాశాల బయో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ వర్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులు సల్వాజి రిషి రావు, హర్షవర్ధన్, సాత్విక్, అభిరామ్, సుదీప్, సృజన, అనూష, అన్ను లు న్యూరో బయో కెమిస్ట్రీ విటమిన్-డి, హెవీ మెంటల్ టాక్సిసిటీ పై చేసిన పరిశోధనలను సదస్సులో ప్రదర్శించారు. వీరి ప్రదర్శన ను వీక్షించిన జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, నిపుణులు విద్యార్థులను అభినందించారు. జాతీయస్థాయి సదస్సులో పాల్గొని తమ ప్రతిభను చాటి తమ కళాశాలకు గర్వకారణంగా నిలిచారని వైద్య విద్యార్థులను వారికి దశనిర్దేశించేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ వర్ధన్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్ తో పాటు అధ్యాపక బృందం అభినందించారు. తాము ఇలాంటి సదస్సులో పాల్గొనడానికి ప్రోత్సహించిన ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ లతో పాటు కళాశాల అధ్యాపక బృందానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ కు గుర్తింపు

### -అధ్యక్ష కార్యదర్శులుగా రవీందర్, శ్రీనివాస్ గౌడ్



**సుల్తానాబాద్ డిసెంబర్08 (నినాదం న్యూస్):** వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఏరియాకు అ నుబంధంగా సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ను గుర్తిస్తూ సర్టిఫికెట్ అందజేశారు.ఏరియాకో ఆ ర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావుఅధ్యక్షతన ఆదివారం కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో జరి గిన జిల్లా సమావేశానికి ముఖ్యఅ తిథిగా గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్ పాల్గొని నూతనంగా ఎన్నికై న వాకర్స్ అసోసియేషన్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేస్తూ గుర్తించారు.సుల్తానాబాద్ వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడిగారవీందర్,ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీనివాస్ గౌడ్, చొప్పరి సుమన్లతో పాటు ప లువురు సభ్యులతో కూడిన నూతన అసోసియే షన్ ఏర్పడింది.ఏకగ్రీవంగా ఎన్నికైన సుల్తానాబాద్ అసోసియేషన్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వడం తో ఈరోజు నుంచి ఈ సంఘం పూర్తి బాధ్యతలో పలు సామాజిక సేవలతో పాటు, నడవండి, నడి పించండి, అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో అం దరి సహకారంతో ముందుకు పోతామని అధ్యక్షు డు బైరగోని రవీందర్ కార్యదర్శి మంద శ్రీనివాస్ లు అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్, భారతి, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కుల రవీం దర్ రెడ్డి, గుడిపాటి రమణారెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, పెంచాలా కిషన్, దాసరి అశోక్, గంగా తిరుప తి, వెంకటరెడ్డి, పెగడ పరశురామ్, ఎల్లె రాజు తది తరులు ఉన్నారు.

## విద్యుత్ శాఖ వాచ్ మెన్ అసోసియేషన్ ఎన్నిక

**సుల్తానాబాద్ డిసెంబర్ 08(నినాదం న్యూస్):** పెద్దపల్లి డివిజన్ ఎన్పీడీసీఎల్ వాచ్మెన్ అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సుల్తా నాబాద్ లో ఎన్నుకున్నారు. మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన పూసల రాజ్ కుమార్ అధ్యక్షునిగా ఎన్నిక కాగా,ఉపాధ్యక్షునిగా ఈర్ల స దయ్య గౌరవ అధ్యక్షు డిగా దూడపాక పోయెలు



కోశాధికారిగా వేణుగోపాలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు నూతనంగా ఎన్నికైన రాజకుమార్ మా ట్లాడుతూ తమపై నమ్మకంతో ఉన్నతమైన బాధ్య తను అప్పజెప్పిన తోటి సహచర్లకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలుపుతూ సంఘం ఎదుర్కొంటున్న స మస్యలను అందరి సహకారంతో సమిష్టిగా కృషి చేసేందుకు ముందుకు పోతామన్నారు. కార్యక్ర మంలో ఎం వేణు,గొడుగుల కొమురయ్య సది, క్రాంతి,ప్రభాకర్,ఓదెలు, సదయ్య,మైలారం తిరుప తి, వడ్డే రాజయ్య, కనపర్తి శ్రీనివాస్,సాయి, శంక రయ్య,పరశురాములు,మణికంఠ, స్రవంతి తది తరులు ఉన్నారు.

## పెద్దపల్లి వాకర్స్ అధ్యక్షులకు సన్మానం

### -చాప్టర్ సర్టిఫికెట్లను అందించిన డిస్టిక్ గవర్నర్

పెద్దపల్లి,డిసెంబర్ 08(నినాదం)



పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్ అధ్యక్షులకు ఆదివారం సన్మానించారు. అనం తరం చాప్టర్ సర్టిఫికెట్లను డిస్ట్రిక్ గవర్నర్ చేతుల మీదుగా అందిం చారు.కరీంనగర్ జిల్లా కేంద్రం లోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియం లో జరిగిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ జోనల్ గవర్నర్ ఎల్లాగౌడ్ చేతుల మీదుగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్,సి.జి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన సంధర్భంగా జెక్కె శ్రీనివాస్ గౌడ్ ఇరువురికి చార్టర్ లను అందజేశారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో ఇన్సలేషన్ కార్యక్రమంలో బెల్టు,సుత్తె మరియు చార్టర్ సర్టిఫికెట్లను 303 డిస్ట్రిక్ట్ డబ్ల్యూ.ఐ.గవర్నర్ శ్రీ పచ్చిమట్ల యెల్లగౌడ్,ఎలెక్టెడ్ గవర్నర్, కే.భారతి,కేబినెట్ సెక్రటేరీ శ్రీనివాస్ గౌడ్,చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో,ఆర్డినేటర్ సుధాకర్ రావు,డిప్యూటీ గవర్నర్లు బుర్ర జగదీశ్వర్ గౌడ్, రవీందర్,రమణారెడ్డి,ట్రెజరర్ రాజు, వెంకటరెడ్డి,కిషన్ రావు,రవీందర్ రెడ్డి,కన్నం శ్రీనివాస్,తిరుపతి, జిల్లా లోని వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కోళ్ల పందెం స్థావరంపై పోలీసుల దాడి

**చౌటుప్పల్,డిసెంబరు 8(నినాదంన్యూస్):** మండలంలోని తంగడపల్లి గ్రామ పరిధిలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు కోళ్ళ పందాలు నిర్వహిస్తున్నట్లు తెలియడంతో పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నాలుగు కోళ్ళు (రెండు చనిపోయినవి), ఐదు



మొబైల్స్, 25 కత్తులు, రూ.6360 నగదు, 6 బైక్‌లు స్వాదీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా

# జాతీయ పోటీలకు ఎన్టిపిసి విద్యార్థులు ఎంపిక

**పెద్దపల్లి,డిసెంబర్ 08(నినాదం న్యూస్):** కరాటే క్రీడలో రామగుండం ఎన్టీ పీసీ విద్యార్థులు దుమ్ము రేపుతు న్నారు.జిల్లా,రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ బంగారు పతకాలు సాధించిన రామగుండం ఎన్టిపిసి విద్యార్థులు ఇప్పుడు ఏకంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్.జి.ఎఫ్. ఐ.నిర్వహిస్తున్న జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికై చిచ్చర పిడుగులు అనే పేరును సార్ధకం చేసుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కరాటే సెలక్షన్స్, టోర్నమెంట్లో ఎన్టిపిసి జ్యోతినగర్ కు చెందిన ఇద్దరూ బాలికలు బంగారు పతకాలను సాధించి సత్తాను చాటుకున్నారు.అండర్ 14 విభాగంలో ఎన్టిపిసిలోని సచ్ఛ్ దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం. ముక్తి శ్రీ బంగారు పతకాన్ని సాధించింది.ముక్తిశ్రీ ఇప్పటివరకు అనేక రాష్ట్ర,జాతీయ స్థాయి కరాటే పోటీలో పాల్గొని పథకాలను సాధించింది.గత




సంవత్సరం నిర్వహించిన ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని బంగారు పతకాని సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది.ముక్తిశ్రీ కరాటే క్రీడతోపాటు టాంగ్ షూడో,స్కే మార్షల్ ఆర్ట్స్ లో కూడా ప్రావిణ్యం పొందింది.అదేవిధంగా రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్-17 బాలికల విభాగంలో ఎన్టిపిసి లోని కేంద్రీయ విద్యాలయంలో



ఇంటర్ చదువుతున్న తగరపు శ్రీహిత రాజ్ పాల్గొని బంగారు పథకాన్ని సాధించి తన సత్తాను చాటుకుంది.శ్రీహిత రాజ్ పలు రాష్ట్రస్థాయి కరాటే పోటీలో పాల్గొని పలు పథకాలను సొంతం చేసుకుంది. శ్రీహిత రాజ్ గతంలో సాఫ్ట్ బాల్ క్రీడలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచింది.అదేవిధంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఫెన్సింగ్ పోటీల్లో సైతం పాల్గొని ప్రముఖుల మన్ననలను పొందింది.ఇదిలా ఉండగా అండర్ 14 విభాగం పంజాబ్ రాష్ట్రంలోని లుధియానాలో నిర్వహిస్తున్నారు. అండర్ 17 విభాగం టోర్నమెంట్ న్యూఢిల్లీలో 5 రోజులపాటు జరగనున్నాయి.తెలంగాణ రాష్ట్ర నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే పోటీల్లో రాష్ట్రస్థాయి బంగారు పథకాలు సాధించిన ఎన్.టి.పి.సి. విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించడమే లక్ష్యమని చెబుతున్నారు.ఎస్.జి.ఎఫ్. ఐ కరాటే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఎన్టిపిసి విద్యార్థులను రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఎంపి గడ్డం వంశీక్రుష్ణ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాదవి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కె. శ్రీనివాస్,జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వడ్డేపల్లి సురేష్,కరాటే శ్రీనివాస్,ప్రత్యేకంగా అభినందించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**పెద్దపల్లి,డిసెంబర్ 08(నినాదం):** ప్రజా పాలనలో పెద్దపల్లి పట్టణ సుందరీకరణ కు మోక్షం లభించిందని శర వేగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.ఆదివారం పట్టణంలోని 26,27,28 వార్డులల్లో ప్యాకేజి-9 ద్వారా టీయూఎఫ్ఐడి నిధులు 1 కోటి 3 లక్షల 97 వేల రూపాయలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టే సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ,కల్వర్ట్ ల నిర్మాణాలకు స్థానిక కౌన్సిలర్లతో మరియు నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.ముందుగా పలు వార్డుల ప్రజలు, నాయకులు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అభివృద్ధి కొరకు రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పట్టణ ప్రజలందరికీ మంచి నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని, అలాగే శరవేగంగా అభివృద్ధి పనులకు



శంకుస్థాపనచేశామని,ప్రజాపాలన లో పెద్దపల్లి పట్టణ సుందరీకరణ చేయడమే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జనసేన పార్టీలోకి మంచికట్ల





### -ఆర్ కె సాగర్, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మంచి కట్ల దయాకర్ చేరిక

**గోదావరిఖని డిసెంబర్ 08 (నినాదం న్యూస్):** జనసేన పార్టీ రామగుండం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న రామగుండం 26 వ డివిజన్ కార్పొరేటర్ మంచికట్ల దయాకర్ త్వరలో ఆర్ కె సాగర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరిక.జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి ఆర్ కె సాగర్ సూచనల మేరకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావుల మధు ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకుల సమావేశం గోదావరిఖని లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి వివిధ పార్టీ నాయకులని జనసేన లోకి ఆహ్వానించేందుకు రామగుండం నియోజకవర్గం ప్రముఖ వ్యాపారవేత్త , రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పోరేటర్, మంచికట్ల ఫౌండేషన్ వ్యేవస్థాపకులు , 2023వ సంవత్సరం శాసనసభ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్ధిగా పోటీ చేసిన %దీ=ూ% పార్టీ నాయకులు మంచికట్ల దయాకర్ ని జనసేన పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంచికట్ల దయాకర్ మాట్లాడుతూ తను చిరంజీవి కి వీరబిమానిని , గతం లో ప్రజారాజ్యం లో పని చేసిన అనంతరం ఇండిపెండెంట్ అభ్యర్ధిగా కార్పొరేటర్ గా పోటీ చేసి గెలిచి పార్టీ లోకి వెళ్లిన, ప్రస్తుతం జనసేన అధ్యక్షులు అంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



పాలన విధానం , ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు తనను ఆకర్షించాయి అందుకు తను కూడా అదే బాటలో నడవాలని అనుకొని ఇటీవల కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లో ఆర్ కె సాగర్ ని కలిసి చర్చించడం జరిగింది.ఆదివారం ముఖ్యులను కలవడం సంతోషంగా ఉంది అని త్వరలో ఆర్ కె సాగర్, పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీ లో చేరుతానని అన్నారు . అనంతరం రామగుండం లో జనసైనికుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పైన పోరాటం చేద్దాం అని అన్నారు . ఈ కార్యక్రమం లో బి జె పి నాయకులు శంషీర్, నియోజకవర్గం ముఖ్య నాయకులు మంథని శ్రవణ్ , బూస శ్రీనివాస్ ,రాజశేఖర్, తీగుట్ల నరేష్ , తిరుపతి , రవీందర్ , మంగా , అనురాజ్, మేకల సంతోష్, పవన్ రెడ్డి , బండారి సంతోష్ , ఆశ్రీత్ , మనోజ్ , అజయ్ , సాయి , సత్యనారాయణ, చిరంజీవి , నాగేందర్ ,కుమార్ , సాయి కుమార్ , సాగర్, నవీన్, రవి , అనిల్ , శేఖర్ , శ్రీకాంత్ జనసైనికులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి మల్కంబ్ క్రీడల పోటీలకు ట్రినిటీ విద్యార్థులు



**చౌటుప్పల్,డిసెంబరు 8(నినాదం న్యూస్):** కల్వకుర్తి రామాయణపేట లో జరిగిన రాష్ట్రస్థాయి మల్కాంబ్ పోటీలలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో చౌటుప్పల్ ట్రినిటి పాఠశాల నుంచి ముగ్గురు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక చేయటం జరిగింది. వారిలో అండర్ 17లో ఎం.సహస్ర,ఎస్.శ్రీ హర్ష,అండర్14లో కె.గణేష్ గెలుపొంది డిసెంబర్ 9నుండి 13వరకు మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో జాతీయస్థాయిలకు బయలుదేరారు. వారికి ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు అభినందించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, కోచ్‌లు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో ఏం సాధించారని ఉత్సవాలు



**చౌటుప్పల్,డిసెంబరు 8(నినాదంన్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో ఏమి సాధించారని ఉత్సవాలు నిర్వహిస్తు న్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చౌటుప్పల్‌లో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మీడియా సమావేశంలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతాంగం విషయంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, గిట్టుబాటు ధర, బోనస్ విషయంలో రైతులు ఆందోళన గురవుతున్నారని అన్నారు.ఇంతవరకు ధరణి సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. మహిళలకు 2500, సిలిండర్ సబ్సిడీ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తే వాళ్లకు పట్టిన గతే వీళ్లకు పడుతుందని అన్నారు. బిజెపి మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత ప్రభుత్వంలోని అన్ని రంగాలను ధ్వంసం చేస్తుందని , ప్రజల మధ్యన మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ జిల్లా మహాసభలు చౌటుప్పల్ ఉద్యమ కేంద్రంగా జరుగుతున్నాయని ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చ, ప్రజా సమస్యలపై తీర్మానాలు చేసుకొని ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు.

# విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏది..?

### -ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వసతి గృహాలలో సమస్యలు పరిష్కరించాలి

**పెద్దపల్లి,డిసెంబర్ 08(నినాదం)** కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులపై చిత్త శుద్ధి ఉంటే ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వసతి గృహాలలో తక్షణమే పరిష్కరించాలని,శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఇంచార్జ్,గురుకుల బాట జిల్లా ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురుకుల బాట కార్యక్రమం సందర్భంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురుకుల బాట జిల్లా ఇన్చార్జ్ చుక్క శ్రీనివాస్ బి.ఆర్.ఎస్. వి,జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యాడ సతీష్ మాట్లాడుతూ,బి.ఆర్.ఎస్.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి విద్యను నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు.నిర్వీర్యం అవుతున్న విద్యావ్యవస్థను గాడిలో పెట్టడానికి బి.ఆర్.ఎస్.విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల వసతి గృహాలను బి.ఆర్.ఎస్వి నాయకుల ఆధ్వర్యంలో పరిశీలించారు.వసతి గృహాల్లోని విద్యార్థులు వారి వారి సమస్యలను చెప్పుకుంటూ కంటతడి పెట్టుకోవడం జరిగిందని వా పోయార్.సొంత




భవనాలు లేకుండా అద్దె భవనాలలో వసతి గృహాలను నిర్వహించడం వలన తరగతి గదులు ఇరుకు ఇరుకుగా ఉండడం అకాంపిటేషన్ గదులు ఇరుకుగా ఉండడం విద్యార్థులకు అసౌకర్యంగా గురవుతున్నారని ఆరోపించారు.వంట గదులలో ని సరుకులను అక్కడక్కడ పురుగులు,ఎలుకలు, కోడుతూ అస్తవ్యస్తంగా ఉన్నాయని, వసతి గృహాలలో నీటి సౌకర్యం లేదని, సిబ్బంది సరిపోక వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం లేదని,వసతి గృహాలకు గుత్తేదారులు నాణ్యమైన సరుకులు సరఫరా చేయడం లేదన్నారు.వసతి గృహాలలో సరిగా బాత్రూమ్స్ లేవు,ఉన్న బాత్రూమ్స్ లకు డోర్లు లేవు,చలి తీవ్రతగా ఉన్నప్పటికీ విద్యార్థులకు బ్లాంకెట్స్ సరఫరా చేయలేదు షూ ఇవ్వలేదు ఎస్సీ వసతి గృహాలలో విద్యార్థులు కేసీఆర్,ప్రవీణ్ కుమార్ హాయంలో వసతి గృహాలలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు సరైన వసతులు కల్పించేవారనీ గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో కల్పించినటువంటి కనీస వసతులను కూడా ఈ ప్రభుత్వం కల్పించకుండా విద్యార్థులకు అసౌకర్యాలకు గురిచేస్తుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ బడుగు బలహీన వర్గాలను విద్యకు దూరం చేయడం లో భాగంగానే రాష్ట్రంలోని గురుకుల వసతి గృహాలలో సమస్యలు పరిష్కరించకుండా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారనీ, వసతి గృహాలలో విద్యార్థులు చనిపోతున్న అనారోగ్యం పాలవుతున్న ఆయా జిల్లాలలో ఉండే మంత్రులు కానీ స్థానిక ఎమ్మెల్యేలు కానీ వాటిని సందర్శించి విద్యార్థులకు భరోసా కల్పించిన పాపాన పోలేదు ఆరోపించారు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ ఉన్నప్పటికీ విద్యార్థులు చనిపోతున్న అనారోగ్యానికి గురవుతున్న ఇప్పటివరకు ఒక్కసారి కూడా రాష్ట్రంలోని విద్యావ్యవస్థ పై జరుగుతున్న పరిణామాలపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం సిగ్గు చేటన్నారు.నిజంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే విద్యాశాఖ మంత్రి సంక్షేమ శాఖ మంత్రులను నియమించి రాష్ట్రంలోని గురుకుల వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించాలని సమస్యలను పరిష్కరించే అంతవరకు కూడా బిఆర్ఎస్ విద్యార్థి పక్షాన పోరాటం చేస్తుంటామని హెచ్చరించారు. సుల్తానాబాద్ పట్టణంలో ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలనకు వెళ్లగా స్థానిక ఎస్సై బి.ఆర్.ఎస్.విద్యార్థి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.గురుకుల బాట జిల్లా ఇన్చార్జ్ చుక్క శ్రీనివాస్,రాజోజుల శివకుమార్, అయిత సాయి,నాయిని అన్వేష్ ల పైన కేసులు నమోదు చేసిన కూడా కేసులకు ఎఫ్ఐఆర్లకు భయపడకుండా గురుకుల బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశామని తెలిపారు .ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్వి మాజీ రాష్ట్ర కార్యదర్శి రాజోజుల శివ,జిల్లా నాయకులు ఉప్పు శివ పటేల్, నాయిని అన్వేష్,గోవర్ధన్ చారి, బోయిని మనోజ్,కుక్క మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

